ఆంధ్రప్రదేశ్  శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శనివారం, మార్చి 19, 2016,

ఇరవై ఆరవ  సమావేశం,   సంపుటం– II, నంబరు–4,

మన్మథ నామ సం. ఫాల్గుణ శు.11

**SATURDAY, THE 19TH   DAY OF  MARCH, 2016,**

**TWENTY SIXTH SESSION, VOLUME - II, NO.4**

**29TH PHALGUN 1937 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీమతి పమిడి శమంతకమణి<br>శ్రీ వాకాటి నారాయణ రెడ్డి<br>శ్రీ బొడ్డు నాగేశ్వర రావు<br>శ్రీ మెట్టు గోవింద రెడ్డి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
**శనివారం, మార్చి 19, 2016.**

# అధికార నివేదిక

---

విషయ సూచిక

---

(1) ప్రశ్నోత్తరాలు

(2) ప్రత్యేక ప్రస్తావన

(3) సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

2010–11, 2011–12 సంవత్సరాలకు, ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్, 36వ, 37వ వార్షిక నివేదిక (1956, కంపెనీల చట్టంలోని సెక్షన్ 619–ఎ) ప్రతుల సమర్పణ.

(4) ఆరోగ్యం మరియు వైద్యం – ప్రభుత్వ విధానం పై లఘు చర్చ

----

# ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL
# SATURDAY, THE 19TH MARCH, 2016

(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M., THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

MR. CHAIRMAN: Now, question hour. 1st Question Dr. Murthy garu, please put your question.

DR. M.V.V.S. MURTHY: Q.No.8901

మిస్టర్ ఛైర్మన్: మూర్తిగారు ఒక్కరే క్వశ్చన్ నంబర్ చదువుతారు. అది పార్లమెంట్ విధానం, వారు దానిని ఫాలో అవుతున్నారు.

**1.ప్రశ్నోత్తరాలు:**

## పిల్లలపై అధిక పుస్తక భారం

ప్రశ్న నెం. 8901 (81)
డా. ఎం.వి.వి.ఎస్.మూర్తి ఎంఎల్‌సి;

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) పాఠశాలలకు వెళ్లే పిల్లలు వారి సామర్థ్యానికి మించి పుస్తకాల అధిక బరువును మోస్తున్నారా?

ఆ) అయితే, వారు మోస్తున్న పుస్తకాల బరువును తగ్గించడానికి తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు : (శ్రీ గంటా శ్రీనివాస రావు)

అ మరియు ఆ) లేదండీ. 1, 2వ తరగతులకు మూడు పాఠ్యపుస్తకాలను మాత్రమే నిర్దేశించడమయింది. 3,4,5 తరగతులకు నాలుగు పుస్తకాలను నిర్దేశించడమయింది.6,7 తరగతులకు ఆరు పుస్తకాలను, 8 నుండి 10 తరగతులకు ఎనిమిది పుస్తకాలను నిర్దేశించడమయింది.

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి : అధ్యక్షా, ఎన్నో సమస్యలతో పిల్లలు బాధ పడుతున్నారు కాబట్టి, తప్పనిసరిగా ఈ ప్రశ్న వేయవలసి వచ్చింది. అధిక బరువు వల్ల పిల్లలు వంగిపోయి నడుస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్: ప్రతి ఇంట్లోనూ చూస్తున్నాం. పిల్లలు చాలా బరువును మోస్తున్నారు.

డా. ఎం.వి.వి.ఎస్. మూర్తి(స్థానిక సంస్థలు–విశాఖపట్నం) : నేను అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సంఖ్య చెప్పారు. 1,2 తరగతులకు 3 పుస్తకాలు అని చెప్పారు. అవేమిటో చెప్పలేదు. అలాగే, మిగతా తరగతులకు కూడా. మరి అవి ఒక్కోటి ఎన్ని కేజీలో కూడా చెప్పాలి కదా! కోర్టులు కూడా ఈ విషయంలో నిర్దేశించాయి. ఏ పిల్లవాడూ కూడా తన బరువులో 10 శాతం మించి వేరే బరువును మోయకూడదు. అందుచేత ఈ పుస్తకాలు ఎంత బరువున్నాయి? ఈ విషయాన్ని ఆ డిపార్ట్‌మెంట్ వాళ్లు తూచి ఇవ్వకపోవడం ఒక ప్రమాద సూచిక. ఇప్పుడు మనం పోటీ ప్రపంచంలో ఉన్నాము. ఇందులో తల్లిదండ్రులకు కూడా భాగం ఉంటుంది. ఇంకా పిల్లవాడు స్కూలుకు వెళ్లకపోవడం ముందు నుంచే హడావుడి మొదలవుతోంది. ప్లేస్కూలు, ఎల్‌కెజి, యుకెజి వంటివి తమరు చదువుకున్నప్పుడు లేవు, నేను చదువుకున్నప్పుడు లేవు అధ్యక్షా. ఒకటవ తరగతి నుండి ఉండేవి. అంతవరకూ బాల్యం 5 సంవత్సరాలు చక్కగా ఆడుకోనిచ్చేవాళ్లు. విదేశాలలో కొన్ని చోట్ల 5 సంవత్సరాల వరకూ పిల్లలను స్కూలుకు పంపించరు. అటువంటి దేశాలు కొన్ని ఉన్నాయి. అలా చేస్తే వారి బాల్యం ఛిద్రమైపోతోంది. చిన్నప్పటినుండే చదువు, చదువు, చదువు అంటూ ఈ ప్రపంచంలో ఉన్న పిల్లలను పోటీ ప్రపంచంలో సరైన విధంగా తయారు చేయాలి అనే తరహాలో పెద్దలు ఆలోచిస్తున్నారు. స్కూలుకు పంపేటప్పుడే చెబుతారు – మా వాడు ఐఐటి చదవాలి అని. అసలు 2,3 తరగతులు ఎక్కడ, ఐఐటి ఎక్కడ? హైస్కూలు ఎడ్యుకేషన్‌లో ఐఐటి గురించి ఆలోచించాల్సిన పనేముంది సార్? రకరకాల స్కూల్సు వస్తున్నాయి. టెక్నో స్కూలు, టెక్నో యూనివర్సల్ స్కూల్, టెక్నో ఇంటర్నేషనల్ స్కూల్ ఇంకా చాలా ఉన్నాయి కానీ, ఆ పేర్లన్నీ నాకు తెలియవు. ఈ విధంగా అనేక పేర్లతో పిల్లలను ప్రలోభపెట్టి, వారిని ఈ బరువుకి బానిసలుగా చేసి, వారి నెత్తిన మోయలేని బరువును పెడుతున్నారు సార్.

అసలు పిల్లలు 5వ తరగతి వరకూ ఎన్ని పాఠాలు నేర్చుకోవాలి సార్? అసలు పాఠ్యాంశాలలో తెలుగు కంపల్సరీగా ఉందా లేదా? మాతృభాష మీద అభిమానం ఉందా? మాతృభాషలో ప్రావీణ్యం వచ్చే విధంగా చూసి వారిని పాస్ చేస్తున్నారా, లేదా? అసలు ప్రైవేటు స్కూల్స్‌లో తెలుగు అక్కర్లేకుండా సంస్కృతం సబ్జెక్ట్ తీసుకోవచ్చుట. ఇంకెక్కడ భాషాభిమానం ఉంటోంది? అసలు బాల్యమేముంది? ప్రేమ, ఆప్యాయత ఏముంటుంది? పిల్లలెలా తయారవుతున్నారు? ఆఖరికి వాళ్లు సైకోలుగా తయారవుతున్నారు. 3, 5 తరగతుల్లో పిస్టళ్లు పట్టుకెళ్లడం అడ్డం వచ్చినవాళ్లని పొడిచివేయడం, కాల్చివేయడం ఇతర దేశాలలో చూస్తున్నాం. ఈ మధ్య మన దేశంలోకి కూడా వచ్చింది. వీటన్నింటిపైన నియంత్రణ ఉండాలి. ప్రభుత్వం కొంత నియంత్రణ పెట్టి, ఈ పద్ధతిగా జరగాలి, పిల్లలు ఆడుకోవాలి అనే విధంగా ఉండాలి. గతంలో ప్లేగ్రౌండ్ ఉండేది. ఎంత పర్సంటేజి చదువుకునే పిల్లలకు ప్లేగ్రౌండ్స్ ఉన్నాయో ప్రభుత్వం చెప్పాలి. పోనీ, మంత్రిగారు ఇవాళ చెప్పలేకపోతే, ఈ అంశంమీద మళ్లీ ఒకరోజు డిస్కషన్ పెట్టించండి అధ్యక్షా. ఈ ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక పాఠశాలలో చదువుకునే ఎంతమంది పిల్లలకు ప్లే ఫీల్డు ఉంది? ప్లే ఫీల్డ్ లేకుండా పిల్లలకు చదువెలా కుదురుతుంది. బాల్యంలో పిల్లలు ఆడుకోవాలి కదా.

ఈ మధ్యన కొత్తగా e-books, e-learning వస్తున్నాయి. 5వ తరగతి నుండి ఆ విధానాన్ని పెడితే, పిల్లలకు పుస్తకాల భారం కొంత తగ్గుతుందేమో! 5వ తరగతి వరకూ వాళ్లకు మన మాతృ భాష, లెక్కలు వంటి సబ్జెక్టులతో లైట్ వెయిట్‌తో ఉన్న పుస్తకాలు ఇస్తే బాగుంటుంది. అసలు ప్రభుత్వ పుస్తకాలు సప్లై కాకుండా, ప్రైవేటు వాళ్లు పబ్లిష్ చేసే పుస్తకాలు మాత్రమే సప్లై అవుతున్నాయి. ఈ విషయం నిన్న, మొన్న వార్తల్లో వచ్చింది. అందుచేత తప్పకుండా Government should supply the books upto 5th Class either private school or

public school. ఆ నియంత్రణను ముందుగా తీసుకురావాలి. అప్పుడు ఏం పుస్తకాలు ఉన్నాయో, ఏం బాధ్యత ఉన్నదో కొంతైనా తెలుస్తుంది. ప్రైమరీ ఎడ్యుకేషన్ మీద నియంత్రణ ఉండాలి. మరి దానిని ఎలా సాధిస్తారో మంత్రిగారు తెలియచేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

ఉ.10.10

శ్రీమతి పమిడి శమంతకమణి(శాసనసభా నియోజక వర్గం): అధ్యక్షా, చదువులేమోగానీ తడిసి మోపెడు భారమైనట్లుగా ఉంది. పిల్లలు ఒకటవ తరగతి నుంచి 5 కిలోగ్రాముల పుస్తకాల సంచి బరువును తప్పనిసరిగా మోయాలి. దానితోపాటు ఒక కిలోగ్రాము నీళ్లబాటిల్, స్నాక్స్, మధ్యాహ్న భోజనం లాంటివన్నీ ఆ సంచితోనే పెట్టాలి. అది కూడా ఆ పిల్లవాడే మోయాలి. తల్లిదండ్రులు ఆ పిల్లవాడిని వ్యాన్ ఎక్కించిన తర్వాత ఆపిల్లవాడు స్కూలు వద్ద ఐదంతుస్థులు ఎక్కుతూ ఈ బరువునంతా మోసుకుని పైకి వెళ్లాలి. మనకాలంలో పెద్దబాలశిక్ష అనేది ఉండేది. దానిలో గుణింతాల దగ్గర నుంచి 5వ తరగతి వరకూ ఏవి చదవాలో అవన్నీ ఉండేవి. ఇప్పుడు గుణింతాల లాంటివి ఏవీ లేవు. ఆ పిల్లవాడు ఉదయం నిద్ర లేచిన దగ్గర నుంచి మమ్మీ నా హోంవర్కు, మమ్మీ నా హోంవర్కు అని అనడమే ఉంది. పిల్లలు స్వయంగా చదివేది ఏమి లేదు. ప్రతి సబ్జెక్టులో మూడు, నాలుగు రకాలుగా రఫ్ నోట్‌బుక్, క్లాస్‌వర్క్ నోట్‌బుక్, హోంవర్క్ నోట్‌బుక్, ఎక్సర్‌సైజ్ నోట్‌బుక్ లాంటివి ఉన్నాయి. ఇన్ని పుస్తకాలు ఒక సబ్జెక్టుకు పెట్టి మంత్రిగారు మూడు బుక్కులు, నాలుగు బుక్కులు, ఐదు బుక్కులు అని అంటున్నారు.

మిస్టర్ ఛైర్మన్: సిలబస్‌లో ఉన్నవి చెప్పారు, నోట్ పుస్తకాలు వేరు.

శ్రీమతి పమిడి శమంతకమణి: అధ్యక్షా, నోట్ పుస్తకాలు కూడా తీసుకోవలసిందే. చాలా కష్టం. 1వ తరగతి నుంచి చిన్నపిల్లవాడి మీద అంత ఒత్తిడి ఉండబట్టి 10వ తరగతి లోపునే చాలామంది ఆడపిల్లలు ఆత్మహత్యలు చేసుకోవడం మనం నేడు చూస్తూ ఉన్నాము. చిన్నతనం నుంచి పిల్లలకు నేడు టెన్షన్, టెన్షన్, టెన్షన్. కాబట్టి, పిల్లలపై భారాన్ని, ఒత్తిడిని కలిగించే ఈ విద్యావిధానంలో మార్పులు తీసుకువచ్చి, 5వ తరగతి వరకైనా పిల్లలు స్వేచ్ఛగా, స్వచ్ఛందంగా చదువుకోవడానికి వీలు కల్పించాలని నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎ.ఎస్.రామకృష్ణ (ఉపాధ్యాయ నియోజకవర్గం–కృష్ణా,గుంటూరు): అధ్యక్షా, మూర్తిగారు లేవనెత్తిన అంశం ఈరోజుల్లో చాలా ముఖ్యమైనదని నేను భావిస్తున్నాను. ఈ విషయాన్ని మొట్టమొదటిసారిగా యశ్‌పాల్ కమిటీ చాలా క్షుణ్ణంగా పరిశీలించింది. ఆ కమిటీ పేరే "Learning without burden" అని పెట్టారు. వారు ఏమి చెప్పారంటే, పిల్లలు కేజీల, కేజీలు పుస్తకాల బరువు మోయడమనేది ఆరోగ్యపరంగా కూడా మంచిది కాదు. వారి వెనుక ఉన్న ఎముకలు కూడా వంగిపోతున్నాయని డాక్టర్లతో కూడా నిరూపించారు. అందువల్ల ఆయన ఏమిచెప్పారంటే, పిల్లలు పుస్తకాలను మోయకుండా, పుస్తకాలను పాఠశాల ఆస్తిగా పరిగణించాలని చెప్పడం జరిగింది. అంటే, ఇంటి నుంచి పాఠశాలకు, పాఠశాల నుంచి ఇంటికి పుస్తకాలను పిల్లలు తీసుకెళ్లకూడదని చాలా శాస్త్రీయంగా పరిశీలించిన తర్వాత మొట్టమొదటగా యశ్‌పాల్ కమిటీ చెప్పడం జరిగింది. అంతేగాకుండా, పిల్లలకు ఇంటర్వ్యూలను, పోటీపరీక్షలను నిర్వహించకూడదు. ఎందుకంటే, ఒక్కొక్కరికీ ఒక్కొక్క రకమైన నేపథ్యం ఉంటుంది. 1వ తరగతి మరియు 2వ తరగతి

చదివే పిల్లలకు పోటీ పరీక్ష పెడితే, ముఖ్యంగా ఒక్కొక్కరు ఒక్కొక్క సమయంలో వారిలో ఉన్న ప్రతిభ బయటకు వచ్చే అవకాశముంది. అందువల్ల పిల్లలకు పోటీపరీక్షను చిన్ననాటి నుంచే నిర్వహించకూడదని, అట్లాగే తల్లిదండ్రులతో కూడా ఇంటర్వ్యూలు నిర్వహించకూడదని యశ్‌పాల్ కమిటీ సిఫార్సు చేసింది. ఇది కొత్త విషయం కాదు. చాలా సంవత్సరాల క్రితమే యశ్‌పాల్ కమిటీ ఈ విషయాలను చెప్పడం జరిగింది. దురదృష్టం ఏమిటంటే, ఇంతవరకూ ఆ కమిటీ సిఫార్సులను దేశంలో ఎక్కడా కూడా అమలుపరచిన దాఖలాలు లేవు. ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఎగ్జాంపుల్‌గా దానిని మనం అమలుపరిచినట్లయితే బాగుంటుందని, దానిని ఏవిధంగా అమలుపరిస్తే బాగుంటుందో ప్రభుత్వం ఆలోచించాలని తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

డా. బచల పుల్లయ్య(ఉపాధ్యాయ నియోజక వర్గం-కడప,అనంతపురం,కర్నూలు): అధ్యక్షా, పాఠశాలల్లో చదివే పిల్లలకు దుస్తులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఈ విద్యాసంవత్సరం చివరలో ఉన్నాము. చదువుతున్న పిల్లలందరికీ కూడా ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి దుస్తులను పంపిణీ చేశారా, లేదా? ఇంకా పంపిణీ చేయకపోతే విద్యాసంవత్సరం అయిపోతుంది కాబట్టి ఎప్పటిలోగా చేస్తారనేది మంత్రిగారు చెప్పాలని తమరిద్వారా వారిని కోరుతున్నాను.

అదేవిధంగా, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న వారికి కూడా దుస్తులను పంపిణీ చేసే కార్యక్రమం కోసం ప్రభుత్వం ఒక జి.ఓ.ను జారీచేయడం జరిగింది. వారికి కూడా ఎప్పుడు దుస్తులను పంపిణీ చేస్తారో దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలని తమరిద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం(ఉపాధ్యాయ నియోజకవర్గం-ప్రకాశం,నెల్లూరు,చిత్తూరు): అధ్యక్షా, "Learning without burden" యశ్‌పాల్ కమిటీ నివేదిక వచ్చిన తర్వాత కర్నాటక ప్రభుత్వం దీనిపై ఒక ప్రయత్నం చేసింది. వినోబా భావే గారి మనవరాలు, అనితా కౌల్ గారు అక్కడ సీనియర్ ఐ.ఏ.యస్. అధికారిణిగా ఉండేవారు. నేను కూడా అక్కడకు వెళ్లాను. వారు ఏమిచేశారంటే, తెలుగు, గణితం, సాంఘికశాస్త్రం ఇలా మూడు సబ్జెక్టుల పాఠ్యపుస్తకాలను మూడు భాగాలుగా చేసి క్వార్టర్లీ వరకూ ఒక పుస్తకంగా మార్చి ఒక భాగం అయిన తర్వాత మరొక భాగం, ఆ తర్వాత ఇంకొక భాగం ఈ విధంగా ఇచ్చేటటువంటి ప్రయత్నం చేశారు. ఇది బాగా విజయవంతమైంది. అదేవిధంగా, ఒకే నోట్ పుస్తకం మూడు సబ్జెక్టులకు ఉండే విధంగా మూడు భాగాలుగా ఉండే నోట్ పుస్తకాలను ప్రింట్ చేయడం కోసం కూడా ప్రయివేటు వారితో మాట్లాడి వారు చేయడం జరిగింది. ప్రభుత్వానికి మూడు సార్లు మూడు పుస్తకాలను సరఫరా చేసినట్లుగా ఉంటుంది గానీ దాని ధర కూడా తక్కువగానే ఉంటుందనేది ఆమె నిరూపించారు. కాబట్టి అటువంటి మోడల్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ప్రయోగాత్మకంగా అమలుచేసే ఆలోచన చేయాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అయితే, అల్టిమేట్‌గా ప్రయివేటు పాఠశాలలపై నియంత్రణ లేకుండా ఇవేమీ జరగవు. ఎందుకంటే, మన పాఠ్యపుస్తకాలను వాడడం అనేది వారేమీ పాటించడం లేదు. మన పద్ధతులను పాటించడం అనేది కూడా లేదు. ఎంతో గొప్ప పరిశోధనను NCERT సంస్థ చేసి, పిల్లల్లో మానసిక సమగ్ర వికాసానికి అనుగుణంగా పాఠ్యపుస్తకాలను అమోఘంగా తయారుచేస్తే, ఏమీ లేకుండా ఏదో దారినపోయే సంస్థలచేత నోట్స్

రూపంలో లేదా ఏదో రకరకాల ప్రశ్నోత్తరాలను పుస్తకాల రూపంలో తయారుచేసిన వాటిని తీసుకువచ్చి ఆ పిల్లల నెత్తిమీద పెట్టడం వల్ల ఈ భారం మరీ ఎక్కువగా కనపడుతోంది. పాఠశాల విద్యచుట్టూ ఒక mystification ఉన్నది. ఆ మిస్టిఫికేషన్‌ను తల్లిదండ్రులు కూడా ఇలానే ఉంటే మంచి విద్య కాబోలు అనేటటువంటి విధంగా మార్చేశారు కాబట్టి పాఠ్యపుస్తకాలు మనం చెప్పినవే పాటించాలి. అకడమిక్‌గా మన క్యాలెండర్‌నే ఫాలో కావాలి. Evaluation methods ను కామన్‌గా ఉండే విధంగా చూడాలని ఈమధ్య ఒక కామన్ పరీక్షను నిర్వహించడానికి ఒక ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నం బాగుంటుందని మేము చాలా హర్షించాము. కానీ, ఎవరు దానిని నిర్వీర్యం చేశారంటే, ప్రయివేటు సంస్థలే ఆ రకంగా పెట్టడానికి ముందుకు రాలేదు. ఎందుకంటే, ప్రయివేటు విద్యాసంస్థల్లో అంత డబ్బును ఖర్చు చేసి అద్భుతంగా చదువును చెబుతున్నామని చెప్పేవారు ప్రభుత్వం నిర్వహించే ఒక కామన్ పరీక్షను ఎదుర్కోవడానికి ఎందుకు సిద్ధంగా లేరు? అంటే, డొల్ల కాబట్టి సిద్ధంగా లేరనేది మనం అర్థంచేసుకున్నప్పుడు మీరు డిపార్టుమెంటు పక్షాన కొన్నింటినైనా చేయడానికి ప్రయత్నం చేయండి. ఒక ఆయుధం పేరు పెట్టి నా పుస్తకాన్ని వారు వాడారు. ఒక ప్రిన్సిపాల్ చాలా అద్భుతంగా దాని గురించి మాట్లాడారు. మీరు ఆ రూపంలో కర్నాటక మోడల్‌ను అమలుచేయడం కోసం ఒకసారి పరిశీలించమని నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి.చంగల్ రాయుడు(శాసనసభా నియోజక వర్గం): అధ్యక్షా, పాఠ్యాంశాలు మరియు యూనిఫాం ఆలస్యంగా రావడానికి కారణం, డైరక్టర్, ప్రింటింగ్ ప్రెస్‌కు, ఆప్కో సంస్థకు మన రాష్ట్రప్రభుత్వం బాకీ ఉంది. తక్షణం ఆ బాకీని తీర్చగలిగితే కనీసం వచ్చే సంవత్సరం కంటే ముందు మనకు వారు పుస్తకాలు, యూనిఫాం ఇవ్వడానికి అవకాశముంటుంది. వీరు కూడా మళ్లీ ప్రయివేటు వారి వద్ద పుస్తకాలను ప్రింట్ చేయించుకుంటున్నారు. యూనిఫాం కూడా ప్రయివేటు వారి వద్ద నుంచి తెచ్చుకుంటున్నారు. ఏదో వారి తంటాలు వారు పడుతున్నారు. సరైన సమయంలో వారికి పేమెంట్‌ను చెల్లించినట్లయితే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం కూడా సరైన సమయానికి రావడానికి వీలుంటుంది.

శ్రీ మహ్మద్ అహ్మద్ షరీఫ్(శాసనసభా నియోజక వర్గం): అధ్యక్షా, పాఠ్యపుస్తకాల కోసం సభ్యులు శ్రీ మూర్తిగారు చక్కటి ప్రశ్న వేశారు. అయితే, దీనికి విరుద్ధంగా ఉర్దూ మీడియంలో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి నేడుంది. ఈ విద్యాసంవత్సరం అయిపోతున్నప్పటికీ, నేటికీ ఉర్దూ మీడియం పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందని పరిస్థితి ఉంది. 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయి. కానీ, ఇంతవరకూ ప్రభుత్వం ఆ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేయలేని పరిస్థితిలో ఉంది. ప్రస్తుతం పుస్తకాల బరువు గురించి మనం మాట్లాడుతున్నాము. పుస్తకాలు లేని పరిస్థితి ఉర్దూ మీడియం విద్యార్థులు ఎదుర్కొంటున్నారని తమరిద్వారా మంత్రిగారికి నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రెండవ ప్రధానమైన సమస్య ఏమిటంటే, ఈనాడు ఉర్దూ భాషను ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 13 జిల్లాల్లో రెండవ భాషగా ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు ప్రకటించారు. వాటిలో ఐదు జిల్లాల్లో నేడు ఉర్దూ భాష రెండవ అధికార భాషగా ఉంది. 2014వ సంవత్సరంలో నిర్వహించిన డి.ఎస్.సి.లో దాదాపు 350 ఉర్దూ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు నోటిఫికేషన్‌లో ఇచ్చారు. వాటిలో 100 కంటే ఎక్కువ పోస్టులు ఆ డి.ఎస్.సి.లో భర్తీకాని పరిస్థితి ఉంది. గతంలో, 1996-1997 వ సంవత్సరంలో, 2000-2001 వ సంవత్సరంలో, 2002-2003 వ సంవత్సరంలో

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో డి.ఎస్.సి.లో నోటిఫై అయిన ఎస్సీ, ఎస్టీ ఇతర వెనుకబడిన తరగతులకు కేటాయించిన ఉర్దూ టీచర్ పోస్టులు భర్తీకాకపోతే, వెంటనే రీనోటిఫికేషన్ ఇచ్చే పరిస్థితి ఉండేది. సంవత్సరాల తరబడి ఉర్దూ టీచర్లు లేకుండా, పాఠ్యపుస్తకాలు లేకుండా ఉర్దూమీడియంలో చదువుతున్న పిల్లలు నేడు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఉర్దూ టీచర్లు, పాఠ్యపుస్తకాలు లేకపోవడం వల్ల ఉర్దూమీడియంలో చదివే విద్యార్థులు బాగా తగ్గిపోయి ఉర్దూమీడియం పాఠశాలలు మూతపడే ప్రమాదముంది. దీనిపై ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ. 10.20

మిస్టర్ ఛైర్మన్: పుస్తకాల బరువును గురించి చెప్పమంటే విద్యాశాఖనే బరువంటున్నారు.

శ్రీ గంటా శ్రీనివాసరావు: అధ్యక్షా, మూర్తిగారు, శమంతకమణిగారు, రామకృష్ణగారు, పుల్లయ్యగారు, విటపు బాలసుబ్రహ్మణ్యంగారు, చంగల్‌రాయుడుగారు, షరీఫ్‌గారు తదితర సభ్యులందరూ కూడా పుస్తకాలు, యూనిఫాం, ఉర్దూబ్యాక్‌లాగ్ పోస్టులగురించి అడగడం జరిగింది. ముఖ్యంగా National Curriculum Framework, 2005, NCERT, RTE మార్గదర్శకాలలో విద్యార్థుల పుస్తకాలకు సంబంధించి ఎన్నిపేజీలు, ఎంత బరువుండాలనే అంశాలను ప్రత్యేకంగా పొందుపరిచారు. ఒకటి నుంచి రెండవ తరగతి వరకూ మొత్తం మూడు పుస్తకాలకూ కలిపి 300గ్రాములు ఉండాలి. అలాగే మూడు నుండి ఐదవ తరగతివరకూ 450 గ్రాములు, ఆరు నుంచి ఏడవ తరగతివరకూ 550గ్రాములు, ఎనిమిది నుంచి పదవ తరగతి వరకూ 800గ్రాములు ఉండాలి. అయితే మీరు చెప్పినట్లు పిల్లలందరూ మంచి యూనిఫాం ధరించి, పెద్ద పుస్తకాల బ్యాగు వేసుకుని కాన్వెంట్‌కి వెళ్ళడం మనందరమూ చూస్తూనే ఉన్నాం. ప్రైవేటు పాఠశాలలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పుస్తకాలను, ఈ ఫ్రేమ్ వర్క్‌లో రాసిన పుస్తకాలు కాకుండా వాళ్ళు ప్రత్యేకంగా ఎక్సర్‌సైజ్ పుస్తకం, నోటు పుస్తకం, రకరకాల పుస్తకాలు పెట్టడంవల్ల పిల్లలు ఎక్కువ బరువును మోస్తున్నమాట వాస్తవమే. ఇక్కడ అందరూ మేధావులున్నారు. వారితోపాటు నేను కూడా ఈ అంశంపై సీరియస్ చర్చ జరగాలనుకుంటున్నాను. దీనికి సంబంధించి ఒక కమిటీ కూడా ఏర్పాటుచేసి మేధావులందరినీ సంప్రదించి, వారి సలహాలను తీసుకుని చేస్తే తప్పకుండా వీటిని నిరోధించడానికి అవకాశముంటుంది.

మిస్టర్ ఛైర్మన్: మామూలుగా విద్యార్థులకు రోజువారీగా తెలుగు, ఇంగ్లీషు, హిందీ, సివిక్స్,చరిత్ర, ఫిజిక్స్ ఇలా అన్నీ ఉంటాయి. అయితే రోజూవారీగా ఏ సబ్జెక్టు ఉంటే ఆ సబ్జెక్టు పుస్తకాలు తీసుకెళ్తే సరిపోతుంది కదా. మొత్తం ఏ టు జెడ్ హిస్టరీ, సైన్సు, హిందీ, ఇంగ్లీషు, తెలుగు పేపర్-1, పేపర్-2 ఇలా అన్నీ ప్రతిరోజూ తీసుకెళ్ళడంవల్ల భారంకూడా ఎక్కువవుతుంది. మా చిన్నతనంలో ఉండే పుస్తకాలన్నీ అలమారలో పెట్టి వెళ్ళేవాళ్ళం. టైంటేబుల్ ప్రకారం తీసుకెళ్తే 50శాతం భారం తగ్గుతుంది. మీరన్నట్లుగా ఎక్స్‌పర్ట్ కమిటీ ఒకదానిని వేసి సభ్యుల అభిప్రాయాలు తీసుకుంటే బాగానే ఉంటుంది. అలాగే ఆటస్థలం గురించి కూడా చూడండి.

శ్రీ గంటా శ్రీనివాసరావు: సభ్యులు సుబ్రహ్మణ్యంగారు చెప్పినట్లుగా కర్నాటకలో అమలుచేస్తున్న పద్ధతి గురించి, యశ్‌పాల్ కమిటీ గురించి ఇలా అన్ని పద్ధతులమీద

చర్చించుకుందాం. ఒత్తిడిలేని నాణ్యతకలిగిన విద్యను ఇవ్వాలనేదే ప్రభుత్వ ఆలోచన. నిన్న కేబినెట్‌లో కూడా కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ముందుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చెయ్యాల్సిన అవసరముంది. ఆ విధంగా చెయ్యాలంటే పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం, ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి. అందులో భాగంగా త్వరలోనే డి.ఎస్.సి ద్వారా ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాం. వాళ్ళకి ఒక నెల సమయమిచ్చి డి.ఎస్.సిలో ఎంపికైనవారికి పోస్టింగ్ ఇస్తున్నాం. అలాగే పాఠశాలలలో బ్లాక్‌బోర్డు, తరగతి గదులు, ఫర్నీచర్ వంటి వాటికోసం కూడా నిన్న ముఖ్యమంత్రిగారితో మాట్లాడితే, ఏదైనా ఒక పథకాన్ని ఆలోచించి, దానిద్వారా అన్ని పాఠశాలలకు మౌలిక వసతుల సమస్యలేకుండా చేద్దామని చెప్పారు.

అయితే ప్రైవేటు పాఠశాలలను ఏ విధంగా నిరోధించాలనేది ఆలోచించాలి. నిన్న శాసనసభలోకూడా ఆటస్థలాల మీద ప్రశ్న వచ్చింది. వాస్తవాన్ని మనందరమూ కూడా చూస్తున్నాం. ఉదాహరణకు వైజాగ్‌లో సుమారు 2000 పాఠశాలలుంటే, వాటికి ఆటస్థలాలు లేవు. ప్రభుత్వం పెట్టిన నిబంధనలు కూడా అమలుచేయడంలేదు. మరొకవైపు ఎలా ఉన్నా సరే ప్రైవేటు పాఠశాలలంటే పేరెంట్స్‌లో ఒక మోజుంది. వీటన్నింటినీ సరిచేయడానికి ఏ విధంగా చేయాలనే అంశంలో అందరి అభిప్రాయాలు తీసుకుందాం. ప్రభుత్వం కూడా దీనిమీద సీరియస్‌గా దృష్టి పెడుతోంది.

మనకు పదవ తరగతి వరకూ పరీక్షలు లేవుకాబట్టి క్వాలిటీ అసెస్‌మెంట్, విద్యార్థుల సామర్థ్యం తెలుసుకోవడానికి మూడు, అయిదు, ఎనిమిదవ తరగతి విద్యార్థులకు గత సంవత్సరం కామన్ ఎగ్జామినేషన్‌కు ప్రయత్నంచేసి అసెస్‌మెంట్ టెస్ట్‌ను పెట్టడం జరిగింది. అలాగే మొదటి తరగతినుంచి తొమ్మిదవ తరగతి వరకూ ఈ సంవత్సరం టెస్ట్ పెట్టాలని ఆలోచిస్తే, ఒకటి నుంచి ఐదవ తరగతివరకూ పరీక్షలు పెట్టి వాళ్ళనెందుకు ఒత్తిడికి గురిచేస్తారని మానవహక్కుల సంఘం, బాలల హక్కుల సంఘం, తల్లిదండ్రుల దగ్గర్నుంచి అనేక విజ్ఞప్తులు వస్తున్నాయి. అయినా ఈ సంవత్సరం ఆరు నుంచి తొమ్మిదవ తరగతివరకూ పరీక్షలు పెడ్తున్నాం. వచ్చే సంవత్సరం నుంచి మాత్రం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలంతా వాటిని ఫాలో కావలసిందే. దానినికూడా అమలుచేస్తున్నాం. దాంతోపాటు ఈ నిబంధనలు పాటించని చిన్న పాఠశాలలు, కార్పొరేట్ పాఠశాలలను ఏ విధంగా నిరోధించాలనే అంశంమీద మేధావులతో కలిసి చర్చించి తప్పకుండా ఒక నాణ్యత కలిగిన విద్యను అందిచేందుకు ప్రయత్నం చేస్తాం. అదేవిధంగా పుస్తకాలు, యూనిఫాంకు సంబంధించి మొత్తం బకాయిలన్నింటినీ చెల్లించాము. ఇప్పటికే 84 శాతం యూనిఫాం అన్ని జిల్లాలకు పంపించాము. మిగిలినదానిని కూడా ఏప్రిల్ 23 కల్లా అందచేస్తాం.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు(ఉపాధ్యాయ నియోజకవర్గం-శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం): అధ్యక్షా, ఎండాకాలంలో ఎండలవల్ల ప్రభుత్వ పాఠశాలలను ఒక్కపూట మాత్రమే నిర్వహించేవాళ్ళం. ప్రైవేటు పాఠశాలల్లో దానిని అమలుచేయడంలేదు. వాళ్ళూ పిల్లలే, వీళ్ళూ పిల్లలే. ఎండకి ఇబ్బంది పడతారు. దయచేసి ప్రైవేటు పాఠశాలల్లో కూడా ఒక్కపూట మాత్రమే అమలయ్యేవిధంగా మంత్రిగారిని శ్రద్ధ తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, విశ్వవిద్యాలయాలలోని 1100 పోస్టులను భర్తీచేయడానికి, విశ్వవిద్యాలయాలకు మీరిచ్చే బ్లాక్ గ్రాంటే కాకుండా అదనంగా రూ.384కోట్లు

ఇవ్వడానికి నిన్న కేబినెట్‌లో నిర్ణయం జరిగిందనే వార్తలను చూశాము. అందుకు ప్రభుత్వానికి మా అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

శ్రీమతి టి. రత్నాబాయి(నామినేటెడ్): అధ్యక్షా, ఐటిడిఏ పరిధిలో ఉన్నటువంటి పాఠశాలలకు ఈరోజువరకూ కూడా యూనిఫాం ఇవ్వలేదు. ఆ విషయం పెద్ద ఎత్తున మీడియాలో కూడా వస్తోంది. ఇప్పటివరకూ ఇవ్వకపోతే ఇంకెప్పుడు ఇస్తారు? దయచేసి తొందరగా ఇచ్చే ఏర్పాటు చేయమని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు: గిరిజన ప్రాంతాలలో ఎక్కడెక్కడ ఇవ్వాలో పరిశీలించి అందచేస్తాం. అలాగే షరీఫ్‌గారు చెప్పినట్లుగా ఉర్దూ పోస్టులకు సంబంధించికూడా గతంలో విజ్ఞాపనలు కూడా వచ్చాయి. బ్యాక్‌లాగ్ పోస్టులు కూడా భర్తీచేయాల్సి ఉంది. తప్పకుండా వాటి గురించి కూడా పరిశీలిస్తున్నాం.

మిస్టర్ ఛైర్మన్: ఒక ప్రశ్నకే అరగంట సమయం అయిపోయింది.

MR. CHAIRMAN: Second Question (Q.No.8928) postponed at the request of the Member. Third Question.

## అల్పసంఖ్యాక వర్గాలకు ప్రత్యేక పాఠశాలలు

ప్రశ్న నెం. 8871 (83)
శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన సమాచార, పౌరసంబంధాలు, మైనారిటీ సంక్షేమం, సాధికారత శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని మైనారిటీ విద్యార్థుల కోసం ప్రత్యేక పాఠశాలలను నిర్వహిస్తున్నారా?
ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన సమాచార, పౌరసంబంధాలు, మైనారిటీ సంక్షేమం, సాధికారత శాఖ మంత్రి (డా. పల్లె రఘునాథ రెడ్డి):

అ) రాష్ట్రంలో మైనారిటీ విద్యార్థుల కోసం ఎటువంటి ప్రత్యేక పాఠశాలలను నిర్వహించడం లేదు.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు: అధ్యక్షా, విద్యాశాఖవారు మైనారిటీ విద్యార్థులకోసం ప్రత్యేకమైన పాఠశాలలను నిర్వహిస్తున్నారు. పురపాలకసంఘాలలో కూడా అవి నడుస్తున్నాయి. అయితే, విజయనగరం టౌన్‌లో ప్రత్యేకంగా ఈ ఉర్దూ పాఠశాలలు ఉన్నాకానీ ఉపాధ్యాయులు లేకపోవడంతో ఉర్దూ వచ్చినవారిని వాలంటీర్‌గా పెట్టుకుని పనిచేయించుకుంటున్నారు. కానీ గత

మూడు సంవత్సరాలనుంచి వారికి ఎటువంటి జీతభత్యాలు లేవు. మా ప్రశ్న ఏమిటంటే ఉర్దూభాషకు సంబంధించిన ప్రత్యేకమైన పాఠశాలలను పెట్టినప్పుడు, అందులో మౌలికవసతులు ఏర్పాటుచేసి, ఉపాధ్యాయులను నియమించాలి. ఉపాధ్యాయులు లేనిచోట ఆ పాఠశాలలను రక్షించడంకోసం వాలంటీర్లుగా పనిచేస్తున్న వారికి జీతాలిచ్చే విధంగా కృషి చేయాల్సిందిగాను, అదేవిధంగా ఆ విజయనగరం పురపాలక పాఠశాలలోని విద్యార్థులకు ఉర్దూ మరిచిపోకుండా పాఠశాలలో చదువుకునే అవకాశం కల్పించి డ్రాపవుట్స్ తగ్గించాల్సిందిగా కోరుతున్నాను.

ఉ.10.30

శ్రీ మహ్మద్ అహ్మద్ షరీఫ్ : అధ్యక్షా, ఈ రోజు ఉర్దూ ఉపాధ్యాయల విషయంలో చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది. ఇప్పుడే సోదరులు శ్రీనివాసులు నాయుడు గారు చెప్పినట్లుగా, ఈ డిఎస్సీ ప్రక్రియ నిర్వహించనందు వల్ల ఆ పోస్టులన్నీ ఖాళీగా ఉంటున్నాయి. పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక ఇబ్బంది పడే పరిస్థితి వస్తుంది. ముఖ్యంగా టెంపరరీ బేసిస్‌లో ఉర్దూ ఉపాధ్యాయులను నియమిస్తే, ఆ క్లాసెస్ కంటిన్యూ అవడానికి, విద్యార్థుల సంఖ్య తగ్గకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది. ఆ రకమైన ఏర్పాటు చేయడానికి మైనారిటీ శాఖ ద్వారా ప్రయత్నం చేయవలసిందిగా నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ తరఫున 52 రెసిడెన్షియల్ స్కూల్స్, 10 రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలు, ఒక డిగ్రీ కాలేజి మరియు 105 కె.జి.బి.వి స్కూల్స్ ఉన్నాయి. వీటిలో 6 రెసిడెన్షియల్ స్కూల్స్ మైనారిటీలకు సంబంధించినవి. వాటిలో 1) గుంటూరులో గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూలు, 2)చిత్తూరులో గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూలు, 3) కర్నూలులో గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూలు, 4) కృష్ణాజిల్లాలో బాయ్స్ రెసిడెన్షియల్ స్కూలు, 5) నెల్లూరులో బాయ్స్ రెసిడెన్షియల్ స్కూలు, 6)అనంతపురంలో బాయ్స్ రెసిడెన్షియల్ స్కూలు ఉంది. అంటే పేద, ముస్లిం, మైనారిటీల యొక్క విద్యాప్రమాణాలు పెంచాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఏ విధంగా రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయో, అదే విధంగా 6 రెసిడెన్షియల్ స్కూల్స్ మైనారిటీ విద్యార్థులకు ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలో 2,480 మంది విద్యార్థులు చదువుకోవచ్చు. కాకపోతే ప్రస్తుతం 1109 మంది విద్యార్థులు మాత్రమే చదువుకుంటున్నారు.

దీనిలో సమస్య ఏంటంటే, గత పది సంవత్సరాలలో అన్నీ ఉర్దూ ప్రైవేట్ ఇనిస్టిట్యూషన్స్ పెట్టారు. మేము వీటికి ప్రభుత్వ భవనాలు నిర్మించాలని, రెసిడెన్షియల్ వ్యవస్థను ప్రోత్సహించాలని ముందుకు వచ్చాము. అందుకుగానూ, మెయింటెనెన్స్ ఆఫ్ హాస్టల్స్‌ను రెసిడెన్షియల్ స్కూల్స్ కింద బడ్జెటులో పెట్టాము. మైనారిటీ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కి రూ.5,56,00,000 నిధులను బడ్జెటులో కేటాయించాము. అదేవిధంగా భవనాల నిర్మాణానికి, హాస్టల్స్‌కి, రెసిడెన్షియల్‌కి సభ్యులు శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు చెప్పినట్లు, విద్యా నాణ్యతను పెంచడానికి, డిజిటలైజేషన్‌ను పెంచి, కంప్యూటరైజేషన్ చేయడానికి రూ.84,72,00,000 కేటాయించడం జరిగింది. అంతేగాక, వీటిలో 1) మన రాష్ట్రంలో ఉర్దూకి సంబంధించి ప్రైమరీ స్కూల్స్ 1219 ఉంటే, వాటిలో 44,120 మంది విద్యార్థులు చదువుతున్నారు. అప్పర్ ప్రైమరీ స్కూల్స్ 136 ఉండగా, అందులో 10,857 మంది విద్యార్థులు చదువుతున్నారు. హైస్కూల్స్ 107 ఉంటే, 15,297 మంది విదార్థులు ఉన్నారు. అంటే మొత్తం ఉర్దూ ఇనిస్టిట్యూషన్స్ 1462 ఉండగా, 70,334 మంది విద్యార్థులు

చదువుతున్నారు. కాకపోతే సభ్యులు శ్రీ మహ్మద్ అహ్మద్ షరీఫ్ గారు గానీ, శ్రీనివాసులు నాయుడు గారు గానీ ఉర్దూ టీచర్ల గురించి చెప్పారు. ఉర్దూ టీచర్ల కొరత ఉన్న మాట వాస్తవం. దానిని నిరోధించడానికి మా సోదరులు విద్యాశాఖామాత్యులు కృషి చేస్తున్నారు. డిఎస్సీలో కూడా కొంత మంది ఉర్దూ టీచర్లను పిలవడం జరిగింది. మిగతా వారిని వాలంటీర్లుగా తీసుకుంటే తప్పకుండా వాళ్లకు కూడా జీతాలు ఇచ్చే ప్రయత్నం చేస్తాము.

అందరూ ఇక్కడ ఒక విషయాన్ని గమనించాలి. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముస్లిం మైనారిటీల మీద అభిమానంతో దాదాపు రూ.710,56,84,000 బడ్జెటులో కేటాయించారు. అందరూ దీనిని అభినందించాలి. ఎందుకంటే తెలంగాణాలో 14.4 శాతం మంది మైనారిటీలు ఉంటే, వారికి 12 వందల కోట్లు కేటాయించారు. గత సంవత్సరం కూడా రూ.1130 కోట్లు నిధులు కేటాయించారు. కానీ దానిలో రూ.430కోట్లు కట్ చేశారు. అదేవిధంగా కర్ణాటకలో 15.69శాతం మైనారిటీలు ఉంటే, వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. తమిళనాడులో 12.15 శాతం ఉంటే, రూ.115కోట్లు మాత్రమే ఖర్చు పెడుతున్నారు. కేరళలో 46.98 శాతం అంటే జనాభాలో సగం ముస్లిం మైనారిటీలు ఉంటే రూ.102 కోట్లు మాత్రమే ఖర్చు పెడుతున్నారు. కానీ మన రాష్ట్రంలో 8.8 శాతం మైనారిటీలు ఉంటే రూ.710, 56,84,000 పెట్టడమే కాకుండా, గత సంవత్సరం మాదిరి అవసరమైతే ఇంకా అదనంగా నిధులు కేటాయించడానికి కూడా సిద్ధంగా ఉన్నాము. దీనిని బట్టి చూస్తే మన రాష్ట్రంలోని మైనారిటీల మీద గౌరవ ముఖ్యమంత్రిగారికి ఎంత అభిమానం ఉందో అర్థమవుతుంది. అంటే ఇతర రాష్ట్రాలకంటే ఎక్కువ బడ్జెట్‌ని కేటాయించామని నేను మీకు గుర్తుచేస్తున్నాను. సభ్యులు చెప్పిన విధంగా తప్పకుండా విద్యా ప్రమాణాలు పెంచాలి. పాఠశాలల్లో వసతులు పెంచి ఎం.ఎస్.డి.పి క్రింద నిధులు ఖర్చు పెట్టి, అన్ని విధాలుగా విద్యావ్యవస్థను పటిష్టం చేసి, పేద, ముస్లిం, మైనారిటీ విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషిచేస్తామని ఈ సభ ద్వారా హామీ ఇస్తున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, ఈ మైనారిటీ ప్రైమరీ స్కూల్స్‌లో విద్యావాలంటీర్లను నియమించినప్పుడు వాళ్ల జీతాల కోసం ఆర్.వి.ఎంకి వెళితే మైనారిటీల చట్టం వస్తుందని అంటున్నారు. అలాగే మా స్కూల్ ఎడ్యుకేషన్ వాళ్లను వెళ్లి అడిగితే మైనారిటీలకు ఇంకా ఫండ్స్ రాలేదని అంటున్నారు. కాబట్టి, వారికి జీతాలు మైనారిటీ యాక్టు నుంచి ఇస్తారా, ఆర్.వి.ఎం నుంచి లేదా ఆర్.ఎం.హెచ్ నుంచి ఇస్తారా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా ఉర్దూ స్కూల్స్‌కి ప్రత్యేకంగా బడ్జెటు కేటాయించి, టీచర్ల నియామకం జరిగే వరకు వాలంటీర్లను నియమించుకునే వెసులుబాటు కల్పించాలి. వాళ్లను నియమించడం వల్ల ఉర్దూ భాష నిలబడుతుందని, డ్రాపవుట్స్ తగ్గుతారని, ఇంకా ఉర్దూ నేర్చుకునే వారి సంఖ్య పెరుగుతుందని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

డా. పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయం చాలా న్యాయబద్ధమైన, సమంజసమైన కోరిక కాబట్టి, తప్పకుండా విద్యాశాఖ, మైనారిటీ శాఖ సమన్వయం చేసుకుని వారికి న్యాయం చేస్తామని తెలియజేస్తున్నాను.

## అరటి కోసం శీతల గిడ్డంగి

ప్రశ్న నెం. 8982(84)
శ్రీమతి పి. శమంతకమణి ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అనంతపురం జిల్లాలో అరటి పంట సాగును విస్తృతంగా చేపట్టిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, సదరు పంట కోసం ప్రామాణిక ధరను నిర్ణయించడమైనదా?
ఇ) అరటిపండ్లు నిల్వ చేయడం కోసం చేసిన ఏర్పాట్ల వివరాలు తెలపండి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు) :

అ) అవునండీ
ఆ) ప్రభుత్వం అరటి పంట కోసం ఎటువంటి ప్రామాణిక ధర లేదా ఎమ్ఎస్పి (కనీస మద్ధతు ధర) నిర్ణయించ లేదు.
ఇ) అనంతపురం జిల్లాలో ప్రతీది 15 మెగా టన్నుల నిల్వ సామర్థ్యంతో ఏడు పరిపక్వత గదులు నిర్వహించబడుతున్నాయి.

శ్రీమతి పమిడి శమంతక మణి : అధ్యక్షా, అనంతపురం జిల్లా కరవు జిల్లా. అక్కడ వర్షపాతం చాలా తక్కువ. పంట దిగుబడి కూడా తక్కువైన పరిస్థితులలో, గతాన్ని ఒకసారి పరిశీలిస్తే చీని తోటల పెంపకాన్ని రైతులు చాలా ఇష్టపడేవారు. కానీ, శత్రుత్వం అనేది పెరిగి, శత్రువులను ఏవిధంగా ఆర్థికంగా దిగజార్చారంటే, ఆ చీని తోట నరకాలనే ఒక కసి ఉంది. సుమారు తొమ్మిది సంవత్సరాల పాటు పంటను చంటి పిల్లలాగా సాకిన వారి కళ్ల ముందే ఆ తోటలు నరికి వేయడం జరిగేది. అందువల్ల ప్రతిరైతు కూడా అరటి పంట మీద ఎక్కువ దృష్టి పెట్టి, ఎకరాకు లక్షరూపాయల వరకు సంపాదించేవాడు. మొన్ననే 3 వ తేదీన ఈనాడు పత్రికలో పుట్లూరు మండలంలో 5 అడుగుల అరటి గెల కాచినట్లు చూపించారు. అటువంటి పంటను ఈనాడు దళారులు చేరి సరైన గిట్టుబాటు ధరలు లేకుండా చేశారు.

రెండు సంవత్సరాలకు ఒక అరటి చెట్టు మూడు పంటలను ఇస్తుంది. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో కూడా అదేవిధంగా అరటి తోట నుంచి రెండు సంవత్సరాలలో మూడు పంటలు పండించుకుంటారు. రైతు లక్షరూపాయలు ఖర్చు పెట్టి పంట పండించుకుంటే గతంలో అమ్మిన తరువాత లక్షరూపాయలు వచ్చేది, కానీ ఈ మధ్య కాలంలో గిట్టుబాటు ధరలు లేక డబ్బులు రావడం లేదు. అంతేగాక వాటిని పులివెందులకి తీసుకువెళ్లి అమ్మాల్సి వస్తుంది. ఆ రవాణా ఖర్చులు పెట్టలేక రైతు చాలా నష్టపోతున్నాడు. దానికి తగ్గట్టు మూడో ప్రశ్నకు సమాధానంలో 7 గిడ్డంగులను ఏర్పాటు చేశామన్నారు. గోడౌన్లలో నిల్వ ఉంచుకుంటే గిట్టుబాటుధర వచ్చినపుడు అమ్ముకోవచ్చు. ఆ గిడ్డంగులు సరిగా లేవు. అరటిపంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తేనే, అరటి పంట రైతులు నష్టపోకుండా ఉంటారు. దయచేసి రైతులకు తప్పని సరిగా గిట్టుబాటు ధర కల్పించవలిసిందిగా మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి(శాసనసభా నియోజక వర్గం) :  అధ్యక్షా, అరటి పట్టును రైతులు ఎంత కష్టపడి పండించినా ఏదో ఒకరోజు ఒక అరగంట వచ్చిన గాలికి వెంటనే పడిపోవడం జరుగుతుంది. ఆ తరువాత వారికి పంటనష్ట పరిహారం వస్తుంది, దానిలో కొద్దిగా జాప్యం జరుగుతుంది.  ఈ మధ్య కాలంలో వచ్చినటువంటి ఒక గంటసేపు గాలికి మాప్రాంతంలో 400 ఎకరాల పంట నష్టం జరిగింది.  దానిని మేము కలెక్టరు గారికి చెప్పడం జరిగింది.  వారు నష్టపరిహారం ఇవ్వలేమన్నట్లు చెప్పారు.

ఉ. 10.40

అధ్యక్షా, దయచేసి తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేసేదేమంటే, మా ప్రాంతాలకు సంబంధించిన కలెక్టర్‌గారికి ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.  ఒక రాత్రి గంట సేపు వచ్చిన గాలివానకి దాదాపు 400 ఎకరాలలో అరటితోట పడిపోవడం జరిగింది.  అలాగే, ముఖ్యంగా మా ప్రాంతంలోని సాలూరు, చుట్టుప్రక్కల ప్రాంతాలలో కూడా అరటి పంట ఎక్కువగా పండుతోంది. దయచేసి ఈ గాలి, వర్షాల వలన పంట నష్టం జరిగి ఆ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దానిమీద కూడా ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెట్టవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు:  సార్, అరటి పంట సాలూరు, రాజంపేట, తుళ్ళూరు, కోడూరు మొదలైన ప్రాంతాలలో బాగా పండుతోంది. ఈ అరటి పండ్లకు సంబంధించిన స్టోరేజి ఫెసిలిటీ ఏమైనా వచ్చిందా అని తమ ద్వారా అడుగుతున్నాను.  అలాగే, అందుకు సంబంధించిన సైంటిఫిక్ టెక్నాలజీ ఉంటే, మా ప్రాంత రైతులకు కూడా అందుబాటులోకి తీసుకురావలసిందిగా కోరుతున్నాను.  అలాగే, అరటి పంట డ్యామేజికి సంబంధించి గౌరవ సభ్యురాలు చెప్పినట్లుగా 30 శాతం కంటే ఎక్కువ నష్టం వస్తేనే దానిని లెక్కలోకి తీసుకుంటారు.  లేకపోతే, వాటి కంటే తక్కువ అయితే క్రాప్ డ్యామేజ్ క్రింద చూపిస్తారు.  నీరు నిల్వ ఉన్నా అరటి చెట్టు పీచు ఎక్కువగా ఉండి, పంట రాదు.  అందువలన కూడా పంట ఎక్కువ రాదు.  మరీ నీరు తక్కువగా ఉన్నా పంట రాదు, నీరు ఎక్కువైనా పంట రాదు.  ఈ మధ్య కురిసిన వర్షాలకు మా ప్రాంతంలో నీళ్ళు నిలబడి  పంటలు రాలేదు.  అధికారులు ఆ పంటలను పంట డ్యామేజి క్రింద చూపించడం లేదు సార్.  వాటిని కూడా కన్సిడర్ చేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.  తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో అరటి పంటను విస్తారంగా పండిస్తున్నారు. రైతులను అక్కడి ప్రభుత్వం మనకన్నా అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నది.  అక్కడి పళ్ళు కూడా పెద్ద సైజులో వస్తున్నాయి.  దానికి సంబంధించి అరటి పండు సైజును పెంచేందుకు మన ప్రాంతంలోని రైతులకు సూచనలు అందచేయవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గౌనివారి శ్రీనివాసులు(నామినేటెడ్):    అధ్యక్షా, అరటి విషయానికి సంబంధించి చూసినట్లయితే, అరటి గెలలను వ్యాపారస్తులు తీసుకున్న తరువాత, వాటికి కొన్ని యాసిడ్స్ చల్లటం వలన వాటిపరంగా ప్రజలకు అనారోగ్యాలు ఎక్కువగా వస్తున్నాయి.  అటువంటి వార్తలు పత్రికలలో చాలా వస్తున్నాయి.  రైతులు ఎటువంటి పొరపాటు చేయరు.  రైతుల దగ్గర నుంచి గెలలు కొన్న వ్యాపారస్తులు వాటిని యాసిడ్స్ ద్వారా త్వరగా పక్వానికి వచ్చే విధంగా పండిస్తున్నారు. కేవలం అరటే కాదు, ఇతర ఫలాలను కూడా ఇదే విధంగా జరుగుతున్నాయని తెలుస్తోంది.  వీటికి

సంబంధించి మనం యాక్షన్ తీసుకుంటే బావుంటుందనే విషయాన్ని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, అనంతపురం జిల్లాలో రైతులు అరటి పంటను దాదాపు 9,760 హెక్టార్లలో సాగు చేస్తున్నారు. దాదాపు 6,36,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని కూడా సాధిస్తున్నారు. జిల్లాలో ఎక్కువ శాతం అరటి సాగును టిష్యూ కల్చర్‌తోనే సాగుచేస్తున్నారు. పండించిన దానిలో 70-80 శాతం వరకు బెంగుళూరు, ముంబై, చెన్నై పట్టణాలకు ఎగుమతులు కూడా జరుగుతున్నాయి. అదేవిధంగా, ఎకరానికి సుమారు 17 మెట్రిక్ టన్నుల దిగుబడిని కూడా సాధించడం జరుగుతోంది.

దానికి తోడు క్రొత్తగా ripening chambers ను ఎక్కడ ఇచ్చారని మరొక సభ్యులు అడిగారు. అవి అనంతపురంలో-3, తాడిపత్రిలో-2, కదిరిలో-1, ధర్మవరంలో-1. ఈ ఏడు నిల్వ సామర్థ్యంతో ఉన్న పరిపక్వత గదులను ఇవ్వడం జరిగింది. వీటిల్లో దాదాపు 15 టన్నుల అరటిని మాగపెట్టడానికి ఉపయోగించుకోవచ్చు. అలాగే, 90 శాతం ఈ రైపెనింగ్ ఛాంబర్‌లో 100-400 పిపిఎం సాంద్రత గల ఇథిలిన్ వాయువును నింపి, 24 గంటల వరకు వాటిని నిల్వ చేయవచ్చు. అదేవిధంగా, ఈ రోజు రాష్ట్రంలో 73,596 హెక్టార్లలో అరటి సాగు జరుగుతోంది. దానికి 33.91 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధిస్తున్నాము. దాదాపు 8,000 హెక్టార్లలో టిష్యూ కల్చర్ ద్వారా అరటి మొక్కలను నాటడం కూడా జరుగుతోంది. సాలీనా 2.40 లక్షల అరటి మొక్కలు అవసరం. హార్టీ కల్చర్ యూనివర్శిటీ ద్వారా దాదాపు 6 లక్షల మొక్కలు ఇస్తే, మిగిలినవి ప్రైవేటు నర్సరీల ద్వారా ఉత్పత్తి జరుగుతోంది. వాటిపైన 40 శాతం సబ్సిడీ కూడా ఇస్తున్నాము. అందులో ఒక మొక్క ఖరీదు రూ.14.00లు అయితే, సబ్సిడీ రూ.4.80పైసలు ఇవ్వడం జరుగుతోంది.

అలాగే, గౌరవ సభ్యురాలు శ్రీమతి జి. సంధ్యారాణి గారు మాట్లాడుతూ, అరటి సాగులో దాదాపు 400 ఎకరాలు దెబ్బతిన్నదని, దాన్ని గురించి కూడా ఆలోచించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు, అక్కడ నుంచి కూడా ఫీడ్‌బ్యాక్ తీసుకుని, 30 శాతం నష్టం జరిగితే, ఆ రైతులకు కూడా నష్టపరిహారం చెల్లించేదానికి ప్రభుత్వం తప్పకుండా ఆలోచన చేస్తుంది.

గౌరవ సభ్యులు నిల్వ సామర్థ్యం గురించి కూడా అడిగారు. రైపెనింగ్ ఛాంబర్స్‌ను ఇవ్వడమే కాకుండా, తమ ప్రాంతంలో కూడా ఈ రైపెనింగ్ ఛాంబర్స్ కానీ, శీతల గిడ్డంగులు కూడా ఇస్తున్నాము. రైతులకు ఎక్కడ అవసరమైతే అక్కడ గిడ్డంగులను, రైపెనింగ్ ఛాంబర్స్‌ను కూడా ఇస్తున్నాము. ఎక్కడైనా మీకు అవసరానికి తగ్గట్లుగా ఆ రైపెనింగ్ ఛాంబర్స్, గిడ్డంగులు లేకపోతే ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ఆ గిడ్డంగులలో అరటి గెలలను 24 గంటలలోనే రైపెనింగ్ ఛాంబర్స్‌లో పెట్టుకుని మార్కెట్‌కు పంపించాలి. అలాగే, అనంతపురం జిల్లాలో ఒక రైపెనింగ్ ఛాంబర్‌ను కూడా ఇస్తున్నాము. నిన్ననే గౌరవ మంత్రివర్యులు సునీత గారు కూడా అడిగారు. గతంలో సభ్యులు కూడా అడిగారు. ఒకకోల్డ్ స్టోరేజ్‌ని అనంతపురానికి వెంటనే ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. అలాగే, సభ్యులు అడిగినట్లుగా కొన్ని వార్తలు పత్రికలలో కూడా వస్తున్నాయి. కలర్ మార్చడానికి కెమికల్స్ వాడుతున్నారని అంటున్నారు. వాటికి సంబంధించి ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు వాటి మీద విజిలెన్స్ దాడులు కూడా చేస్తున్నారు. అటువంటిది ఎక్కడైనా ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పుడు తప్పకుండా వాటిపైన కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కనుక,

అరటిలో అటువంటి అవకాశాలు తక్కువగా ఉన్నాయి. అరటి పంటను ఎక్కువగా రైపెనింగ్ ఛాంబర్స్ ద్వారానేలో మగ్గపెట్టి అమ్మేటటువంటి పరిస్థితి ఉన్నది.

అదేవిధంగా, గిట్టుబాటు ధరలు రావడానికి కూడా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ని ఈ సంవత్సరం దాదాపు 10 లక్షల మందిని ఏర్పాటు చేయాలని చూస్తున్నాము. మేము రాయలసీమలోని కడప, అనంతపురం మొదలైన ప్రాంతాలలో పలుమార్లు పర్యటించినప్పుడు మా దృష్టికి వచ్చిన అంశం ఏమిటంటే, అక్కడ అరటిపళ్ళు చౌకగా ఉంటున్నాయి. అక్కడ దాదాపు ఒక టన్ను రూ.5,000లకు అమ్మడం జరుగుతోంది. అదే ఢిల్లీలో అయితే, సుమారు 13,000 మార్కెట్ ధర ఉంటోంది. కనుక, వీటన్నింటిని మనం ఆ రేటు పొందడానికి ఈ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ని ఏర్పాటు చేస్తున్నాము. దీనికి సంబంధించి నిన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారి సమక్షంలోనే ఒక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేశాము. రేపు ఏప్రిల్ 15వ తారీఖు లోపల అనంతపురంలోనే ఆ ప్రాజెక్టును కూడా లాంచ్ చేస్తున్నాము. ఈ ఫార్మర్స్- ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్స్ ద్వారా రైతులకు దేశంలో ఎక్కడ ఎక్కువ రేటు ఉంటే, అక్కడ అమ్ముకోవడానికి, అదే విధంగా ఎం.ఎన్ .సి. – మల్టీ నేషనల్ కంపెనీలతో కూడా ఒక టై-అప్ పెట్టుకోవడానికి ఏర్పాటు చేసి, ఆ విధంగా వారికి గిట్టుబాటు ధర వచ్చేదానికి ప్రాసెసింగ్ యూనిట్లను కూడా ఏర్పాటు చేయడంతోపాటు, ఎక్స్‌పోర్ట్ చేసే దానికి కూడా ఈ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్స్‌తో ఎవరైతే దేశంలో పెద్ద కంపెనీలు ఉన్నాయో, అంతర్జాతీయ కంపెనీల వారితో కూడా ఒప్పందం కుదుర్చుకోవడం జరుగుతుంది.

## రైతుల కోసం ధరల స్థిరీకరణ నిధి

ప్రశ్న నెం. 8852(85)
శ్రీ మహ్మద్ జానీ, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలోని రైతులకు గిట్టుబాటు ధరను అందించడం కోసం ఏదేని ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయడమయిందా?

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు)

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మహమ్మద్ జాని(శాసనసభా నియోజక వర్గం) : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు రైతులకు ఏదైనా సందర్భంలో గిట్టుబాటు ధర రాకపోతే, ఏదైనా ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేశారు. ఇది నా మాట కాదు. ఆయన స్వయంగా చెప్పిన మాటలే ఇవి. అది కూడా రైతులకు గిట్టుబాటు ధరను అందించడం కోసం ఏదైనా ధరల స్థిరీకరణ నిధిని ప్రభుత్వం

ఏమైనా ఏర్పాటు చేస్తుందా, లేదా అటువంటి పాలసీ ఏమైనా ఉందా లేదా, ఉంటే వాటి వివరాలను తెలియజేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, రైతులు ఉల్లిపాయ పంటలను పండించినప్పుడు వాటిని రూపాయి, రూపాయిన్నరకు అమ్ముకోవలసి వస్తోంది. టమాటా పంటను కూడా ఇరవై పైసలు, 25 పైసలకు అమ్ముకోవలసి వస్తోంది. లేకపోతే వాటిని పారపోసుకోవలసి వస్తోంది. ధరలు పెరిగినప్పుడు ఉల్లి పాయలను నూరు రూపాయలకు అమ్మినప్పుడు ప్రభుత్వం దానికి సంబంధించి ధరల స్థిరీకరణపై కొంత ఎక్సర్‌సైజ్ చేసింది. అటువంటి పరిస్థితులలో రైతులు నష్టపోతున్నప్పుడు వారిని ఆదుకునే దానికి రైతు స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని, అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి రైతులను ఆదుకుంటామని చెపుతున్నారు. కానీ, వారు రాజులు అవుతున్నారో, రారాజులు అవుతున్నారో, ఏమిటో మాకు అర్థం కావడం లేదు. కర్నూలు జిల్లాలో టమాటాలు, చిత్తూరు జిల్లాలో పంటలు మొదలైన వాటన్నింటి గురించి మీకు తెలుసు. దానికి సంబంధించి ఒక నిధిని కేటాయించి, స్వయాన పుల్లారావు గారు రైతు. వారు కూడా రైతులను .............సార్ మైక్ కట్ చేశారు.

మిస్టర్ ఛైర్మన్ : నేనే కట్ చేశానా?

శ్రీ బి. చంగల్ రాయుడు: అవును సార్, మైక్ ఇచ్చేది, కట్ చేసేది మీ దగ్గరే ఉంటుంది కద. (మైక్ ఇచ్చారు.) రైతుల బాధలను చెప్పనివ్వండి సార్.

ఉ.10.50

This is the best forum. రైతులు పండించిన పంటలను కార్పొరేట్ మాల్స్ వారు కొంటున్నారు. టమోటాలకు రేట్ ఫిక్స్ చేసి రిలయన్స్ ఫ్రెష్, హెరిటేజ్ వాళ్లు రూ.5/లకి శాశ్వతంగా రైతుల దగ్గర నుండి కొంటున్నారు. ఉల్లిపాయల్ని కూడా శాశ్వతంగా కొంటున్నారు. అలాంటప్పుడు ప్రభుత్వమే రేట్ ఫిక్స్ చేసి కొనొచ్చు కదా అనంటే ప్రభుత్వం వ్యాపారం చేయాలా అనంటారు. గతంలో ఉన్న మా ప్రభుత్వంగానీ, ఈ ప్రభుత్వంగానీ రైతుల గురించి ఆలోచన చేసే దానికే ఉంది. ఇలాంటివి వచ్చినప్పుడు చెప్పిన మాటని మీరు నిలబెట్టుకుంటారా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ మహ్మద్ జాని గారు ధరల స్థిరీకరణ నిధి అనేటటువంటిది ఏర్పాటు చేశారా అని అడిగారు. ధరల స్థిరీకరణ నిధి అనే దానికి బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టలేదు గానీ, ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రకాశం జిల్లా, ఒంగోలులో గానీ, గుంటూరులో గానీ మూడు సంవత్సరాల క్రితం నుండి రైతుల దగ్గర నిల్వ ఉన్న శనగలన్నీ కొనుగోలు చేసింది. ప్రభుత్వం ఎప్పుడు ఇంటర్వెన్షన్ కావాలో అప్పుడు ఇంటర్వీనయ్యి, నష్టాన్ని భరించి ప్రభుత్వమే రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతోంది. ఆ క్రమంలో మూడు సంవత్సరాల నుండి నిల్వ ఉన్న శెనగలు మొత్తం రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవడం జరిగింది.

అదేవిధంగా టొబాకోకు వచ్చేటప్పటికి ఒక క్వింటాలుకు రూ.2000/- బోనస్ ఇచ్చి కొనుగోలు చేయడం జరిగింది. అంటే, రైతుకు గిట్టుబాటు కావడం లేదని, పొగాకు వేసిన రైతులు

ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని క్వింటాలు పొగాకుకి రూ.2000/- అదనంగా సబ్సిడీ ఇచ్చి కొనుగోలు చేసింది. అలాంటి సందర్భాలు మునుపెన్నడూ చరిత్రలో లేవు. అది కూడా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలోనే కేంద్ర ప్రభుత్వం రూ.1500/-, రాష్ట్ర ప్రభుత్వం రూ.500/- చొప్పున కలుపుకుని మొత్తం రూ.2000/- సబ్సిడీ ఇచ్చి పొగాకు కొనుగోలు చేయడం జరిగింది. అదేవిధంగా గత సంవత్సరం బంగాళాదుంపలు, ఉల్లిపాయలు, అలాగే పప్పు దినుసుల ధరలు విపరీతంగా పెరిగినప్పుడు వినియోగదారులను ఆదుకోవడానికి గవర్నమెంట్ ఇంటర్వెన్షన్ అయ్యి కొనుగోలు చేయడం జరిగింది. ఆ విధంగా లాస్ట్ ఇయర్ ఉల్లిపాయలు కొన్నాము. అదేవిధంగా కందిపప్పును కూడా కొన్నాము. మార్కెట్‌లో ధరలు వినియోగదారులకు అందుబాటులో లేవనే ఉద్దేశంతో ఉల్లిపాయిలు కూడా రూ.55, రూ.60కి కొనుగోలు చేసి రూ.20కే మార్కెట్‌లో కొనుగోలుదారులకు అందుబాటులో ఉండే విధంగా చేయడం జరిగింది.

అధ్యక్షా, భారత ప్రభుత్వం ఈ సంవత్సరం రూ.50 కోట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పస్ ఫండ్‌కి ఇవ్వడం జరిగింది. అందులో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం, 50 శాతం కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. దానికి కూడా ఒక కమిటీ వేశాము. తేది.17.11.2015న రాష్ట్ర ప్రభుత్వం వాటాగా రూ.50 కోట్లు రిలీజ్ చేయమని కూడా వారు కోరారు. దాని పర్యవేక్షణకు ఒక కమిటీని వేశాము. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కమీషనర్ మరియు పదవిరీత్యా ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ కార్యదర్శి సహకార మార్కెటింగ్ శాఖ మరియు ఆర్థిక శాఖ కార్యదర్శి, మార్కెటింగ్ కమీషనర్, ఉద్యానవన శాఖ కార్యదర్శి, మేనేజింగ్ డైరెక్టర్, ఏపీ మార్క్‌ఫెడ్ వీరందరూ కూడా ప్రకటించిన వ్యవసాయ ఉద్యానవన పంటలకు సంబంధించిన ధరల్ని స్థిరీకరించడానికి, సేకరించడానికి, ధరల స్థిరీకరణ నిధిని సదరు కమిటీ పర్యవేక్షిస్తుంది. అంటే సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన రూ.50 కోట్లకు, రాష్ట్ర ప్రభుత్వ వాటా అయిన రూ.50 కోట్లని కలిపి దీనిని మానీటర్ చేయడానికి ఇవ్వడం కూడా జరిగింది.

ఆ విధంగా చూసుకుంటే, ఇప్పుడు కర్నూలు మార్కెట్లో ఉల్లిపాయల ధర తక్కువగా ఉంది. కర్నూల్లో ఉల్లిధర రూ.1400 నుండి ఒకేసారి రూ.450కి పడిపోయింది. ఇప్పుడు ప్రభుత్వం రూ.6 నుండి రూ.8కి కొనుగోలు చేసి, రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు సప్లై చేయడం కూడా జరుగుతోంది. ఆ విధంగా ప్రభుత్వం మార్కెట్లో రైతులు పండించిన పంటకు ధర తగ్గిపోయినప్పుడు గానీ, వినియోగదారులకు కొనుగోలు ధర పెరుగుతున్నప్పుడు గానీ ప్రభుత్వం ఇంటర్వేన్ అవుతోంది.

అదేవిధంగా మార్క్‌ఫెడ్ ద్వారా బెల్లం కొంటున్నాము. బెంగాల్ గ్రామ్ ఏవిధంగా కొన్నామో, ఇప్పుడు బెల్లం కూడా కొంటున్నాము. ఆ విధంగా ఎప్పుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ చేయాలో అప్పుడు చేయడం జరుగుతోంది. ఆ విధంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు ధరలు పతనమైనప్పుడు మంచి ధరలు అందించడానికి, వినియోగదారులకు కొనుగోలు ధరలు పెరుగుతున్నప్పుడు వాటిని అందుబాటులోకి తీసుకురావడానికి గానీ మార్కెట్ ఇంటర్వెన్షన్‌కు ఎప్పుడూ సిద్ధంగా ఉంది.

MR.CHAIRMAN: Question No. 9162 (86) is postponed and Question No. 9228 (87) is postponed at the request of the Member.

# పి.ఆర్.సి. బకాయిలు

ప్రశ్న నెం.9102 (90)
సర్వశ్రీ రాము సూర్యారావు, విటపు బాలసుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) 10 వ పిఆర్‌సిని ప్రభుత్వం ఆమోదించిందా?
ఆ) పిఆర్‌సి నివేదికకు సంబంధించిన సిఫార్సులపై అన్ని ఉత్తరువులను జారీ చేయడమైనదా?
ఇ) మిగిలిన ఉత్తరువులను ఎప్పటిలోగా జారీ చేయడమవుతుంది?
ఈ) పిఆర్‌సి బకాయిలను ఎప్పటిలోగా చెల్లించడమవుతుంది?

గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు):

అ) అవునండీ.
ఆ) అవునండీ.
ఇ) సంబంధం లేదు.
ఈ) సంబంధం లేదు.

శ్రీ రాము సూర్యారావు(ఉపాధ్యాయ నియోజకవర్గం-తూర్పు,పశ్చిమగోదావరి): అధ్యక్షా, పి.ఆర్.సి.లో మహిళలకు చైల్డ్ కేర్ అలవెన్స్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము. దాన్ని కన్సిడర్ చేయాల్సిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాము. అదేవిధంగా పెన్షనర్లకి వయస్సు పెరిగే కొలది పెన్షన్ పెంచాలనే ఒక నిబంధన అందులో ఉంది. దాన్ని కూడా కన్సిడర్ చేయమని మీ ద్వారా ఆర్థిక మంత్రి గారిని కోరుతున్నాను. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో కూడా పిఆర్‌సిని అమలుచేసే విషయాన్ని కన్సిడర్ చేయమని మీ ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి(పట్టభద్రుల నియోజకవర్గం - ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు):అధ్యక్షా, మహిళా ఉద్యోగులకు 2 ఏళ్ల పాటు చైల్డ్ కేర్ లీవ్‌ని పే రివిజన్ కమీషన్ రికమెండ్ చేసింది. అయితే, రెండు నెలలు మాత్రమే ఇస్తామని ప్రభుత్వం చెప్పింది, కానీ ఇంకా జీఓలు రాలేదు. ఇక రెండవదేమంటే - పెన్షనర్లకు 70 సంవత్సరాల తరువాత 15 శాతం పెన్షన్ పెంపుదల చేయుటకు రికమెండ్ చేసింది. అయితే, పాత జీఓనే వర్తింపచేస్తూ, 75 సంవత్సరాలు నిండిన వాళ్లకు 15 శాతం పెంపుదల వర్తింపచేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

తరువాత ఉద్యోగులందరికీ మంచి పిఆర్‌సి ఇచ్చారు. అందుకు అందరం కూడా ధన్యవాదాలు తెలపడం జరిగింది. పి.ఆర్.సి.కి సంబంధించి జూన్-2014 నుండి మార్చి-2016కు మధ్యనున్న ఎరియర్స్ చెల్లింపులు పి.ఎఫ్.కు ఏమన్నా జమచేస్తారా, లేదంటే బాండ్లు ఏమన్నా ఇష్యూ చేస్తారా, లేదంటే పేమెంట్ ఏదన్నా ఇస్తారా అనేది కూడా చెప్పాలి. ఎందుకంటే ఇప్పటికే కాలాతీతమయ్యింది కాబట్టి అడగకతప్పడం లేదనేది ఒకసారి మీ దృష్టికి తీసుకువస్తున్నాము. అలాగే, పదవ షెడ్యూల్లో ఉన్నటువంటి ఉద్యోగులు ఎవరైతే ఉన్నారో వారిని గురించి నిన్న కూడా

మంత్రి గారు చెప్పారు. గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది, ఆర్టీసీ, కోపరేటివ్ సొసైటీల్లో 10 వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. నాలుగున్నర లక్షల మంది ఉద్యోగులకు ఈ పిఆర్‌సిని వర్తింపచేశాము. తెలంగాణా ప్రభుత్వం కూడా 10 వ షెడ్యూల్ జాబితాలో ఉన్న సంస్థల ఉద్యోగులకు పిఆర్‌సి ఇచ్చింది. మీరు కూడా వాటికి పూర్తి స్థాయిలో పిఆర్‌సిని ఇవ్వాలని కోరుతున్నాను. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఈ పిఆర్‌సిని క్రైటీరియాగా తీసుకుని వారి వేతనాల పెంపుదలకు ప్రత్యేకంగా ప్రయత్నాలు చేయాలని ఈ సందర్భంగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి నిన్ననే ఆన్సర్ చెప్పడం జరిగింది. ఇక్కడా చెప్పాను, అక్కడ అసెంబ్లీలో కూడా చెప్పాను. It is under consideration of the GoM. అందుచేత వారి నివేదిక చూసిన తరువాత ఏం చేయాలనేది ప్రభుత్వం ఆలోచిస్తుంది. మిగతావాటి విషయంలో గౌరవ సభ్యులిద్దరు చెప్పినవి రెండూ కూడా పరిశీలనలో ఉన్నాయి. అవన్నీ పరిశీలించిన తరువాత, Government will take a decision.

ఉ.11.00

## హోమియో యునానిలో వైద్యుల సర్వీసుల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం. 9138 (88)
సర్వశ్రీ ఆదిరెడ్డి అప్పారావు, కోలగట్ల వీరభద్రస్వామి, మేకా శేషుబాబు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) గత 8 సంవత్సరాలలో హోమియో, అయుర్వేద, యునాని శాఖలలో ఏకీకృత వేతనంపై పనిచేస్తున్న డాక్టర్ల సంఖ్య ఎంత ?

ఆ) హోమియో, ఆయుర్వేద వైద్య అధికారుల సర్వీసులను క్రమబద్ధీకరించడమయిందా?

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

ఈ) యునాని వైద్య అధికారుల సర్వీసులను క్రమబద్ధీకరించకపోవడానికి గల కారణాలు ఏమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, విద్యాశాఖ మంత్రి (డా. కామినేని శ్రీనివాస్):

అ) గత 8 సంవత్సరాల నుండి ఏకీకృత వేతనం ప్రాతిపదిక / ఒప్పంద ప్రాతిపదికపై 199 మంది ఆయుర్వేద, 33 మంది యునాని మరియు 142 మంది హోమియో వైద్య అధికారులు పనిచేస్తున్నారు.

ఆ) అవునండీ.

ఇ) ఒప్పంద / ఏకీకృత ప్రాతిపదికపై చేసిన సర్వీసుకు తగురీతిగా వెయిటెజ్‌ను ఇస్తూ 158 మంది ఆయుర్వేద, 91 మంది హోమియో వైద్య అధికారులను రెగ్యులర్ ప్రాతిపదికపై నియమించడమయింది.

ఈ) ఒప్పంద / ఏకీకృత ప్రాతిపదికపై చేసిన సర్వీసుకు తగురీతిగా వెయిటెజ్‌ను ఇస్తూ 7 మంది యునాని వైద్య అధికారులను రెగ్యులర్ ప్రాతిపదికపై నియమించడమయింది.

దరిమిలా, ఆయుష్ శాఖలో రెగ్యులర్ ప్రాతిపదికపై మెడికల్ అధికారుల రిక్రూట్‌మెంట్ ప్రక్రియను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు అప్పగించడమయింది.

శ్రీ మహ్మద్ అహ్మద్ షరీఫ్ : అధ్యక్షా, ఆయుష్ డిపార్ట్‌మెంట్‌లో గత 2008 సంవత్సరంలో ఆయుర్వేదిక్‌లో, యునానిలో 142, హోమియోలో ఎవరైతే contarct basisపై చేస్తున్నారో వారిని రెగ్యులరైజ్ చేస్తూ గత 2012 సంవత్సరంలో 254 జీవో వచ్చింది. దాని ప్రకారంగా మంత్రిగారు చెప్పినట్లుగా వారికి వెయిటేజ్ ప్రకారంగా ఆయుర్వేదిక్, హోమియో వారిని రెగ్యులరైజ్ చేయడం జరిగింది. అదేరకంగా యునానిలో SC,ST అభ్యర్థులను మాత్రమే రెగ్యులరైజ్ చేశారు. OC, BC అభ్యర్థులను consideration లోకి తీసుకోలేదు. 2012 లో వచ్చిన 254 జీవోలో యునాని డాక్టర్లని over look చేయటం జరిగింది. అక్కడ వివక్ష చూపటం జరిగింది. వాళ్లని రెగ్యులరైజ్ చేయటంలో అప్పటి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించలేదు. ఆనాటి నుండి ఈనాటి వరకు 8 సంవత్సరాలుగా యునాని డాక్టర్లుగా పనిచేస్తున్న వారు ఆయుష్ డిపార్ట్‌మెంట్‌కు, హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు రిప్రెజెంటేషన్లు ఇచ్చారు. “మా పోస్టులను కూడా రెగ్యులరైజ్ చేయండి, మెరిట్ బేసిస్‌లో, రోస్టర్ ప్రకారం డిపార్ట్‌మెంట్ ప్రొసీజర్‌లో అపాయింట్ అయి వున్నాం, మేము సర్వీసులు చేస్తున్నాం తక్కువ వేతనాలతో గడుపుతున్నాం, మా సర్వీస్‌ను కూడా మీరు రెగ్యులరైజ్ చేయండని” వారు రిప్రెజెంట్ చేయగా అందుకు ఆయుష్ డిపార్ట్‌మెంట్ వారు కూడా సుముఖత చూపెట్టారు. హెల్త్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరిగారు కూడా ఆ విషయాన్ని File No. RT.173 A/1 HRI ద్వారా ఫైనాన్స్ డిపార్ట్‌మెంటుకు పంపించడం జరిగింది. వీరిని రెగ్యులరైజ్ చేసే విషయంలో ఇప్పుడు కొత్తగా ఏవైతే ఖాళీలు ఉన్నాయో ఆ ఖాళీలను Public Service Commission ద్వారా నియమిస్తామంటే మరలా ఈ ప్రభుత్వం కూడా యునాని డాక్టర్ల విషయంలో అన్యాయం చేస్తున్నట్టు అవుతుంది అధ్యక్షా. కాబట్టి వారిపై వివక్ష చూపించకుండా వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను. ఇన్ని సంవత్సరాలుగా పనిచేసున్న వారి వయస్సు కూడా అయిపోతోంది. వారిని రెగ్యులరైజ్ చేసే ఫైల్ ఏదైతే ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో వుందో, కాంట్రాక్ట్ బేసిస్‌లో వున్న వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో సానుభూతితో ఆలోచిస్తున్న ఈ తరుణంలో Public Service Commission ద్వారా భర్తీచేస్తామనేది అన్యాయం అవుతుంది. కాబట్టి వారిని రెగ్యులరైజ్ చేసే విషయంలో మానవతా దృక్పథంతో మంత్రిగారు అలోచించి, ఏదైతే ఫైల్ ఫైనాన్స్‌లో పెండింగ్ వుందో దానిని అప్రూవ్ చేయించి కాంగ్రెస్ గవర్నమెంట్‌లో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, అప్పుడు వెయిటేజ్ ఇచ్చి ఏడుగురిని రెగ్యులరైజ్ చేశారు. మిగతావారు Administrative tribunal కు వెళ్లారు. అక్కడ వాదనల తర్వాత దీంట్లో sc,st బ్యాక్‌లాగ్ ప్రకారం మరో 9 మందికి ఇచ్చి, మిగిలిన పోస్టులన్నీ APPSC ద్వారా భర్తీచేయాలని అప్పటి ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. మనకు రాష్ట్ర విభజన తరువాత మిగిలిన ప్రాసెస్‌కు ఆలస్యం అయింది. 161 ఖాళీలను నియమించే అంశం ప్రభుత్వ considerationలో వుంది. షరీఫ్‌గారు చెప్పింది తప్పకుండా చేస్తాం.

గౌరవసభ్యులందరికీ ఒక విన్నపం. హెల్త్ విషయమై ఈ నెల 22వ తేదీన ఇక్కడ కమిటీ హాల్‌లో మధ్యాహ్నం 2.00 గంటలకు కూర్చొని అందరం కలిసి మాట్లాడుకుందామని సభ్యులకు మనవిచేస్తున్నాను. మీరందరూ సీనియర్ సభ్యులు. మీ యొక్క సూచనలు, సలహాలను తీసుకుని ఏవిధంగా చేయాలో మాట్లాడుకుందామని తెలియచేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, tea-break for 15 minutes.

(Then the House adjourned at 11.06 am)

ఉ.11.40

**(AFTER TEA BREAK,THE HOUSE REASSEMBLED AT 11- 46 A.M.)**
**(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

MR. CHAIRMAN: Now, Special Mention.

## 2.స్పెషల్ మెన్షన్:

డాక్టర్ ఎం. గేయానంద్ (పట్టభద్రుల నియోజకవర్గం–కడప, అనంతపురం, కర్నూలు): అధ్యక్షా, మన రాష్ట్రంలో గత 100 సంవత్సరాలుగా రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటుకు అనుబంధంగా దస్తావేజులు వ్రాసే లేఖకులు అది ఒక వృత్తిగా కుటుంబాల తరబడి వంశపారంపర్యంగా చేస్తున్నారు సార్ . కానీ, ఈ మధ్య కాలంలో ప్రభుత్వం తీసుకున్న ఒక నిర్ణయం వల్ల వేలాది మంది కుటుంబాలు ఉపాధి అనేది ప్రశ్నార్థకం అవుతుంది. ఏమిటంటే, ఈ మొత్తం Department లో ఇందుకు ముందు వీళ్ళు చేస్తున్న work ను Stamps and Registration Department లో ఒక రకమైన ప్రైవేటీకరణ చేయడం వల్ల ఇప్పుడు వీళ్ల ఉపాధి అనేది ఒక కష్టం అవుతుది. నిజానికి TCS అనే సంస్థకు ఈ front line system అనేది వాళ్లు ఇచ్చి ఒక Document ను Registration చేయడానికి వెయ్యి రూపాయలు ప్రభుత్వం ఇస్తోంది. వాళ్లకి ఆ విధంగా ఇవ్వాలని చెప్పి ఒక పెద్దాయన ప్రతిపాదన చేశారు. ఈ రకంగా ఈ శాఖను ప్రైవేటీకరణ చేయడం వల్ల ప్రభుత్వం మీద రూ. 150 కోట్లు పైన భారం పడుతుంది. వాళ్లు ఏమి అంటున్నారంటే మాకు మేము చేస్తున్నాము కదా ఒక వేళ మీరు అది చేయాలనుకుంటే అది పెట్టండి కానీ మాకు కూడా మేము లేఖకులుగా దస్తావేజులు రాసుకోవడానికి మాకు అవకాశం ఇవ్వండి. లేదంటే ఆ TCS లోనే మాకు ఏదో ఒక రకంగా ఉపాధి చూపించండి అని చెప్పి వారు అడుగుతున్నారు. ఇది చాలా న్యాయమైన కోరిక కాబట్టి వీళ్ల ఉపాధి దెబ్బ తినకుండా ఏవిధంగా వీళ్లను కూడా దీనితో అనుసంధానం చేసుకోవాలనేది ప్రభుత్వం ఆలోచించాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

Now, I will take-up Item No.II. All the papers listed in the Agenda are deemed to have been laid on the Table of the House.

**<u>3.PAPERS LAID ON THE TABLE</u>**:

1) A copy of the 36th and 37th Annual Reports of the Andhra Pradesh State Civil Supplies Corporation Limited, for the Years, 2010-2011 and 2011-12, as required under Section 619-A of the Companies Act, 156.

Now, I will take up Item No.III. Short Discussion on Health and Medical.

11.50am

## 4.ఆరోగ్యం మరియు వైద్యం – ప్రభుత్వ విధానం పై లఘు చర్చ :

MR. CHAIRMAN: Now, Short Discussion on Health and Medical.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, ఆరోగ్యం, వైద్యం అనే అంశంపై ప్రభుత్వ విధానం మీద చర్చించడానికి అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అట్లాగే, మంత్రిగారికి నా అభినందనలు. ఎందుకంటే ఆయన ప్రభుత్వ ఆసుపత్రిలో మేజర్ సర్జరీని చేయించుకున్నారు. సాధారణంగా మోకాలు ఆపరేషన్లు ఎక్కడంటే అక్కడ చేయించుకోరు. ఎందుకంటే, ఇన్ఫెక్షన్ సమస్య ఉంటుంది. అయినా కూడా, వారు ప్రజలకు ఒకరకమైన సంకేతం ఇవ్వడానికి ఆ విధంగా చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కూడా ఈ విధమైన సాంకేతికత గల ప్రొసీజర్స్‌ను చేయవచ్చు అనే సంకేతం ఇవ్వడానికి తోడ్పడింది. అందుకు నేను అభినందిస్తున్నాను. ఒకప్పుడు ఎమ్ఎల్ఏలు, ఎమ్‌పిలు మినిస్టర్లు ప్రభుత్వాసుపత్రులలోనే ఆపరేషన్లు చేయించుకునేవారు. కానీ, ఈ రోజున మంత్రిగారు ఆపరేషన్ చేయించుకున్నారంటే అభినందించే పరిస్థితి వచ్చింది. అయినప్పటికీ, ఒక రకంగా ప్రభుత్వాసుపత్రులకు ఒకనాటి వైభవం తీసుకురావాలనే ఉద్దేశం అందులో కనిపిస్తున్నది. మూడు నాలుగు దశాబ్దాల క్రితం ప్రభుత్వాసుపత్రులు ఒక dominant position లో ఉండేవి. ఆ విధంగా మళ్లీ తీసుకువచ్చేందుకు ఇటువంటి చర్యలు దోహదపడతాయని నేను భావిస్తున్నాను. అట్లాగే, కొన్ని diagnostics కు సంబంధించి కొన్ని initiatives కూడా వారు చేశారు. హాస్పిటల్స్‌లో పనిచేసే వర్కర్స్ యొక్క వెల్ఫేర్ వంటి వాటి గురించి కూడా మేము ఆలోచిస్తాము. నేనొక సారి వెళ్లినప్పుడు సర్వీస్ డెలివరీ గురించి ఆలోచిస్తామని మంత్రిగారు అన్నారు. Diagnostics ను Medal అనే సంస్థకు ఇవ్వడం జరిగింది. సర్వీసెస్ మెరుగుపడేసరికి చాలామంది O.P. కి రావడాన్ని కూడా నేను గమనించాను. అలాగే శానిటేషన్ కూడా కొంచెం మెరుగు పడడం జరిగింది. మొదట్లో శానిటేషన్ మీద దృష్టిపెడతామని కూడా మంత్రిగారు చెప్పారు. అలాగే, ఎక్విప్‌మెంట్స్, పరికరాలు ఏవైతే ఉన్నాయో, వాటి నిర్వహణపై కొంత శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆ విషయంపై కొంత సీరియస్‌నెస్ ఉందనేది నాకర్థమయింది.

అధ్యక్షా, మరోవైపు ఈ సభలో ప్రభుత్వ విధానంపై చర్చ చేద్దామని అన్నారు. అసలు ప్రభుత్వానికి ఒక విధానమంటూ ఉందా అని నేను ప్రశ్నిస్తున్నాను. వైద్య ఆరోగ్య శాఖలో ఒక డాక్యుమెంట్‌గా ఇది 'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలసీ' అనే సమగ్రమైన పాలసీ ఉందా? లేదు సార్. Piecemeal గా చెప్పవచ్చు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం ఇచ్చే నివేదికలు, అవీ చూపించవచ్చు. అసలు ఈ అంశం మీద ఒక పాలసీ ఏమైనా ఉందా? ఉదాహరణకు National Health Policy ఉంది. దానిని పార్లమెంట్ ఆమోదించింది. ఈ మధ్య బిజెపి ప్రభుత్వం వచ్చినప్పుడు వారు కూడా ఒక పాలసీని తీసుకువచ్చారు. కానీ, రాష్ట్రాలలో అందునా ఆంధ్రప్రదేశ్‌లో అటువంటి పాలసీ ఏమైనా ఉందా అనే విషయాన్ని తెలియచేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను సార్. నేను ఈ విషయం ఎందుకు అడుగుతున్నానంటే , నిజానికి ప్రజల ఆరోగ్యం ఎవరి బాధ్యత? అది రాష్ట్రప్రభుత్వాల బాధ్యత. అది concurrent list లో ఉంది. కేంద్రాన్ని అడిగితే, అది రాష్ట్రప్రభుత్వాల బాధ్యత అని చెబుతుంది. మేము directions ఇస్తాము కానీ, రాష్ట్రాలదే బాధ్యత అని కేంద్రం చెబుతుంది. అటువంటి పరిస్థితులలో ఆరోగ్యానికి ఒక సమగ్రమైన పాలసీ అనేది తయారుచేసే అవసరం గతంలో కంటే ఇప్పుడు చాలా ఉన్నది. కాబట్టి, దాని గురించి మనమందరం ఆలోచించాలి.

మన రాష్ట్రంలో MMR, IMR రేటు చాలా దారుణంగా ఉంటోంది. చంటిబిడ్డలు, కాన్పుకు వస్తున్న తల్లులు ఎంతో మంది చనిపోతున్నారు. రాష్ట్రంలో చాలా విషాదకరమైన పరిస్థితి ఉంది సార్. మన రాష్ట్రంలో ఉన్న లెక్కలు దక్షిణభారతదేశంలోనే చాలా worst indicators. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల కంటే మనం ఏమీ బాగాలేము. ప్రభుత్వ సర్వీసుల నాణ్యతకు MMR, IMR లు ఒక సంకేతం లాంటివి. Proper Maternity facilities ఉన్నాయంటే, అంటే కాన్పుకు ఒక స్త్రీ వస్తే, ఆమెకు సరైన వైద్యం అందించి పంపించాలంటే అందుకు కొంత సిస్టమ్ ఉండాలి, అందుకు కొన్ని టీమ్స్ పనిచేయాలి, అందుకు కొన్ని వనరులు అవసరం అవుతాయి. అంతే తప్ప ఏదో ఒక ఆసుపత్రి పెట్టినంత మాత్రాన సరిపోదు. కాబట్టి, అదొక ఇండికేటర్. ఆంధ్రప్రదేశ్‌లో ఇవేమీ గర్వపడేట్లు లేవు సార్. మాతా, శిశు సేవలు ఏ విధంగా ఉన్నాయనేదానిపై రెండేళ్ల క్రితం ఒక సర్వే చేస్తే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా కర్నూలు వరస్ట్‌గా ఉన్నది అని తేలింది. కర్నూలు ఒకప్పుడు రాజధానిగా ఉండేది. తరువాత మారిపోయింది. సరే, తల్లీ, బిడ్డలను రక్షించే సర్వీసులు అక్కడ లేవు. ఈ IMR, MMR ఏ విధంగా అభివృద్ధి చేయాలి? ఈ మూడేళ్ల కాల ప్రమాణంలో ప్రభుత్వం ఏం చేస్తుంది అనేది నా అనుమానం. తిరుపతిలో ఒక మెటర్నిటీ ఆసుపత్రి ఉంది. అక్కడ కొన్ని మంచి సేవలు వస్తున్నాయి. ప్రతి జిల్లా కేంద్రంలో కూడా Child and Maternity Complex ను ఒకదానిని నిర్మిస్తామనే మేజర్ ప్రపోజల్‌ను ప్రభుత్వం తెస్తుందా? అది కూడా నా దృష్టిలో inadequate. లేదా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కాలపరిమితి పెట్టుకుని ఈ సమయంలోగా ఒక గైనకాలజిస్టును తప్పనిసరిగా ఉండేట్లు మేము చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తుందా? లేదా, జిల్లాల్లో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న చోట్ల 3,4 టౌన్స్‌లో ఒక ఎముకల డాక్టరు ఉండేలా చూస్తామని, అక్కడివాళ్లకు అవసరమైన ఒక ట్రామా సెంటరును బిల్డప్ చేస్తామని చెప్పగలదా? నిజానికి ట్రామా సెంటర్లు పెట్టేందుకు నిధులు మంజూరైనప్పుడు, వాటిని కట్టించారు. కానీ, ఈ రోజున వాటిని పట్టించుకునే దిక్కు లేదు. అక్కడ ఉన్నటువంటి ఆపరేషన్ థియేటర్‌కు సంబంధించిన పరికరాలన్నీ కూడా తుప్పుపట్టిన పరిస్థితిని కూడా మనం చూశాము. ఇదేదో రెండేళ్లలో జరిగిందని నేను చెప్పను. గత 15, 20 సంవత్సరాలుగా మనం చూపిన నిర్లక్ష్యం ఏదైతే ఉన్నదో, మనం ఎటువంటి విధానాలను ప్రమోట్ చేశామో వాటి ఫలితమే ఇది.

శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో పదే పదే కిడ్నీ జబ్బులు వస్తున్నాయని పేపర్లో వస్తున్నది. కానీ, అక్కడ కిడ్నీ జబ్బులు రావడానికి కారణం ఇది అని ఇంతవరకూ ప్రభుత్వం ఏదైనా ఒక స్పష్టమైన నిర్ధారణకు రాగలిగిందా? ఎందుకని ఈ విధంగా మనం చేయలేకపోతున్నాము? ఇటువంటి చిన్న పనులు కూడా చేయలేకపోతున్నాము. నిజానికి అధ్యక్షా, డెంగ్యూ జ్వరంతో ఎవరూ చనిపోవలసిన అవసరం లేదు. అదొక సింపుల్ జ్వరం. ఒక పారాసెటమాల్ టాబ్లెట్ వేసుకుని రెస్ట్‌గా ఉంటే సరిపోతుంది. వెయ్యిమందిలో ఏ ఒకరికో, ఇద్దరికో ప్లేట్‌లెట్ కౌంట్ పడిపోతే, ఏదైనా సీరియస్ అయితే ఎమర్జెన్సీ కేర్ అవసరమైనప్పుడు అది ప్రొవైడ్ చేస్తే చాలు. దానివల్ల ఎవ్వరూ చనిపోవలసిన అవసరమే రాదు. కానీ, ఈ మధ్యకాలంలో ఎంతోమంది చనిపోతున్నారు. ఈ మధ్యన నేను మదనపల్లి వెళ్లి వచ్చాను. ఆంధ్రప్రదేశ్‌లో డెంగ్యూ జ్వరం ఎక్కడుంది అని అడిగితే మదనపల్లి అని చెబుతున్నారు. ఎందుకంటే, నీళ్లు లేవు కాబట్టి అక్కడ డెంగ్యూ ఎక్కువ ఉంది. వైద్యం లేక చిన్న చిన్న బిడ్డలు రాలిపోతున్నారు. వాళ్లు నిజానికి చనిపోవలసిన అవసరం లేదు. ఎందుకు చనిపోతున్నారంటే, మన వైద్య ఆరోగ్య వ్యవస్థలో గ్యాప్స్ ఉన్నాయి.

మ.12.00

ఆ గ్యాప్స్‌ను పూరించడం కోసం వాటిని గుర్తించి ఏవిధంగా చేయాలనే శ్రద్ధ ఇంతవరకూ ప్రభుత్వానికి లేదు కాబట్టి ఆ రకమైన పరిస్థితి వచ్చిందని నేను చెబుతున్నాను. ఆరోగ్యరంగానికి 2016-17 బడ్జెట్‌లో రూ.6,103.76 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ బడ్జెట్ సరిపోతుందా సార్? గ్యాప్స్‌ను పూరించాలంటే నిధులుండాలి. అది కూడా ఒక మేజర్ ఇస్యూ. అది ఒక్కటే అని చెప్పను. National Health Policy మనకు ఏమి చెబుతుందంటే, బడ్జెట్‌లో 10 శాతాన్ని ఆరోగ్య రంగం కోసం కేటాయించాలని చెబుతోంది. దానిప్రకారం, మన ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో దాదాపు 13 వేల కోట్ల బడ్జెట్‌ను ఆరోగ్యరంగానికి కేటాయించి ఉండాలి. కానీ, రూ. 6,103.76 కోట్లు మాత్రమే ఇచ్చారంటే, సగానికి సగం బడ్జెట్‌ను ఆరోగ్యరంగానికి కేటాయించారు. డబ్బులు ఇస్తేనే మెరుగవుతుందా అంటే అదేమీ చెప్పను. ఎందుకంటే, రెండు, మూడు సంవత్సరాల ముందు National Rural Health Mission సంస్థ ఇచ్చిన నిధుల్లో రూ. 100 కోట్లు లేదా రూ. 200 కోట్లు ఖర్చుచేయలేక వీరు వెనకకు పంపించారు. ఇచ్చిన నిధులను కూడా ఖర్చుచేయలేనంతగా ఈ శాఖ ఉంది. కానీ, ప్రభుత్వం చేయవలసిన బాధ్యత ఆ రకమైన నిధులను కేటాయించాలి కదా? ఆ రకమైన నిధుల కేటాయింపులు ఈ బడ్జెట్‌లో లేవు. దీనిని నేను ఎందుకు చెబుతున్నానంటే, ప్రతి అంశానికి నిధులతో సంబంధం ఉంటుంది.

అధ్యక్షా, ఒక Human Resource Policy ఏదైనా ఒకటి ప్రభుత్వానికి ఉన్నదా? వైద్యరంగంలో వైద్యుడు అనేవాడు natural leader of the system. అటువంటి డాక్టర్ల పోస్టులను భర్తీచేసి గ్యాప్‌లను ఫిలప్ చేయమని అంటే, గత రెండు సంవత్సరాలుగా మంత్రిగారు చేస్తాం, చేస్తాం అని నాకు చెబుతున్నారు. వారు ఆ ప్రయత్నం చేస్తున్నట్లుగా ఉంది. డాక్టర్లను కాంట్రాక్టు పద్ధతిలో ఎందుకు నియమించాలి? ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఫుల్‌టైమ్ బేసిస్‌పై వారిని ఎందుకు నియమించకూడదు? జిల్లాల్లో మీరే భర్తీచేసుకోండని కలెక్టర్లకు మొన్ననే చెప్పారు. ఆ ప్రాసెస్ కూడా అంత సరిగా నడవలేదు. ఎందుకంటే, కొంతమంది సరిగా రాలేదు, వచ్చినా వారిని సరిగా ఉపయోగించుకోలేదు. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసే డాక్టర్లకు జీతాలు నెలలకొద్దీ ఇవ్వడం లేదు. సంబంధిత డిపార్టుమెంటు ఏమి చేస్తుంది? ఇవన్నీ మంత్రిగారు చూస్తారా? ఆయనకు జీతం వచ్చిందా, ఈయనకు జీతం వచ్చిందా అని చూడడం మంత్రిగారి పనేనా? ఆ శాఖలో మిగిలిన వారంతా ఏమి చేస్తున్నారు? ఈ శాఖ ఎందుకు ఉంది? ఆ శాఖలో ఉన్న చిన్న, చితకా సమస్యలను కూడా పరిష్కరించలేని డిపార్టుమెంటు వల్ల ఏమి ఉపయోగం ఉంది?

అధ్యక్షా, "ఐ.ఎ.ఎస్. అధికారులు, ఉన్నతాధికారులుగా ఉన్న వారంతా కనీసం 15 రోజులకు ఒకసారైనా క్షేత్రస్థాయికి వెళ్లి అక్కడ ఏమి జరుగుతుందో" చూడాలని ముఖ్యమంత్రిగారు ఐదారు నెలల ముందు అన్నారు. నేను అనేకసార్లు మా జిల్లాకు రండి, మా జిల్లాకు రండి, వచ్చి రెవ్యూ చేయండి అని చెబితే మా జిల్లాకు వచ్చినవారు ఎవరూ లేరు. ఎప్పుడో మూడు, నాలుగు సంవత్సరాలకు ముందు రమేష్ గారు ఒక్కరే వచ్చారు. ఆయన వచ్చి ఏదో కొంత సీరియస్‌గానే రెవ్యూచేసే ప్రయత్నం చేయడం జరిగింది. ఆ తర్వాత ఒక్కరు కూడా జిల్లాలకు రాలేదు. క్షేత్రస్థాయికి ఉన్నతాధికారులు రాకుండా అక్కడున్న పరిస్థితి గురించి వారికి ఎలా అర్థమవుతుంది? క్షేత్రస్థాయిలో ఉన్న ఆసుపత్రులు ఎలా ఉన్నాయనేది ఎలా తెలుస్తుంది? Actual field realities ను డీల్ చేయడానికి వీరికి ఎలా సాధ్యమవుతుంది? మంత్రిగారికి నా విజ్ఞప్తి ఏమిటంటే, వారు ఉన్నతాధికారులను క్షేత్రస్థాయికి పంపించాలి. వైద్యరంగంలో క్షేత్రస్థాయిలో చూడడమనేది చాలా

ముఖ్యమైన అంశం. ఏదో అలా వెళ్లి ఇన్‌స్పెక్షన్ చేసే పద్ధతిలో కాదు. ఉన్న గ్యాప్స్‌ను ఎలా ఫిలప్ చేయాలనే దానిని దృష్టిలో ఉంచుకుని వారు క్షేత్రస్థాయికి వెళ్లాలి. అందుబాటులో ఉన్న పరిస్థితులలోనే ఏవిధంగా వాటిని అడ్రస్ చేయాలనేది వారు చేయాలి. మంత్రిగారు ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ రకంగా వారు చొరవ తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను.

అధ్యక్షా, నేడున్న పరిస్థితులలో అనంతపురంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి మీరు వచ్చి చూడండి. ఆ ఆసుపత్రి వేలాదిమంది రోగులతో కిక్కిరిసిపోయి ఉంటుంది. కర్నూలు ఆసుపత్రికి వెళ్లండి. వేలాదిమంది రోగులతో కర్నూలు ఆసుపత్రి కూడా కిక్కిరిసిపోయి ఉంటుంది. పేద రోగులకు మరొక ఆప్షన్ లేక ఎక్కడెక్కడినుంచో వచ్చి కిందా, మీద పడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తారు. ఎందుకంటే, ప్రయివేటు ఆసుపత్రులకు పోయే శక్తి వారికి లేదు. వారిముందు ఉన్న ఆప్షన్లు ఏమిటంటే, వ్యాధితో చనిపోవాలి, లేకపోతే సఫర్ కావాలి, లేకపోతే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలి. వారు సఫర్ కాలేరు కాబట్టి ఏదో ప్రభుత్వ ఆసుపత్రికి వెళతారు. ఇప్పుడు ఆసుపత్రిలో service delivery బాగాలేని మాట వాస్తవమే కానీ, దీనికి ప్రత్యామ్నాయం ప్రభుత్వం ఏమి చేస్తోంది? చాలా long term implications ఉండే పద్ధతిలోకి ప్రభుత్వం పోతోంది. ప్రతీ విషయంలోనూ Public Private Partnership అంటే, వైద్యరంగంలో అది కుదరదు. ఎందుకని ఇంగ్లాండులో ఉంటున్న సిస్టమ్‌ను ఇక్కడ వైద్యరంగంలో మీరు అడాప్ట్ చేసుకోరు? National Health System ఎలా ఉందో ఆరకంగా ఇక్కడ ఎందుకు అడాప్ట్ చేయరు? ఎందుకని సంక్షేమ దృక్పథంతో ఆసుపత్రులను చూస్తారు? ఇక్కడ private players ఎవరూ అవసరం లేదు, private players ఎవరైనా ఉంటే, వారిని బయట చూసుకోమని చెప్పండి, ఎందుకంటే, బయట చాలా స్పేస్ ఉంది. "అటువంటి వారు ఎవరూ ఇక్కడ అవసరం లేదు, ఆ సర్వీసులను మేమే ఇస్తాము, మా ప్రజలకు మేమే గౌరవప్రదమైన వైద్యసేవలు అందిస్తాము, పౌరులుగా వారి హక్కులను కాపాడతాము" అని ఎందుకని ప్రభుత్వం ఒక స్టాండ్‌ను తీసుకోదు?

మొన్న అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేసే పరికరాలన్నీ చెడిపోయాయి. అలాగే చేస్తున్నారు, ఎ.సి.లు కూడా సరిగా పనిచేయవు. మీరు ఎవరిని శిక్షించారు? ఎందుకు చేయలేదు? డయాలసిస్ కోసం ఒక రోగి వచ్చారంటేనే, చాలా ideal conditions లో అది చేయాలి. ఆ విధంగా లేదంటే, ఎవరు మానీటరింగ్ చేస్తారు? ఆ డ్యామేజికి ఎవరు బాధ్యతను తీసుకుంటారు? ఈ ప్రశ్నలకు వారు సమాధానం చెప్పాలి సార్.

ఐ.సి.యు. నిర్వహణ కూడా కొంత ప్రయివేటు పార్టిసిపేషన్‌తో చేస్తామని కూడా వస్తోంది. దానిపై మంత్రిగారు చెప్పాలి. నిజానికి, ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు ఎఫెక్టివ్‌గా పనిచేయాలంటే నర్సు దగ్గర నుంచి వార్డు బాయ్ వరకూ ఒక టీమ్‌గా ఏర్పడి పనిచేస్తూ, పరికరాలన్నీ ఉంటేనే ఐ.సి.యు.లు బాగా పనిచేస్తాయి. ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో ఉన్న రోగి పరిస్థితి ఎలా ఉంటుందంటే, ఆ రోగి ఏమీ చెప్పలేడు. ఆ రోగికి ఏ వ్యాధి ఉన్నదో డాక్టరు కనుక్కుని వైద్యం చేయాలి. ఆ రోగికి తప్పుడు వైద్యం చేసినా ఎవరూ ఏమీ కనుక్కోలేరు. కాబట్టి ఇటువంటి పరిస్థితుల్లో డయాలసిస్ యూనిట్‌లో ఏమి జరిగిందో నేను చెప్పాను. ఐ.సి.యు.లను భవిష్యత్తులో ప్రయివేటు వారికి ఇస్తారో, లేదో తెలియదు, పత్రికలలో వస్తోంది. వారు వచ్చినపుడు సరైన మానిటరింగ్ లేకుండా ఉంటే, దానికి జరగబోయే నష్టాన్ని ఎవరు భరిస్తారు సార్?

వాస్తవానికి సర్వీస్‌ను ఇంప్రూవ్ చేయడంలో "ల్యాప్" వంటి సంస్థలను తీసుకురావడం అనేది ఒక ఇన్నోవేషనే, నేను కాదనను. కానీ, మీరు క్షేత్రస్థాయిలో అవసరానికి తగినట్లు అయినా దానిని చేస్తున్నారా? ఉదాహరణకు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో maternal health ప్రధానమైనది. ఆ తర్వాత అక్కడ ante natel clinics నిర్వహించి చేయవలసిన పరీక్షలను వారానికి ఒకరోజు చేస్తారు. కానీ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో వారికి అవసరమైన పరీక్షలు ఈ మెడాల్ సంస్థ ద్వారా చేయిస్తున్నారా అంటే చేయించడం లేదు. ఎందుకు చేయించడం లేదు? కారణం ఏమిటి? అంటే, నిజంగా మీరు ఏదైతే maternal and paediatric health గురించి ఆలోచించి వాటిని improve చేయాలనుకుంటున్నారో ఎందుకని మెడాల్ సంస్థ ద్వారా చేయడం లేదు? మెడాల్ సంస్థ యొక్క introduction లో చాలా reservations ఉన్నాయి. కానీ, మీ సిస్టమ్‌నే మీరు ఎందుకు ఎఫెక్టివ్‌గా పనిచేయించరు? ఇటువంటి అంశాలు చాలా ఉన్నాయి.

అధ్యక్షా, వైద్య, ఆరోగ్యరంగాల్లో ఇప్పటికే ప్రయివేటీకరణ వచ్చేసింది. మెడికల్ కళాశాలల్లో వచ్చేసింది, వైద్యంలో కూడా వచ్చేసింది. మనం ఎవరు వెళ్లి వైద్యం చేయించుకోవాలనుకున్నా, ఎక్కడికో వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాకుండా ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకోవలసిన పరిస్థితి నేడు మనకు దాపురించింది.

అధ్యక్షా, చిత్తూరులో అపోలో సంస్థకు ఎందుకు ఇచ్చారు? అనంతపురంలో కూడా ఏదో ఇస్తారనే మాట వస్తోంది. ఎందుకు ఇవ్వాలి? ఒక మెడికల్ కళాశాలను మనం ప్రాపర్‌గా తెచ్చుకుని నిర్వహించడానికి ప్రభుత్వానికి చేతకాకుండా ఉంటే, మేమే చేస్తాం అనే ఛాలెంజ్‌ను ప్రభుత్వం ఎందుకు తీసుకోదు? చాలా అంశాలున్నాయి. మేము చెప్పినపుడు మంత్రిగారు వినలేదు. రూరల్ సర్వీసుల విషయంలో కొన్ని సమస్యలున్నాయి, ఎమ్.బి.బి.యస్. వాళ్లను పిలిచి మాట్లాడమని నేను ఆయనతో గొడవపడ్డాను. చిట్టచివరకు, ప్రభుత్వం వెనుకకు వెళ్లిపోయింది. ముందుకు వెళ్లి మేము ఇవన్నీ చేస్తామని చెప్పి మళ్లీ వెనుకకు వెళ్లే పరిస్థితి ఎందుకు వచ్చింది?

మ.12.10

హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీలను ఇన్నిరోజులూ భర్తీచేయకుండా ఎందుకున్నారు. దాంట్లో ఉండేవాళ్ళందరూ దీనిని బాగుచేయాలనే పద్ధతిలో సరిగ్గా నడిపితే వాటిని సరిగ్గా నడిపితే అవి తప్పకుండా ఉపయోగపడతాయి. రెండేళ్ళయినా కూడా దానిని పట్టించుకునే పరిస్థితిలేదు. వైద్య, ఆరోగ్యం గురించి మాకు సలహాలు ఇవ్వండని మీరు రెండు కమిటీలు వేసినట్లు గుర్తుంది. ఆ కమిటీలు ఏమయ్యాయి. వాళ్ళు ఏ నివేదిక ఇచ్చారు. దానిని మీరు ఏమాత్రం అమలుచేశారు. మేం శాసనపరిషత్తు సభ్యులమైనా, నివేదిక గురించి చెప్పడమనేది లేదు. అన్నీ మేము దినపత్రికలలో చూడడమే. ఎందుకు చెప్పరు. ఆ నివేదికలు మాకు కూడా ఇస్తే బాగుండేది.

తమిళనాడు ఒక మోడల్ రాష్ట్రంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం నుండి నాయకులు, అధికారులు తమిళనాడు, శ్రీలంకకు వెళ్ళి పరిశీలించి ఏ విధంగా చెయ్యాలనేదానిమీద దృష్టి పెడుతున్నారు. మన రాష్ట్రంలో కూడా అందర్నీ ఇన్‌వాల్వ్ చేసి ప్రభుత్వ వైద్య, ఆరోగ్య వ్యవస్థను మనం రక్షించుకోవాలి. అలాగే దీనిని ఏ విధంగా బలోపేతం చెయ్యాలేది కూడా చూడాల్సిన అవసరముంది.

ఇంతకుముందు నేను హ్యూమన్ రిసోర్సెస్‌కు సంబంధించిన అంశాలు చెప్పాను. ఈరోజు కింది స్థాయిలో అత్యంత ఎక్కువ బరువు మోస్తున్నవాళ్ళు ఆశావర్కర్లే. వాళ్ళకి నాలుగైదు వందలుకానీ, మహా అయితే ఒక పదిహేను వందలవరకూ వస్తూ ఉంటుంది. వాళ్ళకి సరైన వేతనాలు ఇవ్వకుండా అన్నిపనులూ చేయించుకుంటున్నారు. వాళ్ళను అసలు పట్టించుకోవడంలేదు. ఈ విషయంలో డిపార్టుమెంట్ మీద చాలా తీవ్రమైన అభిశంసన చేస్తున్నాను. రాజ్యాంగం ఈ దేశంలో ఇచ్చిన హక్కు ఏమిటంటే పౌరులతో వాళ్ళకు ప్రాతినిధ్యం చేసుకునే హక్కు ఉంది. ఎవరైనా సరే తమ సమస్య గురించి ఒక పబ్లిక్ అథారిటీ దృష్టికి తీసుకువచ్చి, దీనిని ఏం చేస్తారని నిలదీసినా పట్టించుకోవడంలేదు. ఎందుకంత తీవ్రమైన నిర్లక్ష్యం. పట్టించుకోరా? వాళ్ళందరూ మనుష్యులుకారా, వాళ్ళగురించి ఆలోచించరా? వారికోసం మీరేమైనా చెయ్యండి. Why you are not accepting their representation? Or why you are putting your head into their representation? అది చెయ్యాలి కదా. ఇది అవుతుందనీ, ఇది కాదనీ చెప్పాలికదా? నిజానికి ఆశావర్కర్లే బరువుమోస్తున్నారు. వాళ్ళ సమస్యలు పట్టించుకోవడంలేదు. వాళ్ళకి రెండు, మూడు సంవత్సరాలుగా యూనిఫాం అలవెన్స్ కూడా ఇవ్వడంలేదు. వారికి వచ్చే జీతం రూ.1500, రూ.2000. అయినా వాళ్ళు యూనిఫాం వేసుకుని మాత్రం పోవాలి. వాళ్ళనసలు ఎందుకు పట్టించుకోరు? గతంలో104 వంటి హెల్త్ క్లినిక్స్ ఉన్నాయి. వాటినేం చేస్తారు? ఒకప్పుడు అవి గ్రామ గ్రామానికి వెళ్ళి మంచి సర్వీసును అందచేసేవారు. వాళ్ళు వస్తారు, మందులిస్తారని ప్రజలు అక్కడ ఎదురుచూసేవారు. దానినేం చేయదలచుకున్నారు?

హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్‌ను వేస్తామన్నారు. అది మంచి నిర్ణయం. కానీ దానిని వెంటనే చేయండి. బాగా పనిచేసే సూపరింటెండెంట్స్‌ను, మంచి పరిపాలనాధికారులను నియమించండి. అవసరమైతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రివెంటివ్ వర్క్‌కు ఒక టీం, క్లినికల్ వర్క్‌కు ఒకటీంను పెట్టండి. కలగాపులగం చేయద్దు. అటాప్సీలు చేయాల్సివస్తే దానికొక పద్ధతిని అడాప్ట్ చేయండి. అన్నిచోట్లా స్పెషలిస్టులను పెట్టండి. ఇవన్నీ కూడా అందరికీ కనిపించే సమస్యలు. నేను కొత్తగా ఏమీ చెప్పడంలేదు. ఈ మధ్యకాలంలో రికార్డు వర్క్ ఎక్కువైపోయింది. వాళ్ళకు ఊరికే ప్రతిరోజూ ఏదో ఒక నివేదికలు పంపమని చెప్తున్నారు. ప్రతిరోజూ చెప్పాల్సిన అవసరమేం ఉంది. వారంలో ఒకరోజు నివేదికలు తెప్పించుకోండి. ప్రతిరోజూ అవసరమేముంది? దానివల్ల ఏమవుతుంది? ట్యాబులిచ్చారు మంచిదే. మానీటరింగ్‌కు బాగానే ఉంటుంది. కానీ అసలు మానీటరింగ్ చేసే పద్ధతి నాసిరకంగా ఉంది. కింది స్థాయిలో ఊరికే చేసిన పనే చేస్తున్నారు. ఇంతకుముందు అంతో, ఇంతో క్షేత్రస్థాయికి వెళ్ళేవాళ్ళుకూడా మానుకుని నివేదికలు రాయడానికి దిగిపోయారు. నిజానికి ఈ డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్నవాళ్ళలో చాలామంది డీ మోరలైజ్ అయిపోయారు. చాలామంది పని తప్పించుకునే వాళ్ళుగా తయారయ్యారు. నిజంగా పనిచేస్తున్నవాళ్ళు అక్కడున్నా వాళ్ళకు సపోర్టు సిస్టమ్ క్రియేట్ కావడంలేదు. ప్రభుత్వం వాళ్ళని గుర్తించడంలేదు. కాబట్టి ఇలాంటి పరిస్థితుల్లో మొదటిది ఒక హెల్త్ పాలసీని తయారుచెయ్యమని, రెండవది ఎక్కడైతే గ్యాప్స్ ఉన్నాయో వాటిని గుర్తించి ఒక ఆరు నెలల్లో వాటిని ఫిలప్ చేసేవిధంగా చూడాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇకపోతే, మూడవది హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్. దీని గురించి ఎవరూ పట్టించుకోవడంలేదు. జిల్లా స్థాయిలో ఏ విధంగా ఉందో పట్టించుకోవాల్సిన అవసరముంది. వాటిని పటిష్టంచేస్తే

చాలావరకూ సమస్యలు తీరుతాయి. మీరు 22వ తేదీన సమావేశం పెట్టామని చెప్తున్నారు. కాబట్టి మీద్వారా ప్రభుత్వానికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే ఏ నెలకో, రెండు నెలలకో సమావేశాలని కాకుండా అందర్నీ పిలవండి. వీలైతే రాష్ట్రస్థాయిలోకూడా సమావేశాలు నిర్వహించి, ఆ సమావేశాలకు ఎవరొచ్చినా, వాళ్ళేం చెప్తారో వినండి. మీకు చేతనైంది చేస్తామని చెప్పండి. చేతకానిది వదిలేసెయ్యండి. అట్లాగే ప్రభుత్వమనేది ఇప్పటికీ పెద్ద వ్యవస్థగా ఉంది.

రిమ్స్ హాస్పిటల్స్ వచ్చినప్పుడు వాటిని మీరు అటానమస్ చేస్తే అవి నడవవనీ, చెయ్యద్దని చెప్పాం. అయినా చేశారు. ఇప్పుడు వాటి పరిస్థితి ఏమిటి? కడపలో ఉంటున్న రిమ్స్ ఆసుపత్రి ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌గా ఉండాల్సింది. ఆ ఆసుపత్రిలోని డిపార్టుమెంట్‌లలోనే ఎవరూ లేని పరిస్థితి వచ్చింది. వాటిని బలోపేతం చెయ్యడమనేది పెద్ద సమస్యకాదు. మానవవనరులు, అంచనాలు, మెయింటెనెన్స్, ఫండ్స్ వంటి సమస్యలుంటే వాటిని గుర్తించాలి. ఏదైనా హాస్పిటల్ సూపరింటెండెంట్ డబ్బులు ఖర్చు పెట్టాలంటే జిల్లా కలెక్టర్‌గారి దగ్గరకు వెళ్ళాలి. అయిదు, పది, ఇరవైవేలు కూడా వారు ఖర్చుపెట్టుకోలేరా? విశాఖపట్నం కింగ్‌జార్జ్ హాస్పిటల్‌లో లిఫ్టు రిపేర్‌లో ఉంది దానిని బాగుచేయించమని మన శర్మగారు ఎన్నిసార్లు మాట్లాడినా ఇంతవరకూ కాలేదు. లిఫ్ట్ లేకుండా హార్ట్ ఎటాక్ వాళ్ళని ఎలా తీసుకెళ్తారు? మనకే ఆరోగ్యం సమస్యలు వచ్చినప్పుడు అలాంటి సర్వీసెస్‌ను మనం అంగీకరిస్తామా.

మిస్టర్ ఛైర్మన్: గేయానంద్‌గారూ, ఈ ఆసుపత్రులలో మీరు క్షేత్రస్థాయికి వెళ్తారు. సమావేశాలు పెడ్తారు. కనీసం మీకైతే జడ్.పి సమావేశాలకు వెళ్ళడానికి ఛాన్స్ ఉంది. జిల్లా కేంద్రాలలో జనరల్ ఆసుపత్రులు, మండలస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుంటాయి. అక్కడ జరిగేవి తెలిస్తే కనుక జిల్లా పరిషత్తు సమావేశాల్లో వారి దృష్టికి తీసుకురావడానికి మీకు అవకాశముంటుంది.

డా. ఎం.గేయానంద్: అన్ని ఫోరమ్స్‌లోనూ వీటిని వారి దృష్టికి తీసుకువస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్: ఇటీవల జరిగిన జిల్లా పరిషత్తు సమావేశానికి నేను వెళ్ళాను. మండల, జిల్లాస్థాయిలో చర్చించి ఒకవేళ అక్కడ పరిష్కారం కాకపోతే అప్పుడు సభ దృష్టికి తీసుకురావచ్చు.

డా. ఎం.గేయానంద్: జిల్లా పరిషత్తు సమావేశానికి వెళ్తే మీరు అనంతపురం ఆసుపత్రి గురించి పట్టించుకోండి. మా కర్నూలు ఆసుపత్రిగురించి మీరెందుకు పట్టించుకుంటారని అడిగారు. కర్నూలు కూడా నా నియోజకవర్గమే అని నేను చెప్పాను.

మిస్టర్ ఛైర్మన్: తరువాత మీరు మంత్రిగారిని కూడా కలవచ్చు. వన్ టు వన్ సమావేశానికి, గ్రూపు సమావేశానికి వెళ్ళచ్చు. మంత్రిగారితో చర్చించవచ్చు. అక్కడ మంత్రిగారు వివరిస్తారు. డైరెక్షన్ ఇవ్వడానికి వీలుంటుంది, failing which, you can raise on this Floor for final relief and final direction. అది కొంత సామరస్యంగా జరుగుతుంది. వర్కులో ప్రోగ్రెస్ ఉంటుంది.

మ.12.20

డా.ఎం.గేయానంద్ : నేను రెండు అంశాలు చెప్పి ముగిస్తాను సార్. ప్రైవేటు మెడికల్ కాలేజీకి సంబంధించి ఫీజ్ స్ట్రక్చర్‌ని మంత్రిగారు తయారు చేశారు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి విద్యార్థులు గతంలో రెండు, మూడు లక్షల రూపాయలు ఉన్నప్పుడు మెడికల్ కాలేజీలలో చదువుకోడానికి వెళ్లారు. కానీ ఇప్పుడు ఫీజు పది లక్షలు చేయడం వల్ల వాళ్లు కట్టలేక ఆ కాలేజీలలో జాయిన్ కావడం లేదు. ఈ విషయంలో మరొకసారి రెవ్యూ చేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే కొన్ని సెన్సిటీవ్ ఇష్యూస్ ఉంటాయి. వాటి పట్ల ప్రభుత్వం జాగ్రత్తగా ఉండాలి. ఉదాహరణకు పద్మావతి మెడికల్ కాలేజీని తిరుపతిలో ఏర్పాటు చేసిన తరువాత జోనల్ సిస్టమ్ ప్రకారం, రిజర్వేషన్ ప్రకారం సీట్లను ఫిలప్ చేయవలసి ఉంది. ప్రసుత్తం అలా కాక అందరికీ ఓపెన్ కేటగిరీలో చేస్తున్నారు. నిజానికి జోనల్ సిస్టమ్ ఉంటే జోనల్ రిజర్వేషన్ పరంగా, ఉన్న సీట్లన్నింటిలో వంద సీట్లు రాయలసీమకి, నెల్లూరుకి రావాలి. కానీ జోనల్ సిస్టమ్‌ను రద్దు చేయడం వల్ల తక్కువ వచ్చాయి.

డా.కామినేని శ్రీనివాస్ : మీరు మాట్లాడుతున్న విషయంలో డెసిషన్స్ తీసుకోవడం ఎప్పుడో జరిగిపోయింది.

డా.ఎం. గేయానంద్: అంటే, మొన్న కూడా ప్రాసెస్ జరిగింది. ఆ జోనల్ సిస్టమ్‌లో 100 మందికి సీట్లు రావాల్సి ఉంటే, 13 మందికి మాత్రమే సీట్లు వచ్చాయి. అది మాప్రాంతానికి చాలా నష్టం. అలాగే నేను అనంతపురం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గురించి మాట్లాడినప్పుడు, అక్కడి సిబ్బంది దానిమీద కొంత శ్రద్ధ పెడుతున్నారు. కానీ, వాస్తవంగా వారిలో రియలైజేషన్ రావాలి. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అంటే, దానికి సంబంధించి బిల్డింగులో అవో ఇవో తయారు కావాలి. కర్నూలులోని స్విమ్స్ లెవల్‌లో అనంతపురం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ని అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే తిరుపతిలో ఒక ఇష్యూ పెండింగ్ ఉంది. మేము తిరుపతి స్విమ్స్‌కి వెళితే, అక్కడి సిబ్బంది, ఈ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్‌ని ప్రభుత్వానికైనా, లేదా టి.టి.డికైనా అప్పగించమని అన్నారు. అదేవిధంగా అన్ని హాస్పిటల్స్‌ను ఒక ప్రాంతంలోనే కేంద్రీకరించకుండా, వాటిని వికేంద్రీకరించండి. మనకు ఆంధ్రప్రదేశ్‌లో ప్రివెంటీవ్ మెడిసిన్ ఇనిస్టిట్యూట్ లేదు. అది ఎక్కడో ఒక చోట పెట్టాలి. దానిని ఎక్కడ ఏర్పాటు చేస్తారు. తిరుపతిలో మాత్రమే ప్రభుత్వ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ ఉందని, ఇంకెక్కడా లేదని చాలా మంది చెబుతున్నారు. అయితే సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్, ఇ.ఎన్.టి హాస్పిటల్, సైకియాట్రీకి సంబంధించిన హాస్పిటల్స్‌ని అభివృద్ధి చేస్తారా, లేదా కొత్త హాస్పిటల్స్‌ని ఏర్పాటు చేస్తారా అనేది మంత్రిగారు తెలియజేయాలి. క్యాన్సర్ హాస్పిటల్స్ గురించి ఏవో కొన్ని ప్రతిపాదనలు ఉన్నాయి. నేషనల్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ మన రాష్ట్రానికి తెచ్చే అవకాశాలు ఏమైనా ఉన్నాయా? ఆంధ్రప్రదేశ్‌లో సూపర్ స్పెషాలిటీ వైద్యం చేయించుకోవాలంటే హైదరాబాదుకో, బెంగుళూరుకో వెళ్లకుండా, మంచి హాస్పిటల్‌ని నిర్మించుకునే అవకాశం చరిత్ర మనకు ఇచ్చింది. ఆసుపత్రులను వికేంద్రీకరించి ఒక్కో జిల్లాకు ఒక ఇనిస్టిట్యూట్ అన్నట్లుగా పెట్టి, మంచి ఇనిస్టిట్యూట్‌లను నిర్మించడానికి ఈ ప్రభుత్వం పూనుకోవాలి. అందుకోసం మేమందరం కూడా ఒక నిర్మాణాత్మక కృషిలో భాగస్వాములవుతామని చెబుతూ, మీరు నాకిచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదములు తెలుపుతున్నాను.

శ్రీ గౌనివారి శ్రీనివాసులు : అధ్యక్షా, చాలా సంతోషం. ఆరోగ్యమే మహాభాగ్యం. అలాగే మహాత్మాగాంధీ గారు మానవసేవే మాధవ సేవ అన్నారు. అటువంటి వైద్యవిధానంపైన చర్చలో పాల్గొనేటువంటి అవకాశాన్ని కల్పించినందుకు మీకు, అదేవిధంగా గౌరవనీయ రాష్ట్ర వైద్య, ఆరోగ్య

శాఖ మంత్రివర్యులకు, సభ్యులకు నా ధన్యవాదములు. ఇందులో పాల్గొనేప్పుడు ఒక విషయం నాకు గుర్తుకు వస్తుంది. నాకు సుమారు పదకొండు సంవత్సరాల వయసు ఉన్నప్పుడు కర్ణాటక రాష్ట్రంలోని ఒక ప్రైవేటు హాస్పిటల్‌కి మా పేరెంట్స్‌తో వెళ్లేవాడిని. అ వైద్యుడి దగ్గర వైద్యం చేయించుకోవడానికి కూర్చున్నప్పుడు నేనొక విషయాన్ని పరిశీలించాను. నీట్‌గా ఎవరైనా వస్తుంటే, డాక్టర్ వాళ్లను బాగా చూసేవాడు, కొద్దిగా పేదవారైతే వాళ్లని సివిల్ హాస్పిటల్‌కి వెళ్లమని చెప్పమని అక్కడ పనిచేసే సిబ్బందికి చెప్పేవారు. ఆ వయసులో కూడా ఎందుకు ఈయన ఇలా అంటున్నాడనేది నేను అర్థం చేసుకున్నాను. అంటే డబ్బులు ఉండే వాళ్లైతే డబ్బులు బాగా వస్తాయని వాళ్లకు వైద్యం చేసేవాడు. పేదవారు డబ్బులు ఇవ్వలేరని తెలిస్తే, వాళ్లని ప్రభుత్వ హాస్పిటల్‌కి వెళ్లమనేవాడు.

మిస్టర్ ఛైర్మన్ : పైసామే పరమాత్మ.

శ్రీ గౌనివారి శ్రీనివాసులు : ఆ తరువాత నేను ఈ డాక్టర్ దగ్గర చూపించుకోకూడదు, సివిల్ హాస్పిటల్‌కే వెళ్లాలనే ఉద్దేశంతో అక్కడికే వెళ్లాను. మాకు ఒక 20 కి.మీ లలోనే ఒక హాస్పిటల్ ఉండేది. అక్కడ నేను పరిశీలించిదేమంటే, అది నాకు ఇప్పటికి కూడా గుర్తుంది. బాగా జరుగుబాటు ఉన్నవాళ్లందరూ అంటే బంగారం వ్యాపారం చేసే సేట్లు కూడా సివిల్ హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ తీసుకోవడానికి వచ్చేవారు. వాళ్లు ధనవంతులైనా, ప్రైవేటు హాస్పిటల్‌కి వెళ్లకుండా సివిల్ హాస్పిటల్‌కే వెళుతున్నారు. అక్కడ వైద్యులు కూడా చాలా బాగా చూస్తున్నారనే పేరు తెచ్చుకున్నారు. కాబట్టి, ప్రతి ఒక్కరూ కూడా ఆ హాస్పిటల్‌కే వెళుతున్నారు. అక్కడి అడ్మినిస్ట్రేషన్ చూసిన తరువాత నాకు చాలా సంతోషం అనిపించింది. నాకు ఆ విషయం ఇప్పుడు బాగా గుర్తుకు వస్తుంది. కాబట్టి ఈ విషయంపైన మనం మాట్లాడుకోవాలి. ఆరోగ్యం పైన ప్రభుత్వం చాలా నిధులను వెచ్చిస్తుంది. చాలా కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందులో ఎవరూ తప్పు పట్టే పరిస్థితి లేదు. కానీ వ్యవస్థలో కొన్ని లోటుపాట్లు ఉన్నాయనే విషయం మాత్రం మనం ఒప్పుకోవాలి. ఉదాహరణకు ఈ మధ్య హాస్పిటల్‌లో ఎలుకలు చిన్న పిల్లవాడిని కొరికాయని పేపర్లో చదివాను. ఆ వెంటనే ఏ హాస్పిటల్‌లోనూ ఎలుకలు, పాములు లేకుండా చూసుకోవాలనే పరిస్థితికి వచ్చాము. దయచేసి నేనెందుకుచెబుతున్నానంటే హాస్పిటల్‌లో పనిచేసే డాక్టర్లు, సిబ్బందికి వాళ్లు పనిచేసే హాస్పిటల్‌లో ఏవిధంగా ఉండాలనే దానిపైన వాళ్లకు అవగాహన రావాలి. ప్రభుత్వం కంటే ప్రభుత్వోద్యోగులుగా పనిచేసే డాక్టర్లలో ఆ భావన రావలసిన అవసరం ఉంది. దానిలో ఇంకా కొన్ని లోటుపాట్లు ఉన్నాయి.

మా మండలం పక్కనే ఉన్న రాజుపేట గ్రామంలో స్వాలోస్ ప్రాజెక్టు ఒకటి ఉండేది. అక్కడ డాక్టర్ శంకర్ అని రిటైర్డ్ డాక్టర్ దానిలో పనిచేసే వారు. ఆయన ఒక చిన్న వెహికల్ మీద ప్రతి గ్రామానికి వెళ్లేవారు. ఆయన ఎక్కడికి వెళ్లినా, ఆయన దగ్గర లైన్లు కట్టి మరీ, ట్రీట్‌మెంట్‌కోసం గ్రామస్థులు ఎదురు చూసేవారు. కారణమేమంటే, ఆయన మాట్లాడే విధానం, రోగులతో ప్రవర్తించే తీరు, చెప్పే విధానంపైన ప్రతి ఒక్కరూ ఆకర్షితులయ్యి, వారి దగ్గర ట్రీట్‌మెంట్ తీసుకోవాలనే భావన వచ్చిందని నేను సవినయంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి, రాజకీయ అంశాలపైన కొంతమంది లెక్చరర్లు మాకు పాఠాలు చెప్పేప్పుడు స్మైల్ అని చెబుతుంటారు. SMILEఅంటే దానిలో 5 అక్షరాలు ఉన్నాయి. 'S' అంటే నీ దగ్గరకి ఎవరైనా వచ్చినపుడు చిరునవ్వుతో ఆహ్వానించు. 'M' అంటే మెన్షన్ ద నేమ్, పేరుతో పలకరించు, 'I' అంటే

Show interest on them, వారిమీద ఇంట్రెస్ట్ చూపించు. వైద్యులకు ఇలాంటి గుణాలు ఉండాలని తెలియజేస్తున్నాను. శ్రద్ధ చూపించడమంటే, రోగి దగ్గరకు వచ్చినప్పుడు వారి మీద శ్రద్ధ పెట్టాలి. 'L' Listen to them properly. చాలామంది వైద్యులను నేను పరిశీలించిందేమంటే, రోగి వచ్చి కడుపునొప్పి అంటుంటే, వెంటనే సిస్టర్‌ని పిలిచి ఇంజక్షన్ ఇవ్వు, టాబ్లెట్‌లు రాసివ్వు అని అంటున్నారు. అలాంటి పరిస్థితి రాకుండా, డాక్టర్ గారైన డా.కామినేని శ్రీనివాస్‌గారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఇక్కడ ఉన్నారు. Listen to them properly - అంటే వాళ్ల బాధల్ని, కష్టాల్ని చెబుతుంటే మీరు శ్రద్ధగా వింటే, అన్ని విన్న తర్వాత చిన్నపాటి మందు ఇచ్చినా వారి ఆరోగ్యం బాగుపడే పరిస్థితి ఉంటుంది. 'E' means Empathy అంటే ఎంపథిటిక్ వేలో పరిష్కరించాలనుకోవడం. వాళ్ల స్థానంలో మనల్ని ఊహించుకోవడమనేది డాక్టరుకు, మనకు ఉండాలి. ఈ విషయంలో వైద్యులకు, మరియు సిబ్బందికి శిక్షణ ఇవ్వవలసిందిగా ఒక సూచనను మీ ద్వారా నేను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

మ. 12.30

అంటే, మేము డాక్టర్లం, మెడిసిన్ చదువుకున్నాము కదా, మేము ఇంకా పై చదువులు చదువుకున్నాము కదా, మాకు ఏమిటి ట్రైనింగ్ అనే పరిస్థితి కాకుండా, ప్రభుత్వం ఇన్ని కోట్ల రూపాయలను ఆసుపత్రులకు, బీదవారికి ఖర్చుపెట్టేటప్పుడు, బీద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో పలు కార్యక్రమాలు చేసేటప్పుడు ఇంత డబ్బులు ఖర్చు పెడుతుంటే, వాటిని సద్వినియోగం చేయడానికి డాక్టర్లు, సిబ్బంది పనిచేయాలి కాబట్టి, వారికి వాల్యూస్‌కి సంబంధించి మనం ఇంకా చెప్పవలసిన పరిస్థితి ఉందని తమ ద్వారా సవినయంగా తెలియజేసుకుంటున్నాను.

అదేవిధంగా, శాఖల మధ్య సమన్వయం. Prevention is better than cure అంటారు. ఇక్కడ సమన్వయానికి సంబంధించి ప్రభుత్వం ఎన్నో రకాలుగా మాట్లాడుతోంది. గ్రామ పంచాయతీలకు సంబంధించి క్లీన్లీనెస్ విషయంలో వారికి చెపుతున్నాము. త్రాగునీరు, మంచినీరు ఇవ్వాలనే విషయంపై కూడా చెపుతున్నాము. అదేవిధంగా, బహిరంగ మలవిసర్జన ఉండకూడదని, మరుగుదొడ్ల నిర్మాణం చేసుకోవాలని కూడా చెపుతున్నాము. కానీ, ఇక్కడ శాఖల మధ్య సమన్వయంలో కొద్దిగా లోపాలు ఉండేటటువంటి పరిస్థితి కూడా ఉంది. వాటిని కూడా మనం సక్రమంగా చేసినప్పుడు ఇది అన్ని శాఖలు అంటే – మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, హెల్త్ డిపార్టుమెంట్ల ద్వారా మాత్రమే పురోగతి సాధ్యమవడమే కాకుండా, ఇంకా మంచి ఫలితాలు సాధించడానికి అవకాశం ఉంటుందని తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

ఇక ఆసుపత్రుల క్లీన్లీనెస్ విషయానికి సంబంధించి చూసినట్లయితే, నేను మొన్న అనుకోకుండా, మా పార్టీ కార్యకర్త చనిపోతే, అతనిని పోస్టుమార్టం చేయడానికి ఆసుపత్రికి తీసుకువెళ్ళారంటే, అతనిని చూడడానికి మదనపల్లి ఆసుపత్రికి వెళ్ళాను. ఆ ఆసుపత్రులలో దాదాపు 3, 4 అడుగుల ఎత్తులో ఖాళీ ప్రదేశంలో చెత్తాచెదారం, గడ్డి ఇష్టానుసారంగా పడి ఉంది. ఇటువంటి వాటిపై దృష్టి సారించవచ్చు కదా అని నేను అక్కడి డాక్టర్ని అడిగాను. ఈ ప్రాంతం అంతా శుభ్రం చేయడానికి ఎంత ఖర్చు అవుతుంది? 4,5 గురు కూలీలను పెట్టుకుంటే, ఒక్కొక్కరికి రూ.200ల చొప్పున ఇచ్చినా కూడా, ఒక రూ.1,000లు గానీ, రూ.2,000లు గానీ ఖర్చు పెడితే, ఈ ప్రాంతం అంతా పరిశుభ్రంగా చేయవచ్చు కదా, ఎందుకు చేయలేదని అడిగితే, దానికి

ఆయన ఏదో సబబు చెప్పడం జరిగింది. కాబట్టి, ఈ విషయంపై కూడా ఆసుపత్రి ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉండాలి. సిమెంటు రోడ్లు, తారు రోడ్లు మొదలైనవి ఆసుపత్రి లోపల ఉంటాయి. అవి కాకుండా, మిగిలిన ఖాళీ స్థలం ఎక్కడైతే ఉంటుందో, అక్కడ పరిశుభ్రంగా లేకపోవడం వల్ల, దోమలు మొదలైనవి ఎక్కువ వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి, దానిపైన కూడా ప్రభుత్వం దృష్టిసారించాలి.

అధ్యక్షా, దోమలు అంటే నాకు ఒక విషయం గుర్తుకు వచ్చింది. కొన్ని ఆసుపత్రులలో ఫాగ్ మిషన్లను కూడా సప్లయ్ చేయడం జరిగింది. వాటికి ఒక చిన్న రిపేర్లు ఉంటే, వాటిని మూలపడేశారు. వాటిని మళ్ళీ వాడే పరిస్థితి లేదు. ఎందుకంటే, వాటికి రిపేరు వచ్చింది, చేయించాలని వాటిని ప్రక్కన పడేశారు. కాబట్టి, అన్ని ఆసుపత్రులలో సాయంత్రం పూట దోమలు రాకుండా చేయడానికి ఈ ఫాగ్ మిషన్లు ఏర్పాటు చేయడమే కాకుండా, ఆసుపత్రులలో ఉన్నటువంటి ఆ ఫాగ్ మిషన్లు పనిచేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారికి సవినయంగా తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, తిరుపతిలో బర్డ్స్ ఆసుపత్రిని గౌరవనీయులు ఎన్.టి.రామారావు గారు పెట్టడం జరిగింది. బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సర్జరీ అండ్ రీసెర్చి రీహాబిలిటేషన్ సెంటర్ ఫర్ డిజేబుల్డ్ అని చెప్పి ఆసుపత్రిని పెట్టడం జరిగింది. అక్కడ డా. జగదీష్ అనే ఆయన డాక్టరుగా పనిచేస్తున్నారు. నాకు, ఆ డాక్టర్ని, ఆ ఆసుపత్రిని చూసినప్పుడు సంతోషకరమైన విషయం ఏమిటంటే, in the early morning 4-30 or 5-00 'O' Clock he is promptly coming to the Hospital. కావాలంటే, మీరు ఎవరైనా చెక్‌చేసుకోవచ్చు. ఆయన 5.00 గంటలకల్లా ఆసుపత్రికి వస్తున్నారు. ఉ.05.00 గం.ల నుంచి ఉ.7.30 వరకు ఔట్‌పేషెంట్ డిపార్టుమెంటుని చూస్తున్నారు. ఆ తరువాత, 8.00 గంటలకు ఆసుపత్రి థియేటర్‌కు వెడితే, మ.2.00, 2.30 వరకు ఆపరేషన్ థియేటర్‌లో పనిచేసి, మరల వచ్చి, ఆఫీసులో కూర్చుని, మరల సాయంత్రం వరకు అఫీషియల్ బిజినెస్ అంతా చూసుకుంటున్నారు. ఆ డాక్టర్ ఆసుపత్రిలోకి వస్తున్నారంటే, ఆ ఆసుపత్రులలో పనిచేసే సిబ్బంది, డాక్టర్లు కావచ్చు, ఎవరైనా భయంతో కాకుండా, ఒక మంచి భక్తి భావంతో, ఆ డాక్టరు వస్తున్నారంటే, ఆ డాక్టర్ని అందరూ రిసీవ్ చేసుకునే పరిస్థితిని చూసినప్పుడు ఆ విధానం అన్ని ఆసుపత్రులలో కూడా రావాలని అనిపించింది. ఆయన అక్కడ ఉండే సిబ్బందితో కలుపుగోలుగా ఉండి, ఆయన పనిచేయడమే కాకుండా, అందరితో కూడా చక్కగా పనిచేయించే విధానాన్ని అక్కడ తీసుకువచ్చారు. అక్కడ ఆసుపత్రి విధానం చాలా బాగా జరుగుతోంది. నేను స్వయంగా అక్కడకు వెళ్ళి చూశాను. స్వయాన నేను నా భార్యకు నాలుగు సార్లు ఎముకలకు సంబంధించిన సమస్యలు వచ్చినప్పుడు ఆవిడకి నేను అక్కడ సర్జరీ చేయించడం కూడా జరిగింది. నేను స్వయంగా ఆ ఆసుపత్రి వాతావరణం చూసి మీకు ఇక్కడ సభలో చెపుతున్నాను.

గౌరవ సభ్యులు మరి కొన్ని అంశాలను కూడా ప్రస్తావించారు. తిరుపతిలో ఉండే స్విమ్స్ ఆసుపత్రిని కూడా శ్రీ నందమూరి తారక రామారావు గారు అక్కడ ఏర్పాటు చేశారు. అది చాలా మంది యోచనతో, మంచి దృక్పథంతో ఆయన ఆ ఆసుపత్రిని పెట్టారు. స్విమ్స్, రూయా ఆసుపత్రి, బర్డ్స్ ఆసుపత్రి, మెటర్నిటీ ఆసుపత్రి మొదలైన వన్నీ కలిపి వాటికి టిటిడి ద్వారానే మెయిన్‌టైన్ చేస్తే బావుంటుందని ఈ సందర్భంలో తమ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే, దేవుడి దగ్గర వచ్చే ఆదాయంలో ఇటు ఆరోగ్యానికి సంబంధించి పెట్టడంలో కూడా తప్పు లేదు. దీనిపైన కూడా దృష్టిసారించాలని తమ ద్వారా కోరుతున్నాను. ఇంతకు ముందు పెద్దలు చెప్పినట్లుగా వాళ్ళు చూస్తారని, వీళ్ళు, వీళ్ళు చూస్తారని వాళ్ళు చెప్పడం

అనే చిన్న గ్యాప్ కూడా ఉంది కాబట్టి, దానిపైన కూడా ప్రభుత్వం తప్పకుండా దృష్టిసారిస్తే బావుంటుందని తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

అదేవిధంగా, మిగతా విషయాలకు వచ్చినప్పుడు తమరు ఒక మాట చెప్పారు. ఆసుపత్రులను విజిట్ చేసి, అన్ని పనులు అక్కడ చేయవచ్చని చెప్పారు. కేవలం మనం మాటలు చెప్పడమే కాకుండా, ప్రజాప్రతినిధులుగా మనం ఆయా ప్రాంతాలలోని ఆసుపత్రులకు వెళ్ళినప్పుడు అక్కడ జరుగుతున్న విషయాలను తక్షణమే నోట్ చేసుకుని, వెంటనే దానిపైన ఒక నోట్ ప్రిపేర్ చేసి, ఆ ఆసుపత్రులకు ఇటువంటి సమస్యలు ఉన్నాయని చెప్పి మనం ఒక నోట్ ఇస్తే, వాటి వలన కూడా మంచి ఫలితాలు ఉంటాయనే విషయాన్ని కూడా తమ ద్వారా సవినయంగా తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఇక ఆసుపత్రుల విషయానికి సంబంధించి చూస్తే, when I was a student, I wanted to become a Doctor. కానీ, నేను డాక్టర్ కాలేకపోయాను. ఆ రోజున మా ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా నేను చేయలేకపోయాను.

శ్రీ సి. రామచంద్రయ్య (శాసనసభా నియోజక వర్గం): (మైకు లేదు) మున్నాభాయ్ ఎం.బి.బి.ఎస్ లాగా ఇప్పుడు చేయండి.

శ్రీ గౌనివారి శ్రీనివాసులు : అయినప్పటికి కూడా నాకు ఆసుపత్రులు అంటే చాలా ఇష్టం. ఎడ్యుకేషన్ గానీ, ఆరోగ్య విషయాలకు సంబంధించి నాకు ఇంట్రెస్టు ఎక్కువగా ఉంటుంది. నేను ఎక్కడకు వెళ్ళినా ఆ ఆసుపత్రులకు వెళ్ళి, అక్కడ డాక్టర్లతో మాట్లాడడం, వారితో అక్కడ ఏమైనా సాధకబాధకాలు ఉంటే చెప్పమని అడగడం జరుగుతుంది.

అధ్యక్షా, బర్డ్స్ ఆసుపత్రికు సంబంధించిన ఒక చిన్న విషయాన్ని తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. నేను నా భార్యకు అక్కడ ఆపరేషన్ చేయించిన తరువాత, నేను అక్కడి డైరెక్టర్ గారిని అడిగాను. ఇక్కడ మీకు ఏదైనా ప్రాబ్లం ఉంటే చెప్పమని అడిగినప్పుడు, అప్పుడు ఆయన ఒక మాట చెప్పాడు. మాకు వీల్‌ఛైర్లు ఎక్కువగా లేవు. పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మేము ఎన్ని ప్రపోజల్సు పెట్టినా, మాకు రాలేదని అన్నారు. ప్రజాప్రతినిధిగా ఇక్కడ ఉన్నప్పుడు నేను కూడా ఏదైనా కొంత చేస్తే బావుంటుందనే ఉద్దేశంతో ఒక డోనర్‌కి చెప్పి, 20 వీల్‌ఛైర్స్‌ను ఒక్కోటి రూ.9,000ల ప్రకారం దాదాపు రూ.1,80,000లతో నేను అక్కడ ఇప్పించడం జరిగింది. నేను ఎందుకు చెపుతున్నానంటే, మనం చేయించిన తరువాత ఆ భావన కూడా మనం గుర్తుపెట్టుకోవాలి. చాలామంది జరుగుబాటు ఉండి, వారికి డొనేషన్లు ఇచ్చే అవకాశం ఉంటుంది. మనం అక్కడ ఆ పరిస్థితిని చూసినప్పుడు ఒకవేళ మనం చేయలేకపోయినా అటువంటివి చేసే వారికి చెప్పి అయినా చేయించే పరిస్థితి వల్ల చాలా మంచి ఫలితాలను ఇస్తుందని నేను ఒక ఉదాహరణగా తమ ద్వారా సభ దృష్టికి సవినయంగా తెలియజేసుకుంటున్నాను.

ఇక రెండవ విషయానికి సంబంధించి చూసినట్లయితే, ఆసుపత్రులలో ఆపరేషన్లు అయిన తరువాత మహిళలందర్నీ ఒక వైపుకు, పురుషులని మరొక వైపుకు పెట్టేవారు. మహిళలకు సంబంధించి వారు కాలకృత్యాలు తీర్చుకునేటప్పుడు అక్కడ కర్టెన్లు సరిగ్గా లేని పరిస్థితుల్లో చాలా

బాధపడేవారు. నేను ఆ పరిస్థితి చూసి, అక్కడ కర్టెన్లు వేయిస్తే బావుంటుందనే సూచన నా దృష్టికి రాగానే నేను అక్కడ ఉన్న డైరెక్టరుతో ఈ విషయం చెప్పి, వారిని వేయించమంటే, వారికి అటువంటి ప్రొవిజన్ లేదని చెప్పారు. వాటిని కూడా నేను చేయిస్తానని చెప్పి, మూడు వార్డులకు ఒక డోనర్ చేత ఆ కర్టెన్లు వేయించిన తరువాత అందరూ చాలా సంతోషించారు. ఈ విధంగా, మనం ప్రజాప్రతినిధుల హోదాలో ఆయా ఆసుపత్రులను పరిశీలించి అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే, వాటిని మనం చేయగలిగితే చేయడం, లేకపోతే ఎవరైనా డోనర్స్‌కి చెప్పి చేయించడం వల్ల అక్కడ ఆసుపత్రులు బాగుండే పరిస్థితి ఉంటుందని తమ ద్వారా సభకు సవినయంగా తెలియజేసుకుంటున్నాను. The hands that help that are holier than the lips pray, అని పెద్దలు చెప్పినట్లుగా, 'ప్రార్థించే పెదవుల కన్నా, సహకరించే కరములు మేలు'. ఈ విధంగా, ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేస్తున్నది. ఎన్‌టిఆర్ వైద్య సేవలు పేరుతో ఎన్నో కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేయడం జరుగుతోంది. అయినప్పటికి కూడా ఆసుపత్రులలో ఉన్న డాక్టర్లు, అక్కడ ఉన్నటువంటి సిబ్బంది, వారు పనిచేసే తీరుపైన, ప్రభుత్వానికి, ఆ ఆసుపత్రులకు మంచి పేరు వచ్చే పరిస్థితి ఉంటుంది. కాబట్టి, వారిని ఇంకా పనిచేయించేటట్లుగా చూడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. కొన్ని చోట్ల అయితే, కొంతమంది బ్రోకర్స్ ఉండి, ఈ ఆసుపత్రులలో మీకేమీ నయం కాదని, వేరొక ఆసుపత్రికి వస్తే బావుంటుందని చెప్పి, కొంతమంది డాక్టర్లు ఏజెంట్లను పెట్టి, వేరే ఆసుపత్రులకు కూడా పంపించే ప్రమాదాలు జరుగుతున్నాయి, కాబట్టి, దీనిపైన కూడా ప్రభుత్వం తగిన నిఘా పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకు వస్తున్నాను.

అదేవిధంగా, ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసే డాక్టర్లు, ప్రైవేటు ప్రాక్టీసులను నిషేధిస్తే బావుంటుందని ఆనాడే స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు చెప్పారు.

మ.12.40

దీనిపైన కూడా మనం యోచన చేయవలసిన పరిస్థితి ఉంది. గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో నియామకమైన డాక్టర్లు గవర్నమెంట్ హాస్పిటల్స్‌లోనే పనిచేసే విధానం ఉంటే పొరపాట్లు జరిగే పరిస్థితులు ఉండవు. ఇది నా సూచనగా సవినయంగా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. కాబట్టి, హాస్పిటల్స్ బాగుపడి ముందుకు వెళ్లాలంటే, బీద ప్రజలకు మేలు జరిగే విషయంలో చాలా ముఖ్యమైన కార్యక్రమం ఇది కావాలి. అసలు గవర్నమెంట్ హాస్పిటల్స్‌పైన గానీ, ఆరోగ్యంపైన గానీ ప్రభుత్వం చేసే ఖర్చు సక్రమంగా జరగాలని, తద్వారా బీదవాళ్లకి మేలు జరగాలని కోరుకుంటున్నాను. ఈ రోజు ఇన్ని ప్రైవేటు ఆసుపత్రులున్నా, పేదరికంలో ఉండే వాళ్లు మాత్రం గవర్నమెంట్ ఆసుపత్రికే వెళుతున్నారు. వారికి ప్రభుత్వం చాలా చక్కగా సేవలు అందిస్తోంది.

పిహెచ్‌సీలు అన్ని మండల కేంద్రాల్లో రావడం జరిగింది. 100 పడకల ఆసుపత్రి కావొచ్చు, ఇంకా పెద్ద హాస్పిటల్స్ కూడా రావడం జరిగింది. వీటన్నింటినీ కూడా ముందుకు తీసుకువెళ్లడానికి ఈ చర్చా కార్యక్రమంలో పాలుపంచుకుని నాకు తెలిసినంత వరకు సజెషన్స్ నేనివ్వడం, నేరుగా అక్కడ పరిశీలించిన విషయాలను కూడా చెప్పడం జరిగింది. మనం దీన్ని అమలుపరుస్తూ, ఇంకా పెద్దలు చెప్పేటటువంటి విషయాలను కూడా పరిగణనలోకి తీసుకుని వీటన్నింటినీ కూడా క్రోఢీకరించి ఈ వైద్య విధానాన్ని ముందుకు తీసుకువెళ్లి, ఆరోగ్యమే మహాభాగ్యమని, మానవ సేవే

మాధవ సేవ అన్న నానుడి సఫలీకృతం చేయాలన్న విషయాన్ని తెలియజేస్తూ, అవకాశమిచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు(శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, ఆరోగ్యం, వైద్యంకు సంబంధించిన విషయాల్లో వైద్యాన్ని, ఆరోగ్యాన్ని విడదీయాల్సిన అవసరమేమిటి? మన బడ్జెట్ గానీ, మన మంత్రిత్వ శాఖ గానీ no way related to the Health. వైద్యానికి సంబంధించినదే గానీ, ఆరోగ్యానికి సంబంధించిన విషయాల్లో మాత్రం మంత్రిత్వశాఖకు ఉన్న పరిమితులు చాలా ఉన్నాయి. మనం సబ్జెక్టుని సరిగ్గా అవగాహన చేసుకోకుండా ఉన్నట్లయితే, అనేక సంవత్సరాల నుండి ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ లోపల ఉన్నటువంటి కాస్మొటిక్ టచెస్, ఆ రకమైనటువంటి వాటి ద్వారా మనం అటెంప్ట్ చేస్తున్న ఫలితంగా ఇంతకుముందే గౌరవ సభ్యులు గేయానంద్ గారు చెప్పినట్లు మనం అన్ని రాష్ట్రాలకంటే క్రింద ఉండటమే కాదు, ఆ క్రింద ఉండేదానికి అలవాటు పడిపోయి, దాన్నుంచి పైకిరావడానికి ఒక మౌలికమైనటువంటి మార్పులు తీసుకురావాల్సినటువంటి అవసరాన్ని గుర్తించడానికి నిరాకరిస్తున్నాము. ఈ వ్యవస్థలోనే, ఈ పద్ధతిలోనే మంత్రి గారి యొక్క ఎఫిషియెన్సీతోటో, లేకపోతే కాన్‌సెన్‌ట్రేషన్‌తోటో, లేకపోతే అక్కడుండే అధికారుల యొక్క ఎఫెక్టివ్ మెజర్స్‌తోటో, లేకపోతే డాక్టర్లుకుండేటటువంటి అంకితభావంతోటో దీన్ని సమూలంగా మార్చగలుగుతాము అనేటటువంటి కన్జర్వేటివ్ ఓపీనియన్ ఏదైతే ఉందో అది కరెక్టు కాదు. మంత్రి గారు, అధికారులు, డాక్టర్లు తలుచుకుంటే వాళ్లకు అంకితభావముంటే, నిజాయితీ ఉంటే కొంత మెరుగుపడే దానికి అవకాశముంది గాని, పూర్తిగా దీంట్లో ఆశించిన ఫలితాలు వచ్చి హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో మనం ముందుకుపోయే దానికి అవకాశాల్లేవు.

నేను ఇవన్నీ ఎందుకు మనవి చేస్తున్నానంటే devolution of funds జరగాలి. అరకు ప్రాంతంలో ఉన్నటువంటి ఎస్టీ వాళ్లకి, అనంతపురములోని జనరల్ ఆసుపత్రిలో ఉన్న వాళ్లకి, లేకుంటే ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో ఉన్నటువంటి వాళ్లకి కేంద్ర ప్రభుత్వం ప్రాయోజితమైన పథకాలన్నింటినీ సమన్వయం చేయడమన్నది ఓవర్‌లాప్ కావడమనేటటువంటిది, ఆరోగ్య, వైద్య సమస్యలు, మందుల సమస్యలు, డాక్టర్ల సమస్యలు, హెచ్‌ఆర్ సమస్యలన్నింటినీ కూడా సమన్వయపరుచుకోవడమన్నది that itself is a greater task. కాబట్టి, ఆరోగ్యమన్నది ఒక ప్రత్యేకమైన వ్యవస్థ. విద్య ఎంత పెద్ద వ్యవస్థో, ఆరోగ్యం కూడా అంతే వ్యవస్థ.

మన జాతీయబడ్జెట్లో గానీ, రాష్ట్ర బడ్జెట్లో గానీ ఆరోగ్యానికి, వైద్యానికి.. ఆరోగ్యమే వైద్యం, వైద్యమే ఆరోగ్యం అని కలేసి మాట్లాడుతున్నారు. ఈ రెండూ కలేయడంతోనే పెద్ద అన్యాయం జరిగిపోతోంది. Health is a minimum need. మనిషి ఆరోగ్యకరమైన పరిస్థితిలో ఉండి, దోమల్లేని సమాజం మనం పెట్టుకుంటే చాలా జబ్బులు మనకు రావు. దోమలు నివారించే ప్రక్రియ వైద్య వ్యవహారం కాదు. అది ఆరోగ్యానికి సంబంధించింది. స్వచ్ఛమైన పరిసరాలుంటే చాలా జబ్బులు రావు. అది వీళ్ల పరిధిలోకి రాదు. పంచాయతీరాజ్‌కో, మున్సిపాలిటీలకో, లోకల్‌బాడీస్‌కో వచ్చేటటువంటి పరిస్థితి.

ఈ హ్యూమన్ ఇండెక్స్‌లో కేరళ రాష్ట్రం నంబర్ వన్ స్థానంలో ఉంది. పంచాయతీరాజ్ వ్యవస్థలో 73వ, 74 వ రాజ్యాంగ సవరణ ద్వారా devolution of funds అని పెట్టారు. అధ్యక్షా,

నేను గౌరవ మంత్రి గారిని, అధికారులను రెక్వెస్ట్ చేస్తున్నాను. 1995 నుండి 2015 వరకు లెక్కలు వేసుకుని, కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఎంత మేరకు ఫండ్స్‌ని లోకల్‌బాడీస్‌కి ఎలాట్ చేసింది, మనం ఎంత మేరకు ఫండ్స్ ఎలాట్ చేశాము అన్నది చూడాలి. అంటే పంచాయతీలకు గానీ, మున్సిపాలిటీలకు గానీ, జిల్లా పరిషత్తులకు గానీ. జిల్లా పరిషత్తు హాస్పిటల్ జిల్లా పరిషత్తు ఆధ్వర్యంలో నడవాలి. లేదా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మండల కేంద్రంలోనో, తాలూకా కేంద్రంలోనో ఉండే వాళ్ల ఆధ్వర్యంలో నడవాలి. అక్కడ కమిటీలు ఫార్మ్ కావాలి. వాళ్లు దాంట్లో ఇన్‌వాల్వ్ కావాలి.

ఉదాహరణకు మదనపల్లిలో డెంగ్యూ వ్యాధులున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు పిట్టల్లా లేచిపోతుంటారు. దానికి ముందు జాగ్రత్త చర్యలు ఎవరు తీసుకోవాలి. ఇక్కడున్న మంత్రి వర్యులు డా.కామినేని శ్రీనివాసరావు గారి దగ్గర నుండి అక్కడ ఉండే డాక్టరు దాకా ఉత్తరప్రత్యుత్తరాలు నడిచేసరికి అక్కడ కాస్తా కట్టె కట్టేసే పరిస్థితి అయిపోతుంది. అక్కడ స్థానికంగా పంచాయతీ గ్రూప్స్ ఉన్నాయి. పంచాయతీకి సంబంధించిన డిపార్టుమెంటు ఉంది. వాళ్లకు దోమతెరలు ఇవ్వాల్నా, లేక మస్కిటో కాయిల్స్ ఇవ్వాల్నా, పరిశుద్ధమైన వాటరివ్వాల్నా, లేకపోతే రెండు పూటలా పళ్లు తోముకోమని చెప్పాల్నా, శుభ్రమైన బట్టలు వేసుకోమని చెప్పాల్నా, వీటన్నింటికీ అక్కడ స్థానికంగా ఉన్నటువంటి ఆర్గనైజేషన్స్ మాత్రమే తగినటువంటి చర్యలు తీసుకోగలవు.

మున్సిపాలిటీకి గానీ, జిల్లా పరిషత్తుకు గానీ ఫండ్స్ ఇచ్చిన తరువాత ఈ ఫండ్స్‌లో మీరు డబ్బు ఖర్చుపెట్టండి, దేనికి ఎంత ఖర్చుపెట్టారనే దాని మీద ఆడిటింగ్ విధానం ఉండాలి. నెక్స్ట్ ఇయర్ దానికి సంబంధించిన రిపోర్ట్సుని అక్కడి ప్రజలందరికీ ఇవ్వాలి. ఆ ప్రజలకు ఏవిధమైన ఆరోగ్య సమస్యలు లేకుండా చూడాలి. అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతోందా అధ్యక్షా? ఆ మౌలికమైన విషయాలను మనం ఆలోచించకుండా, ఒక డాక్టరు గారు సిన్సియర్‌గా ఉండి వేకువజామున 5 గంటలకు వచ్చి, సాయంత్రం 5 గంటలకో, పగలు 5 గంటలకో వెళ్లిపోతే వారి గొప్పతనాన్ని గుర్తించవలసిందే, ప్రశంసించవలసిందే. వారిని ఒక ఉదాహరణగా తీసుకోవాల్సిందే.

ఇప్పుడు వైద్యమనేది బిజినెస్ అయిపోయింది. ఈ బిజినెస్‌కి బ్యాంకులు లోన్లు ఇస్తున్నాయి, మనం ల్యాండ్ ఇస్తున్నాం. 15, 20 శాతం మంది పేద రోగులకు వైద్యం చేయమని చెబుతున్నాము. అయితే, వాస్తవానికి ఏ కార్పోరేట్ హాస్పిటల్ 15 శాతం పేదలకు వైద్యం చేస్తోంది? ఎవ్వరికీ చేయడం లేదనేది డాక్టరు గారికి తెలుసు, నాకు తెలుసు, మీకందరికీ తెలుసు. పేపర్లలో కూడా అప్పుడప్పుడూ కథలు వస్తుంటాయి. మరి ఏ కార్పోరేట్ ఆసుపత్రి మీదైనా చర్యలు తీసుకునేటటువంటి శక్తి, ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉందా? ఎవ్వరికీ లేదు. మాకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కుదురదులే, మేమే మీకు డబ్బులిస్తామని కార్పోరేట్ ఆసుపత్రుల్లో పిపిపి మోడ్ ప్రవేశపెట్టి, ప్రైవేటు ఆసుపత్రులను, కార్పోరేట్ ఆసుపత్రులను ఇన్‌డైరెక్టుగా ఎంకరేజ్ చేసి, ఆరోగ్య వ్యవస్థకి, వైద్య వ్యవస్థకి, ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్నటువంటి ప్రైమరీ హెల్త్ సెంటర్లకి, లేకపోతే టెరిటరీ హాస్పిటల్స్ వరకు అదే పద్ధతి పాటిస్తున్నారు.

అధ్యక్షా, నేను ఒక్క విషయం చెబుతున్నాను. మనం గవర్నమెంట్ డాక్టర్లకి ఇస్తున్న జీతాలు ఎక్కువా, తక్కువా అనేది తరువాత విషయం. మనమిచ్చే జీతాలకి ఒక సూపర్ స్పెషాలిటీలో ఒక స్పెషలిస్టు డాక్టరు వస్తాడా అధ్యక్షా? ఒక స్పెషలిస్టు రాగలుగుతాడా, వచ్చినా మనం సస్టెయిన్

చేయగలుగుతామా? గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో భాగంగా మా ఊర్లో ఆసుపత్రి ఉంది. అక్కడికి డాక్టర్లు తెనాలి, చీరాల నుండి వస్తారు. 20 ఏళ్ల నుండి చూస్తున్నాను. మా ఊళ్లో డాక్టరు నివాసముండడు. ఎందుకంటే అక్కడేమీ లేదు. పిల్లలకు బడుల్లేవు, కూర్చోవడానికి లేవు, తింటానికి లేవు. మొన్నటిదాకా కరెంటు కూడా సరిగ్గా ఉండేది కాదు. పిల్లల్ని చదివించుకోవడానికి అవకాశం లేదు. అలాంటి పరిస్థితుల్లో ఆయన తప్పకుండా రావాలి, ఆయన డాక్టరు, ఆయనకు కొన్ని ప్రమాణాలు, సిద్ధాంతాలు ఉంటాయని చెబుతాం గానీ, ఆయన పిల్లల్ని, సంసారాన్ని, భవిష్యత్తును పణంగా పెట్టి ఆ డాక్టరు వచ్చి అక్కడ పనిచేస్తాడా? వచ్చి పనిచేయడానికి కావాల్సిన వాతావరణముందా? ఆ వాతావరణం లేదని తెలిసిన తరువాత కూడా ఈ పీహెచ్‌సీలు ఎలా పనిచేస్తాయి? కాబట్టి, ఇలా కొన్ని మౌలికాంశాలున్నాయి. అధ్యక్షా, నేను ఒక్క విషయం చెబుతాను. నేను ఎంప్లాయీస్ ఇన్స్యూరెన్స్ కార్పోరేషన్‌లో రీజనల్ బోర్డు మెంబర్‌గా దాదాపుగా 20 సంవత్సరాల పాటు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు పనిచేశాను.

మ.12.50

కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే ఇఎస్ఐ కార్పొరేషన్‌లోని డాక్టరుకు రూ.75,000 జీతం. అదే ఈఎస్ఐ కార్పొరేషన్ వల్ల నడిచే రాష్ట్రప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టరుకు రూ.25,000లు జీతం. వారిద్దరికీ same qualification. ఎందుకయ్యా అంటే, రూ.75,000లు ఉండే డాక్టరుది ఆల్ ఓవర్ ఇండియా ట్రాన్స్‌ఫరబుల్ జాబ్. వాళ్లు ప్రైవేటుగా సర్వీసు చేసేందుకు వీలు లేదు. కాబట్టి, వాళ్లకు రూ.75,000 ఇచ్చి sustain చేస్తున్నారు. నాకు ఆశ్చర్యమైనదేమంటే, ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సనత్‌నగర్‌లో పెట్టి 4,5, disciplines కు సంబంధించి ప్రకటన ఇస్తే, ఆల్ ఓవర్ ఇండియా స్థాయిలో ఒకరు లేక ఇద్దరు లేదా ముగ్గురు వస్తున్నారు. పోనీ ఆ వచ్చిన ఇద్దరు, ముగ్గురిని సెలెక్ట్ చేస్తే, ఒక డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ఒకాయన మాత్రమే వచ్చారు, మిగతా డిపార్ట్‌మెంట్స్‌లో కనీసం రిపోర్టు చేయడానికి కూడా ఎవరూ రాలేదు. వచ్చినవాళ్లను కూడా sustain చేసుకోలేకపోతున్నాము. మా మంత్రిగారికి నేను చెప్పదల్చుకున్నదేమంటే, ఇదొక తిక్కల వ్యవహారం సార్. ఆరోగ్యానికి సంబంధించిన అంశాన్ని లేబర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో పెట్టడమేమిటి సార్? వైద్య, ఆరోగ్య శాఖ కింద పెట్టాలి గానీ. Earlier, in Andhra Pradesh it was there. శ్రీ ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గానీ, చంద్రబాబు నాయుడు గారు ఉన్నప్పుడు గానీ ఈఎస్ఐ ఆరోగ్య రంగం క్రిందనే ఉండేది. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో Secretary to Health దానికి Vice-Chairman గా ఉండేవారు. తరువాత ఏమైందో ఏమో తెలియదు కానీ, ఆరోగ్య శాఖ వారు మాకు వద్దని చెప్పేశారు. మన రాష్ట్రంలో వర్కర్స్‌కు సంబంధించిన ట్రీట్‌మెంట్ కాబట్టి లేబర్ మినిస్టరు గారిని పెట్టుకోమని అంటే, now the Labour Minister is the Chairman for it. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అదే పరిస్థితి వస్తుంది. ఇప్పటికి ఇంకా పెట్టలేదనుకోండి. పెడితే అదే పరిస్థితి అవుతుంది.

అధ్యక్షా, నేను మనవి చేస్తున్నదేమంటే వైద్యం, ఆరోగ్యం అనేవి కవలపిల్లలవంటివి. Two different bodies, but they are twins. ఏమైనా, ఈసారి బడ్జెట్‌లో ఆరోగ్యానికి సంబంధించి కేటాయింపులు తగ్గాయి. 2015-16, 2016-17 బడ్జెట్‌లో చూసుకుంటే మొత్తం మీద ఆరోగ్యం, వైద్యానికి పెరిగాయి కానీ, గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన కేటాయింపులు మాత్రం తగ్గాయి. అదనపు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గత బడ్జెట్‌లో రూ.208 కోట్లు కేటాయిస్తే, ఇప్పుడు రూ.190 కోట్లకు తగ్గించారు. గ్రామీణ ప్రజల మీద ప్రేమ తగ్గిపోయింది. అలాగే, కుష్టు

వ్యాధికి సంబంధించి గతంలో రూ.9,04,00,000 ఇస్తే, ఈ సంవత్సరం రాష్ట్రంలో కుష్టువ్యాధిగ్రస్తులు లేరనుకున్నారా?

డా. కామినేని శ్రీనివాస్ : వాళ్ల సంఖ్య తగ్గింది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: లేదనుకుంటే మొత్తానికి సున్నా చుట్టేయండి. సార్, ఒకే సంవత్సరంలో సడెన్‌గా తగ్గదు. It is a continuous phenomenon. ఆల్ ఓవర్‌గా ఇండియాలో తగ్గుతున్నది. భారతదేశంతో పోల్చి చూస్తే, మన రాష్ట్రంలో దగ్గర తక్కువగా ఉంది. మొత్తానికి తగ్గుతోంది. ఈ కుష్టువ్యాధికి సంబంధించి ఎక్కడైతే concentration people ఎక్కువ ఉంటారో, అక్కడ కుష్టువ్యాధి ఎక్కువ ఉంటుంది. నేనేమీ దీనిపైన ఉపన్యాసం ఇవ్వబోవడం లేదు. There are 18 verities of leprosy. మనం 2,3 రకాల కుష్టువ్యాధినే చూస్తాము. Those are called leprosy. Even there are other varieties of leprosies. మిగతావి చాలా రకాలు ఉన్నాయి. వాటి గురించి మనం శ్రద్ధ చూపించడం లేదు. I don’t want to go into all those medical details. ఎందుకు ఈ విషయంలో సున్నా చుట్టారు? దీనిని ఏ విధంగా cope-up చేస్తాము?

HIV, AIDS ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయి. ఈ వ్యాధుల విషయంలో ప్రపంచంలో సౌత్ ఆఫ్రికా తరువాత రెండవ స్థానంలో భారతదేశం ఉన్నది. అన్నింట్లో కింద ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ దీనిలో కూడా కింద ఉంటే బాగుండేది. కానీ, ఇందులో మాత్రం పైన ఉన్నది. ఇందుకోసం గత సంవత్సరం రూ.50 కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం రూ.25 కోట్లు తగ్గించారు. ఒక విషయాన్ని నేను సభ దృష్టికి తీసుకువస్తాను. గతంలో ఈ విషయాన్ని అధికారుల దృష్టికి కూడా తీసుకువచ్చాను. మా దూరపు బంధువు ఒకావిడ ఒంగోలులో ఉంటారు, అవిడకు హెచ్‌ఐవి ఉన్నది. ప్రతినెలా 20 లేదా 22వ తేదీన వెళితే ఆసుపత్రిలో మందులు ఇస్తారు. కొన్నాళ్లకు వాళ్లు ఆ మందులు మాకు ఇంకా రాలేదు, అని చెబుతూ వచ్చారు. హెచ్‌ఐవి రోగులకు ఒక కౌంట్ టెస్ట్ చేయాలి. హెచ్‌ఐవి కౌంట్ ఎలా ఉంది, ఏ స్టేజిలో ఉంది, కౌంట్ ఎంత పడిపోతున్నది అనేది లెక్క వేయాలి. అక్కడున్న సిస్టర్స్ ఆవిడని పిలిచి “అమ్మా, మీకు కౌంట్ బాగా పడిపోయింది, అడ్వాన్స్ స్టేజికి వచ్చిందేమోనని అనుమానంగా ఉందని” చెప్పారు. అసలు వాళ్లు ఆ విషయాన్ని డాక్టరుకు రిఫర్ చేయాలి, డాక్టరు దానిని వెరిఫై చేయాలి, ఆవిడకి రెగ్యులర్‌గా ఇచ్చే మెడికల్ కిట్ మార్చాలి. కానీ, వాళ్లు ఇవేమీ చేయలేదు. అదేమని అంటే దానికి ఆ నర్సు ఆవిడతో “నాకు బాగా తెలిసినదానివని చెబుతున్నాను, ఇది నా పని కాదు, ఏదో తేడా వచ్చింది ఎక్కడికన్నా బయటకు పోయి చూపించుకో, ఇక్కడ డాక్టరు లేరని” చెప్పింది. It is a very serious ailment. It is not only witnessed in Ongole and I have received a general representation. ఎయిడ్స్‌కు సంబంధించి ఇచ్చే కిట్స్ ఉమ్మడి రాష్ట్రంలో మనకు మహారాష్ట్ర నుండి సప్లై అయ్యాయని, ఆ తరువాత తెలంగాణా రాష్ట్రం వాళ్లకు ఇచ్చి ఆంధ్రా వాళ్లకు ఇవ్వలేదని అవి నాగపూర్ నుండి వస్తున్నాయని దానిని రెక్టిఫై చేస్తామని మంత్రిగారు చెప్పారు. మరి ఆ ఇష్యూ రెక్టిఫై అయిందో లేదో నేను మళ్లీ వెరిఫై చేయలేదు.

అధ్యక్షా, గత సంవత్సరం మలేరియా వ్యాప్తిని అరికట్టేందుకు కొరకు రూ.10కోట్ల 56లక్షలు కేటాయించారు. ఈ సారి ఏమీ ఇవ్వలేదు. మలేరియా ఎప్పుడంటే అప్పుడు దాడి చేస్తుంది. అందునా మా ఏజెన్సీ ప్రాంతంలో విపరీతంగా ఉంటుంది. Malaria is the most dangerous and deadly disease. ఈ సారి బడ్జెట్‌లో మొత్తానికి ఎత్తేశారు. మొత్తం నిల్. ఎట్లా

సార్? గోదావరి జిల్లాల్లో ఫైలేరియా ఎక్కువగా వ్యాపిస్తుంది. బోదకాల వ్యాధి నివారణ కోసం గత సంవత్సరం రూ.5 కోట్లు కేటాయించారు. ఈ సంవత్సరం ఏమీ లేదు. ఫైలేరియా, మలేరియా, హెచ్ఐవి, ఎయిడ్స్ వంటి జబ్బులు వస్తే వీటికి కావలసిన అలాట్‌మెంట్స్‌లో ఈ విధంగా ఉన్నది. హెల్త్, మెడిసిన్స్ ఇవన్నీ లింకప్ చేయడం వల్ల ఈ విధమైన సమస్యలు వస్తున్నాయి. My humble request to the Establishment or Government or Minister who are concerned with the subject, ఒక కమిటీని ఏర్పాటు చేయండి. గేయానంద్ గారు, సూర్యారావు గారు, శ్రీనివాసులు లాంటివారితో ఒక కమిటీని వేయండి. నాలాంటివాళ్లు అక్కర్లేదు. Devolution of funds to the Local Bodies… నేనొక కమిటీ రిపోర్టు చదివాను అధ్యక్షా, ఇక్కడ నా దగ్గర ఇప్పుడు కూడా ఉంది... i.e. South Indian journal on Social Sciences, Kerala Health System pertaining to devolution of funds, ఇందులో ఒక రిపోర్టు ఇచ్చారు. On the other day, the Budget was given. నేను నాగేశ్వర రావు గారు విజయవాడ వెళితే అక్కడ హెల్త్, డాక్టర్లు, మెడిసిన్స్‌కు సంబంధించిన వాటిపై మాకు ఒక ట్రైనింగ్ ఇచ్చారు కానీ, నాకు ఒక 10 శాతం మాత్రమే అర్థమయింది. Because, I am not a Doctor. ఉన్న డబ్బులను కూడా మనం వృథాగా ఖర్చుపెడుతున్నాము. ప్రయారిటీలను తప్పుగా ఎంచుకుంటున్నాము. అడ్మినిస్ట్రేషన్ పరంగా hierarchy level పెరిగిపోతున్నది. ఒకరిమాట ఒకరు వినే పరిస్థితిలో లేరు. లోకల్ అడ్మినిస్ట్రేషన్ మీద పట్టు లేదు. సర్పంచ్, జిల్లా పరిషత్ ఛైర్మన్‌కు గానీ అధికారాలేమీ ఉండవు. ఇదొక సెపరేట్ డిపార్ట్‌మెంట్ అయిపోయింది. స్థానికంగా ఎవరికీ అకౌంట్‌బుల్ కాదు. ఈ పరిస్థితి నుండి వైద్య రంగాన్ని బయటపడవేయవలసిన అవసరం ఉన్నది.

మ.01.00

దీనితో ఏమవుతుందంటే, ఇది ఒక సెపరేట్ డిపార్టుమెంటు, స్థానికంగా ఇది ఎవరికీ అక్కౌంటబుల్ కాదు అనే పరిస్థితి నుంచి దీనిని బయటవేయవలసిన అవసరముంది. ఇంకా ఏదైనా ఉంటే, సార్ 22వ తారీఖున మాట్లాడదామని అంటున్నారు కాబట్టి without taking much of the time and encroaching upon others time, I thank you for having given me the opportunity to address on the subject. Thank you very much.

మిస్టర్ ఛైర్మన్: జనార్థన్‌గారూ, గవర్నమెంట్ నుంచి లిస్టు వచ్చింది. సమయం ఉంటే మిమ్మల్ని ఎలౌ చేస్తాను.

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి: అధ్యక్షా, గత సంవత్సరం రూ. 2 వేల కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం బడ్జెట్‌లో వైద్యరంగానికి రూ. 6 వేల కోట్లకు పైగా ఈ రాష్ట్రప్రభుత్వం కేటాయించడం జరిగింది. అందుకోసం గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి నేను తమరిద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్న ఆసుపత్రుల పనితీరుపై గౌరవసభ్యులంతా మాట్లాడారు. గతంలో కంటే ప్రస్తుతం ఆసుపత్రులు చాలావరకూ బాగా పనిచేస్తున్నాయి. గతంలో ఆసుపత్రులు ఎంత దారుణంగా ఉన్నాయో రెండు, మూడు ఉదాహరణలు తమరిద్వారా సభ దృష్టికి తీసుకువస్తాను. సాలూరు నియోజకవర్గంలో ఒక కమ్యూనిటి హెల్త్ సెంటర్, పెద్ద ఆసుపత్రిగా జిల్లా ఆసుపత్రి ఉన్నాయి. అయితే, గర్భిణీ స్త్రీలకోసం ఒక గైనకాలజిస్ట్ గానీ, ఒక సర్జన్ గానీ లేని పరిస్థితి గతంలో ఉండేది. ఎవరైనా ఒక గర్భవతి ఏదైనా ఆరోగ్య సమస్యతో ఆసుపత్రికి వెళ్లవలసి వస్తే, విజయనగరంలో ఉన్న ఆసుపత్రికి, అక్కడ నుంచి వెంటనే విశాఖపట్నంలో ఉన్న కింగ్ జార్జి ఆసుపత్రికి రిఫర్ చేసేవారు. అలాగే, ఏదైనా జ్వరం వస్తే, వెంటనే ప్రయివేటు ఆసుపత్రికి వెళ్లే పరిస్థితి ఉండేది. ఎందుకంటే, జ్వరం వచ్చినా కూడా మావద్ద మందులు లేవని, వెంటనే కింగ్ జార్జి

ఆసుపత్రికి రిఫర్ చేయడం లేదా ఏదైనా చిన్న ఆరోగ్య సమస్య వస్తే, ఆరోగ్యశ్రీ ద్వారా ఆ రోగికి ఆపరేషన్ చేసేయడం జరిగేది. గతంలో ఆపరేషన్ల కోసం చిన్న మొత్తం కాదు, చాలా పెద్ద మొత్తంలో డబ్బును డ్రా చేసుకుని దానిలో ఎంతో అవినీతి కూడా జరుగుతూ ఉండేది. ముఖ్యంగా, ఆసుపత్రులు పరిశుభ్రంగా ఉండేవి కాదు, వైద్యులు కూడా సమయానికి వచ్చేవారు కాదు.

అధ్యక్షా, 2013 వ సంవత్సరంలో జరిగిన ఒక దారుణమైన సంఘటనను తమరి దృష్టికి తీసుకువస్తాను. మా సాలూరు మధ్యలో నుంచి జాతీయరహదారి ఉండడం వల్ల ఛత్తీస్‌గఢ్, రాయగఢ్ లాంటి ప్రాంతాలనుంచి చాలా లారీలు వస్తూ ఉంటాయి. ఎక్కువ లారీలు మా ప్రాంతం గుండా రావడం వల్ల సాలూరును 2వ విజయవాడ అని పిలుస్తారు. 2013వ సంవత్సరంలో ఒకనాడు అక్కడ ఒక లారీ, ఒక బస్సు ప్రమాదానికి గురైతే, దాదాపు మా కళ్లముందే 8 మంది చనిపోయారు. ఆ ప్రమాదం జరిగిన పది నిమిషాల వ్యవధిలోనే మా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు ఆ ప్రమాదంలో గాయపడిన వారిని తీసుకువెళ్లాము. కానీ, అక్కడ నుంచి వారిని వెంటనే కింగ్ జార్జి ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది. ఆనాడు సాలూరు నుంచి దాటకముందే 8 మంది మా కళ్లముందే చనిపోయారు. దాదాపు 35 మందికి గాయాలయ్యాయి. మా సాలూరుకు ఖచ్చితంగా 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేయాలని నేను ఆనాడే అడుగుదామని అనుకున్నాను. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత సంవత్సరం నుంచి నేను మంత్రిగారిని అడగడం, వారు కూడా సానుకూలంగా స్పందించారు. సాలూరులో అంత దారుణమైన పరిస్థితి నుంచి ఎలాంటి పరిస్థితికి వచ్చామంటే, నేడు నిజంగా ఆసుపత్రికి ప్రతిరోజు డాక్టర్లు వచ్చి రోగులకు వైద్యాన్ని అందించడం జరుగుతోంది. ఆ ఆసుపత్రిలో మందులను కూడా పెడుతున్నారు. జిల్లా ఆసుపత్రిలో 72 రక్తపరీక్షలు, సాలూరు కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో 40 రక్తపరీక్షలను నిర్వహించడం జరుగుతోంది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో కూడా 19 రక్తపరీక్షలు జరుగుతున్నాయి. చాలావరకూ ఎక్స్‌రే మెషీన్లు వచ్చాయి కానీ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు అయినా స్కానింగ్ మెషీన్లను కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసినట్లయితే, గర్భిణీ స్త్రీలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని నేను భావిస్తున్నాను. నూతనంగా, టెలిఅల్ట్రాసౌండ్ సోనోగ్రఫీ యంత్రాలను కొత్తగా జిల్లా ఆసుపత్రులకు మంజూరుచేస్తామని ప్రభుత్వం చెప్పడం జరిగింది. వాటిని ఏరియా ఆసుపత్రులకు కూడా మంజూరుచేయగలిగితే అప్పుడు జిల్లాకు రెండు సోనోగ్రఫీ యంత్రాలు ఉంటాయి కాబట్టి కొంతవరకూ రోగులకు ఉపయోగకరంగా ఉంటుందని నేను భావిస్తున్నాను. కమ్యూనిటి హెల్త్ సెంటర్లలో నేడు చాలావరకూ గైనకాలజిస్టులు ఉంటున్నారు. గైనకాలజిస్టుతో పాటు, చిన్నపిల్లల డాక్టరు, ఒక సర్జన్‌ను కూడా అక్కడ నియమించినట్లయితే కమ్యూనిటి హెల్త్ సెంటర్లలో గ్రామీణ ప్రాంత ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని నేను తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, మా విజయనగరం జిల్లాలో 8 గిరిజన మండలాలు, విశాఖ జిల్లాలో 15 గిరిజన మండలాలు, శ్రీకాకుళం జిల్లాలో 4 గిరిజన మండలాలు ఉన్నాయి. విశాఖ జిల్లాలో ఒక మండలంలో అయితే, 110 నుంచి 120 కిలోమీటర్ల విస్తీర్ణం ఉంటుంది. అటువంటి చోట నియోజకవర్గానికి ఒక కమ్యూనిటి హెల్త్ సెంటర్ ఉంటే సరిపోదు. కమ్యూనిటి హెల్త్ సెంటర్లలో కూడా కొన్ని మంచి సౌకర్యాలతో అంటే, స్పెషలిస్టులను గానీ, రక్తపరీక్షలను గానీ ఎక్కువ స్థాయిలో ఏర్పాటుచేయగలిగితే కొండ ప్రాంతం నుంచి వచ్చే గిరిజనులకు వైద్యం అందుబాటులో ఉంటుంది. గతంలో ఎవరికైనా గిరిజనులకు ఆరోగ్యం బాగా లేకపోతే వారిని డోలీలపై పెట్టుకుని ఆసుపత్రికి తీసుకువచ్చే పరిస్థితి

ఉండేది. ప్రస్తుతం కొన్ని కొండ ప్రాంతాల్లో రహదారులను వేయడం వల్ల ద్విచక్రవాహనాలపై వారు వచ్చే అవకాశముంది. అయినా, ఇప్పటికి కూడా కొన్ని గిరిజన ప్రాంతాల నుంచి మంచాలమీద, డోలీల మీద పడుకోబెట్టి రోగులను తీసుకురావడం జరుగుతోంది. కాబట్టి అటువంటి ప్రాంతాల్లో ఆసుపత్రులను ఇంకా మెరుగుపరచవలసిన అవసరముంది.

ముఖ్యంగా, ఉత్తరాంధ్ర మూడు జిల్లాల్లో ఏ రోగం వచ్చినా కింగ్ జార్జి ఆసుపత్రికి పంపించండి అని అంటారు. ప్రస్తుతం చాలా కేసులకు జిల్లా ఆసుపత్రుల్లోనే వైద్యాన్ని అందిస్తున్నారు. కానీ, ఏదైనా ప్రమాదం సంభవించినపుడు బ్రెయిన్ డ్యామేజి జరిగితే, జిల్లా ఆసుపత్రుల్లో చూడడం లేదు. ఆ కేసులను కింగ్‌జార్జి ఆసుపత్రికి పంపించాలని అంటున్నారు. కాబట్టి కింగ్ జార్జి ఆసుపత్రిలో ఉన్న అధునాతన సౌకర్యాలను అన్ని జిల్లా ఆసుపత్రుల్లో కూడా కొన్ని అధునాతన సౌకర్యాలను ఏర్పాటుచేయగలిగితే జిల్లాల్లో ఉన్న ప్రజలకు కొంతవరకూ ఉపయోగకరంగా ఉంటుందని నేను తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, అరకు, పాడేరు ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలకు నొప్పులు ప్రారంభమైతే వారు ఆసుపత్రికి రావడం చాలా కష్టం. నేను స్వయంగా చాలా ప్రాంతాలు తిరిగాను కాబట్టి నేను ఈ విషయాలను తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే, కొన్ని ప్రాంతాల్లో వాటర్ బాటిల్ కొనుక్కోవడానికి కూడా షాపులు ఉండవు. మేము భోజనాలు కూడా చేయకుండా కనీసం మంచినీరు కూడా దొరకని గ్రామాలను చూడడం జరిగింది. అక్కడ మంచినీటిని తేవాలన్నా 12 లేదా 13 కిలోమీటర్ల దూరం వెళ్లే మహిళలున్నారు. అటువంటి ప్రాంతాల్లో తల్లి - బిడ్డ ఎక్స్‌ప్రెస్‌లు గానీ '108' వాహనాలు గానీ కొంచెం ఎక్కువగా సమకూర్చి వారు ఫోన్ చేసిన వెంటనే పది నిమిషాల్లో వాహనం వెళ్లే విధంగా చేయాలి. ఎందుకంటే, మార్గం మధ్యలో ఎక్కడైనా గర్భిణీ స్త్రీ చనిపోయే ప్రమాదముంది. అంతేగాక, అటువంటి గిరిజన ప్రాంతాల్లో అన్ని సౌకర్యాలతో, అందరి స్పెషలిస్టులతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను అక్కడ ఏర్పాటుచేసినట్లయితే ఎంతోమంది గిరిజనుల ప్రాణాలను కాపాడవచ్చని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, నేడు వైద్యం అనేది చాలామందికి అందని ద్రాక్ష మాదిరిగా మారిపోతోంది. ముఖ్యంగా, జ్వరం వచ్చినపుడు రక్తంలో ప్లేట్‌లెట్‌లు తగ్గిపోవడం వల్ల పిల్లలు చనిపోతున్నారు. గిరిజన ప్రాంతాల్లో వర్షాలు పడిన వెంటనే జ్వరాలు ప్రారంభమవుతాయి. ముఖ్యంగా, మలేరియా, డెంగ్యూలాంటి జ్వరాలు ఏవి వచ్చినా వెంటనే రక్తంలో ప్లేట్‌లెట్‌లు తగ్గిపోవడం వల్ల పిల్లలు వెంటనే చనిపోతున్నారు. కాబట్టి ప్రతి కమ్యూనిటి హెల్త్ సెంటర్లో ఒక బ్లడ్ యూనిట్‌ను ఏర్పాటుచేసుకున్నట్లయితే వారికి వెంటనే బ్లడ్‌ను అందించడానికి అవకాశముంటుంది. ఎందుకంటే, చాలామంది రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉంటారు. కానీ, ఆ రక్తాన్ని నిల్వచేయడానికి మనకు యూనిట్లు లేవు. కాబట్టి ప్రతి నియోజకవర్గం ప్రధానకేంద్రంలో ఒక బ్లడ్ యూనిట్ సెంటర్‌ను ఏర్పాటుచేసినట్లయితే చాలామంది పేదవారికి ఉపయోగకరంగా ఉంటుందని నేను తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. గతంలో వర్షాలు పడిన వెంటనే సమయానికి డాక్టర్లు వచ్చేవారు కాదని సభ్యులు చెప్పారు. ప్రస్తుతం డాక్టర్లు సమయానికి వస్తున్నారు. ఎందుకంటే, డాక్టర్లకు బయోమెట్రిక్ అటెండన్స్ మాదిరిగా ఒక కార్డును ఇవ్వడం జరిగింది. ఆసుపత్రికి వచ్చిన వెంటనే ఆ కార్డును వారు స్కాన్‌చేయడం జరుగుతోంది. ఆ విధంగా, స్కాన్‌చేసిన వెంటనే వెళ్లిపోయే ప్రబుద్ధులు కూడా ఉన్నారు. దానిమీద దయచేసి ఒక ప్రత్యేకమైన

దృష్టిపెట్టాలి. ఎందుకంటే, డాక్టర్లు ఆసుపత్రిలో ఉంటే ఖచ్చితంగా రోగులు కూడా ఆసుపత్రికి వస్తారు.

మ.1.10

ప్రభుత్వ ఆసుపత్రులు కూడా కొన్ని చోట్ల బాగలేకపోయినా, కొన్నిచోట్ల చాలా బాగున్నాయి. 7, 8 మంది వైద్యులున్న ఆసుపత్రులలో ఇద్దరో, ముగ్గురో పనిచేస్తున్నారు. మిగిలినవాళ్ళు స్కాన్‌చేసి బయటికెళ్ళి ప్రైవేటు ఆసుపత్రులలో చూస్తారు. దానిగురించి అడిగితే మాకు ఇక్కడ ఎనిమిది గంటలే డ్యూటీకదా మిగిలిన సమయమంతా అక్కడ ప్రైవేటులో చూస్తున్నామని అంటున్నారు. కానీ ఆ ఎనిమిదిగంటల డ్యూటీకూడా సరిగ్గా చేయని వైద్యులున్నారు. అయితే ఆసుపత్రులలో ఖచ్చితంగా వైద్యులంతా ఉంటే వైద్యం చేసినా, చేయకపోయినా ముందు పేషెంట్స్ వస్తారు. కనుక దయచేసి దానిమీద ఎక్కువగా దృష్టిపెట్టండి. ప్రభుత్వ ఆసుపత్రులలో చేస్తున్న బ్లడ్‌టెస్టులు, స్కానింగ్‌లు, ఎక్స్‌రేల వివరాల గురించి చాలామందికి తెలియదు. కాబట్టి ఫ్లెక్సీల రూపంగా తయారుచేయించి పెడితే అందరికీ తెలుస్తుంది. ప్రజలు కూడా రావడానికి అవకాశముంటుంది కాబట్టి దయచేసి వాటిని పెట్టమని, అలాగే వైద్యులు స్కానింగ్‌చేసి వెళ్ళిపోకుండా ఆసుపత్రులలోనే ఉండేవిధంగా చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను. నాకు మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ,సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ రాము సూర్యారావు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి, వైద్య ఆరోగ్యశాఖామంత్రిగారికి అలాగే మా జిల్లా తెలుగుదేశం, భారతీయ జనతాపార్టీ నాయకులందరికీ ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే మా ఆసుపత్రుల కమిటీ మొత్తం నన్ను ఛైర్మన్‌గా చేయమని రికమండ్ చేయడం జరిగింది. నేను 1966 సంవత్సరంనుంచి ఏలూరు జనరల్ ఆసుపత్రితో విద్యార్థి దశ నుంచి మంచి అనుబంధం ఉంది. సి.ఆర్.రెడ్డి కాలేజీ ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ చేసిన తరువాత ఏలూరు జనరల్ ఆసుపత్రికి ఉదయం నాలుగు గంటలకు వెళ్ళి రాత్రి పది గంటల వరకూ అక్కడే ఉండి నీళ్ళు, శవాలను మోసాను. మందులు రాశాను. మందులు కొన్నాను. అన్ని సేవలు చేస్తున్న నన్ను చూసి ఆసుపత్రుల కమిటీ ఛైర్మన్‌గా చేయాలనుకుని ఫైలును పంపితే, అది మన మంత్రిగారివద్దకు వెళ్ళగా జిల్లా నాయకులందరూ కూడా నేను ఉంటే బాగుంటుందనే ఉద్దేశంతో నన్ను రెకమండ్ చేశారు. ఆసుపత్రుల కమిటీ ఛైర్మన్‌గా నియమించినందుకు మరొకసారి ముఖ్యమంత్రిగారితోపాటు, మిగిలిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఏ ముఖ్యమంత్రి వచ్చి ఆసుపత్రిలో సమావేశం నిర్వహించలేదనే విషయం నేను విద్యార్థి దశ నుంచి చూస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు మాత్రమే ఏలూరులోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఒక ముఖ్యమంత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో సమావేశం నిర్వహించడమనేది ఇదే మొదటిసారి. డాక్టర్ గేయానంద్‌గారు, చంద్రశేఖర్‌గారు, మేడమ్ సంధ్యారాణిగార్లు మాట్లాడారు. మన ఆరోగ్యశాఖమంత్రిగారు గుంటూరులో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళండి. అక్కడి సమస్యలు తెలుసుకోండని చెప్పడం జరిగింది. ఆయన అందరితో కూడా ఆమాట చెప్పారు.

ఆయన చెప్పినమాటను సభ్యులు గౌనివారి శ్రీనివాసులుగారు అమలుపరుస్తున్నందుకు వారికి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: నేను రెండుసార్లు అత్యవసరమైన పని ఉండి గౌనివారి శ్రీనివాసులుగారికి ఫోన్‌చేశాను. ఆయన ఆసుపత్రిలో ఉన్నారన్నారు. వారు ఎందుకు ఆసుపత్రిలో ఉన్నారో నాకు అర్థంకాలేదు. మళ్ళీ రెండోరోజు కూడా ఫోన్‌చేశాను. అప్పుడు కూడా ఆసుపత్రిలో ఉన్నారన్నారు. సీరియస్‌గా ఏమైనా ఉండి ఐ.సి.యులో ఉన్నారా అని ఎంక్వయిరీచేస్తే, ఆయన ఎప్పుడూ ఆసుపత్రిలోనే ఉంటారనీ, ఇంట్లో ఉండరనే విషయం తెలిసింది. ఆసుపత్రిలో సేవచేస్తుంటారేమో.

శ్రీ రాము సూర్యారావు: ఆయన అక్కడే ఆసుపత్రిలోనే ఉంటారండి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: మేము టికెట్టు ఇవ్వాలనుకున్నప్పుడు కూడా ఆయన్ని ఆసుపత్రిలోనే పట్టుకున్నాం.

శ్రీ రాము సూర్యారావు: శ్రీనివాస్ బృందానికి కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే నేను ఆసుపత్రిలో ఉంటే నన్ను శాసనపరిషత్తు సభ్యుడిగా నిలబడమన్నారు. నా దగ్గర రూపాయి ఉండదు. అన్ని వస్తువులు కూడా తాకట్టు పెట్టేశానని చెప్పాను. వారే ఖర్చు పెట్టుకుని నన్ను శాసనపరిషత్తు సభ్యుడిగా చేశారు. అన్ని ఖర్చులూ పెట్టుకుని చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

డా. ఎం.గేయానంద్: మేమేమీ ఖర్చుపెట్టుకోలేదు. ప్రజలు ఖర్చుపెట్టుకున్నారు.

శ్రీ రాము సూర్యారావు: మంత్రిగారికి ఇదివరకూ కొన్ని సూచనలు చేశాను. అవి ఆసుపత్రుల కమిటీ ఛైర్మన్‌గా అమలుచేస్తున్నాం. వాటిగురించి మా ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లందరికీ కూడా చెప్పాం.

1. ఆసుపత్రులలో రిసెప్షన్ కౌంటర్ ఏర్పాటుచేస్తే రోగులు వచ్చి ఇబ్బందులు చెప్పుకోవడానికి అవకాశముంటుంది. ఆ ఫోన్ నెట్‌వర్క్‌ను వార్డులన్నింటికీ అనుసంధానం చేస్తే బాగుంటుంది. ఏలూరు ఆసుపత్రికి సంబంధించి మేము ఏర్పాటుచేస్తున్నాం. మిగిలిన ఆసుపత్రులలో చేయండి.
2. మీరు కాల్‌సెంటర్‌ను కేంద్ర స్థానంలో హైదరాబాద్‌లో ఎక్కడో ఒక చోట పెట్టండి. వెంటనే కాల్ సెంటర్‌ను ఒక దానిని ఏర్పాటుచేస్తే ఈ ఆసుపత్రిలో ఈ సమస్య ఉందని చెప్పడానికి అవకాశముంటుంది. దయచేసి మీకు ఇబ్బందిలేకపోతే కాల్‌సెంటర్ ఏర్పాటు చేయండి.
3. డయాలసిస్ పేషెంట్స్‌కు ఉచిత బస్సు సౌకర్యం కల్పించమన్నాము. ఆర్.టి.సి వారితో మాట్లాడతానన్నారు. దయచేసి ఆ అవకాశముంటే చూడమని మీద్వారా కోరుతున్నాను.
4. అలాగే మిగిలిన సిబ్బంది విషయంలో ఏ విధంగా ఉన్నా వైద్యుల విషయంలో మా ఆలోచన ఒకటి ఉంది. నేను ఎవ్వరికీ అనుకూలంగా కానీ, ఇంకోవిధంగా కానీ మాట్లాడడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం, ఆర్థికమంత్రిగారు డబ్బులు లేవని చెప్పారు. అందువల్ల ఒక వెబ్‌సైట్‌ను

ఏర్పాటుచేసి ప్రపంచ వ్యాప్తంగా ఈ 13 జిల్లాల్లో ఈ సర్వీసులు చేస్తున్నామని తెలియజేయవచ్చు.

కోట్ల రూపాయలు గడించినవారు మేము వైద్యానికి వేలాది మిలియన్ డాలర్లు ఇస్తామంటున్నారు. అందుకే నేను మీద్వారా ఆరోగ్యశాఖమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే ఆసుపత్రుల్లో మంచి సేవ చేస్తున్నారు. అందుకే ఈ నెట్‌వర్క్ ఏర్పాటుచేసి కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చేస్తే మన ఆసుపత్రులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి అవకాశముంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని నేను చెప్తున్నాను. అలాగే ఏలూరు ఆసుపత్రిలో వీలైనంతవరకూ మేము ప్రభుత్వంమీద ఆధారపడకుండా ఒక షాపింగ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటుచేయాలనే ప్రతిపాదనను చేశాం. ఆ కాంప్లెక్స్‌కు అనుమతిస్తే మా ఆసుపత్రికి ఆదాయవనరులకు అవకాశముంటుంది. ఏ విధంగా అయితే ఆర్.టి.సివారు కాంప్లెక్స్‌ను ఏర్పాటుచేసి ఆదాయాన్ని పొందుతున్నారో అదేవిధంగా మా ఆసుపత్రికి కూడా సొంతంగా ఆదాయవనరును సమకూర్చుకోడానికి మేము ప్రయత్నం చేస్తున్నాం.

మ.01.20

దేవదాయ శాఖ మంత్రిగారు దేవాలయాలకు వచ్చే ఫండ్స్‌తో హాస్పిటల్స్‌ని అభివృద్ధి చేస్తామని ఇదివరకే హామీ ఇచ్చారు. గుడి అనేసరికి ఫండ్స్ ఎక్కువ ఇస్తారు. ఆ గుడి సొమ్ములు ఈ హాస్పిటల్స్‌కి ఖర్చు చేస్తే, శ్రీనివాసులు గారు చెప్పినట్లు మానవసేవే, మాధవసేవ అవుతుంది. నేను ఇదివరకే ప్రజాప్రతినిధులను కలిశాను. ఏలూరులోని జిల్లా ఆసుపత్రిలో రిటైర్డ్ డాక్టర్స్, సూపరింటెండెంట్స్ స్వచ్ఛందంగా సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. డా.గోపాలకృష్ణగారు, డా. మాలం పద్మనాభంగారు ఇలా అనేక మంది డాక్టర్లు మంత్రిగారికి కూడా తెలుసు. ఇలా అన్ని జిల్లాల నుంచి స్వచ్ఛందంగా సేవ చేయడానికి డాక్టర్లు ముందుకు వస్తున్నారు. ఒక ప్రభుత్వ డాక్టరైనా ఎక్కువ అమౌంట్ ఇస్తామంటేనే, ఈ హాస్పిటల్స్‌కి వైద్యం చేయడానికి వస్తారు. నేను అక్కడే ఉంటాను కాబట్టి కొందరు డాక్టర్లను నియమించడం, వాళ్లు వెళ్లడం ఇవన్నీ నిత్యం చూస్తుంటాను. అందువల్ల స్వచ్ఛందంగా సేవ చేసే డాక్టర్లని నియమిస్తే మంచిది. సార్ మీరు రోటరీక్లబ్, లయన్స్ క్లబ్, పశ్చిమ గోదావరిలో మానవతా సంస్థ ఇలా ఎక్కడికి వెళ్లినా వీటన్నింటికి మీరు మీటింగుపెట్టి దానికి బాధ్యులైన వారిని పిలిచి, గవర్నమెంటు పెద్ద ఆసుపత్రిలో వార్డుని నియమించమని చెప్పండి. చిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రమైతే ఆ మొత్తం హాస్పిటల్‌ని అడాప్ట్ చేసుకోమని చెప్పండి. అలా చెబితే నిజంగా, నిస్వార్థంగా పనిచేసిన సంస్థల వాళ్లు ఆరోగ్యవిషయానికి సంబంధించి కూడా ఖచ్చితంగా చేస్తారు. వాళ్ల దగ్గర ఫండ్స్ ఉంటాయి. మా పశ్చిమ గోదావరి జిల్లాలో మానవతా సంస్థలు సుమారు 50 నుంచి 60 లక్షల వరకు ఉన్నాయి. వాళ్లందరూ కూడా వాలంటరీగా ఫోన్ చేసి ముందుకు వస్తారు. నేను ఛైర్మన్‌గా అయిన తరువాత ఆలపాటి నాగేశ్వరరావు గారిని అధ్యక్షుడిగా నియమించమని మా సూపరింటెండెంట్ గారికి చెప్పాను. అలాగే డా. రామ్ గోపాల్ కృష్ణ గారిని కూడా ఒక సభ్యుడిగా పెడుతున్నాము. ఇలా స్వచ్ఛందంగా సేవ చేసే వాళ్లు ప్రతి జిల్లాలో ఉన్నారు.

మిస్టర్ ఛైర్మన్: వాళ్లే ముందుకు రావాలి. ప్రభుత్వం ఎలా అడుగుతుంది.

శ్రీ రాము సూర్యారావు : ప్రజలకు మేలు చేసే విధంగా ఆసుపత్రులను తయారు చేయమని నేను ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నేను మరల ఒకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి ప్రజాప్రతినిధి

అహం అని, లేకపోతే పనికి రాని ఆర్గ్యుమెంట్లను పెట్టుకోకుండా, కౌన్సిల్ ఎలాగైతే ఆదర్శంగా నిలుస్తుందో, ప్రజలకు మేలు చేసే చర్చలు అర్థవంతంగా జరుగుతున్నాయో అలాగే ఎక్కడైనా జరిగితే మంచిది. దాన్ని పెద్దలైన వ్యక్తులు మిగతావారికి, తోటి ప్రజాప్రతినిధులకు కూడా ఇవి ప్రజల అవసరాలు తీర్చే సభలని, వీటిని మనం విస్మరిస్తే, తీవ్రవాదం ఉధృతమవుతుందని తెలియజేయాలి. తీవ్రవాదం ఉధృతం కాకుండా ప్రజలకు సేవ చేస్తే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ కౌన్సిల్‌లో అందరూ కూడా చాలా నిర్మాణాత్మక సలహాలు ఇస్తున్నారు. ఏపార్టీ వాళ్లైనా కానీ అలా ఇస్తున్నందుకు అందరికీ కృతజ్ఞతలుతెలియజేస్తూ, మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

SRI C. RAMACHANDRAIAH: Sir, this is one Department which has got a direct bearing on the lives of the people. That is why, it is a very crucial Department. కానీ దీనిని ఐసోలేటెడ్ గా పెర్ఫార్మెన్స్ ఇవ్వడం కన్నా, కో-ఆర్డినేషన్‌తో వెళితే ఎక్కువ ఫలితం వస్తుందనేది నా అభిప్రాయం. ఉదాహరణకు రక్షిత మంచినీరు. రక్షిత మంచినీరు ప్రజలకు దొరకనపుడు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. పంచాయితీ రాజ్ శాఖ గ్రామీణ ప్రాంతాలలో రక్షిత మంచినీరు ఇవ్వగలిగితే మంత్రి (డా. కామినేని శ్రీనివాస్) గారి బాధ్యత తగ్గుతుంది. లేకపోతే చాలా ఎక్కువవుతుంది. నేనెందుకు చెబుతున్నానంటే, Let me be very frank in admitting that successive Governments have failed in giving effective functioning of this Department. Successive Governments, irrespective of the Parties and my friend has received as bad legacy. వారసత్వంగా తీసుకున్నాడు. ఆయన సామర్థ్యం ఉన్న వ్యక్తే, కానీ అనుకున్నంత పెర్ఫార్మెన్స్ నాకు కనపడడం లేదు. ఆయన చెడు ఆలోచనలకు చాలా దూరంగా ఉండే వ్యక్తి. బాగా పెర్ఫార్మెన్స్ ఇచ్చే అవకాశం ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : బాగా చేస్తున్నారంటే, ఉత్సాహంతో ఇంకా బాగా చేస్తారు. Go on that line. మీరు బాగా చేస్తున్నారంటే ఇంకా బాగా చేయాలి. వారికి బూస్ట్ ఇచ్చినట్లు అవుతుంది.

శ్రీ సి. రామచంద్రయ్య : ఇదెలా ఉందంటే సార్, He deals with all the intellectuals. బాగా చదువుకున్న వారు – Intelligentsia in this country have become very opportunistic. That is why this sorry state of affairs. ఒక ఫ్యాన్ స్విచ్ ఆఫ్ కానీ, ఆన్ కానీ చేయవచ్చు. But to control human brain we need tremendous motivation capacity. దానికి వేరే కారణాలు కూడా చెబుతారు. గ్రామీణ ప్రాంతాలలో పని చేయాలంటున్నారు. They will give justified reasons. మా పిల్లలకు స్కూల్ లేదు, మేము పిల్లలు చదివించుకోవాలంటే కష్టం, మా కుటుంబం అక్కడ ఉండాలంటే కష్టం, మాకు సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదంటున్నారు. Again it will depend upon other organs of the Government. కాబట్టి దీనిమీద ఒక కో-ఆర్డినేటెడ్ ఎఫర్ట్ పెట్టి, ఈ విధంగా చేసుకుంటే మంచిది.

అకౌంటబులిటీ ఫిక్స్ చేయాలి. You have to fix the accountability. అకౌంటబులిటీ ఫిక్స్ చేసినప్పుడు వాళ్లు బాధ్యతతో చేయగలుగుతారు. కానీ, మెడికల్ డిపార్టుమెంట్‌లో అకౌంటబులిటీ తక్కువగా ఉంది. మంత్రి గారు చెప్పినట్లు చాలా ఎమినెంట్ పీపుల్ ఉన్నారు. Dr. Jagadish - He is a very altruistic personality. వారు మామూలు వ్యక్తి కాదు. I know him. I tried to bring him to SVIMS. స్విమ్స్‌ని అభివృద్ధి చేయాలనుకున్నాము. కానీ అది జరుగలేదు. Such a dedicated person. సొసైటీని చూసి ఆయనే మోటివేట్ అయ్యారు. సొసైటీనే వారిని మోటివేట్ చేసింది. Of course, I am very proud that he belongs to my District. వారిది రాజంపేట. నేను వారి గురించి ఎందుకు చెబుతున్నానంటే, అటువంటి వ్యక్తుల్ని మనం అరుదుగా చూస్తాం. ఉత్తర భారతదేశం నుండి కూడా ఆయన దగ్గరకు పేషెంట్స్

వస్తున్నారు. అక్కడి నుంచి రిఫర్ చేస్తుంటారు. మోటివేషన్ అనేది చాలా కష్టం. అయినా కూడా మీరు మోటివేట్ చేయగలిగితే, వాళ్ల constraints ముందు కనుక్కోండి. వాళ్లు ఏమి ఇబ్బంది పడుతున్నారు. వాటిని ఏవిధంగా అధిగమించాలి. నేను ఏదో ఒక రీజన్ చెప్పేస్తా, ఏదో విధంగా ఎక్స్‌క్యూజ్ అయ్యి వెళ్లిపోతా, కానీ అది వాలీడ్ రీజన్ అయితే, దానిని ఎలా అధిగమించాలి, ప్రభుత్వం తరఫున ఏవిధంగా కృషి చేయాలో ఆలోచించాలి.

మొబిలైజేషన్ ఆఫ్ ఫండ్స్ – అది రిసోర్స్ constraint అని అంటున్నారు. వరల్డ్ వైడ్‌గా మీకుండే కనెక్టివిటీ నాకు తెలిసి ఇంకెవరికీ లేదు, ప్రత్యేకించి మెడికోలలో. ఇప్పుడు క్యాన్సర్ హాస్పిటల్‌ని ప్రమోట్ చేశారు. మనకు బ్రహ్మాండంగా ఎన్.ఆర్.ఐ ల దగ్గర నుంచి ఫండ్స్ వస్తున్నాయి. అవి బాగా ఉపయోగపడుతున్నాయి. అదే పద్ధతిలో మోటివేట్ చేయవచ్చు. తరువాత ఎన్.జీ.ఓ లు ఉన్నారు. నేను లయన్స్ క్లబ్‌లో సభ్యుడిగా ఉన్నపుడు ప్రతి రెండు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంప్ పెట్టే వాళ్లం. అది ...సర్జరీలో, డయాగ్నైజ్ చేయడమో, ఇవన్నీ ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్నాయి. కానీ, ఎఫర్ట్స్ పెట్టిన తరువాత దానికి ఫాలోఅప్ లేకుండా పోతుంది. కాబట్టి ఈ విధంగా మీరు కో-ఆర్డినేట్ చేసుకుంటే మీ పెర్‌ఫార్మెన్స్ చాలా బాగుంటుంది.

రెండోది. హ్యూమన్ పర్సనల్ ఎక్విప్‌మెంట్. These are all assets of the Department. వాటికి సంబంధించి ఆప్టిమమ్ యుటిలైజేషన్ పెట్టాలి. మొన్ననేను కడప జిల్లాలోని రిమ్స్‌కి వెళ్లాను. అక్కడ మూడు వారాల నుంచి లిఫ్ట్ పని చేయడం లేదు. ఒక చిన్న పార్టు దానికి కారణం. దానికి ఖర్చు ఒక పాతిక రూపాయలు అవుతుంది. ఆఫీసర్ గనుక దానికి అటెండ్ అయితే, అందరికీ చాలా ప్రాబ్లమ్ తగ్గేది. పేషెంట్స్ రెండు లేదా మూడో అంతస్తుకి వెళ్లాలంటే లిఫ్ట్ పనిచేయకపోవడం వల్ల వెళ్లలేరు.

మ. 1.30

అందువల్ల డాక్టర్స్, ఎక్విప్‌మెంటుకు సంబంధించి ఇన్వెస్ట్ చేయవలసిన అవసరం ఉంది. మంచి ఎక్విప్‌మెంట్లు కూడా రూరల్ ఆసుపత్రులలో ఉన్నాయి. వాటికి కొంచెం ఖర్చు పెడితే, అవన్నీ ఉపయోగానికి వస్తాయి. We call it as NPAS(Non Performing Assests). Another issue is that this department itself requires surgery. దీనికి మామూలు ట్రీట్‌మెంట్ కాదు, సర్జరీ చేయాలి. ఆ సర్జరీని ఏ విధంగా చేస్తారో, ఏమో గాని, నాది ఒకటే suggestion, in the developing countries rural medicare చేసేదానిలో సంబంధిత ఎక్స్‌పర్ట్స్ ఉన్నారు. ఉదాహరణకు క్యూబా దేశం. You can engage the services of those consultants. You should try to utilize the services of those consultants and formulate a plan. In the Medicare the funds will not be the constraint. నా అభిప్రాయం కూడా అదే. That is the reason why I am requesting you. అందుకే నేను మిమ్మల్ని ఒకసారి రిక్వెస్టు చేసేది. You can take the opinion of all the political parties. ముఖ్యమంత్రిగారు పిలవడం లేదు, కనీసం మీరైనా పిలవండి. (డా. కామినేని శ్రీనివాసుని ఉద్దేశించి) ఇందులో తప్పేమి లేదు. అందరి అభిప్రాయాలను తీసుకోండి.

డా. కామినేని శ్రీనివాస్ :  (మైకు లేదు)  నేను ఇంతకు ముందే చెప్పాను.  22వ తారీఖునాడు సభ అయిపోయిన తరువాత మధ్యాహ్నం 02.00 గంటల నుంచి 4.00 గంటల వరకు ఇక్కడే ఉండి సభ్యులందరం మాట్లాడుకుందాము.

మిస్టర్ ఛైర్మన్ :  ఇంతకు ముందే హౌస్‌లో చెప్పారు.

SRI C. RAMACHANDRAIAH: Okay, I am congratulating you. ఎప్పుడూ కూడా ten brains are better than one brain. కాబట్టి, నెగోషియేషన్ చేస్తూ, వారి అభిప్రాయాలను తీసుకుంటూ, దాని ప్రకారం మీరు ఫార్ములేట్ చేసుకోండి.  తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయి.  I wish you good luck, Thank you Sir.

మిస్టర్ ఛైర్మన్ :  ఇంకా ఐదుగురు సభ్యులు ఉన్నారు.  ఇప్పటికి ఆరుగురు సభ్యులు మాట్లాడారు.  We will meet again on Monday.  With the consent of the House, shall we adjourn the House for the day?

Now, the House is adjourned to meet again on Monday, the 21st March, 2016 at 10.00 a.m.

(Then, the House adjourned at 1-32 p.m.)

* * *